Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు, జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039



| విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 | సంచిక : 156 | శుక్రవారం | సెప్టెంబర్ 25, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 15 | Issue No : 156 | Friday | 25 SEPTEMBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana




## చమురు ధరల భయంతో మార్కెట్ కుదేలు..

- 23,100 దిగువకు నిఫ్టీ
- సెన్సెక్స్ 1,247 పాయింట్లు పతనం
- 383 పాయింట్లు నష్టపోయిన 23,100 దిగువకు చేరిన నిఫ్టీ
- బ్యాంకింగ్ షేర్లలో భారీ అమ్మకాలు
- చమురు ధరలు, బాండ్ మార్కెట్ల ప్రభావం
- నిఫ్టీలో మూడు షేర్లు మాత్రమే లాభాల్లో

న్యూఢిల్లీ : దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలను చవిచూశాయి. పెరుగుతున్న ముడిచమురు ధరలు, ప్రపంచ బాండ్ మార్కెట్లలో అమ్మకాల ప్రభావంతో ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకునేందుకు వెనుకంజ వేశారు.

- మిగతా 2లో..





# వీరు రక్షకులా.. రాక్షసులా..!



(రామమోహన్ రెడ్డి)

రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా, సంచలనం రేపిన విజయవాడ కృష్ణ లంక పోలీసుల చేతిలో అతి దారుణంగా చచ్చి పోయిన గాదె సాయి కృష్ణ ఉదంతం చూస్తుంటే యావత్ రాష్ట్ర ప్రజానీకం తో పాటు సభ్య సమాజం నివ్వెర పోతుంది. అసలు పోలీసులంటే ఎవరు ,వారు విధులు ఏమిటి,వారి పరిధి ఏమిటీ ,ప్రజలకు వారు చేయాల్సిన పనులు ఏమిటీ అనేవి ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఒక సంఘటన ఎన్నో రకాల అనుమానాలకు దారితీస్తున్నాయి. అధికారం శాశ్వితం అని భావించే ఇలాంటి నీచ నికృష్టమైన కాట్రాజు లాంటి నాగరాజు లు పోలీస్ శాఖ లో ఉన్నప్పుడు అండ దండ ఇచ్చిన వారు ఎంతటి వారైనా సరే నిష్పాక్షికంగా విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోక పోతే ఈ సమాజం తీవ్ర మైన ఇబ్బందులు ఎదుర్కోక తప్పదనే భావన సామాన్యుడి కి తట్టిందంటే ఇక ఈ సమాజం ఎంతో నష్ట పోవాల్సి వస్తుందని అనడం లో పెద్దగా ఆచ్చర్యపడాల్సిన అవసరం లేదని చెప్పచ్చు.

వివరాలు లోపల పేజీలో

- వీరేనా ప్రజలను రక్షించేది...
- ఖద్దర్ చొక్కాలకు గులాం గిరి చేయటానికా..

- ఖాకీలంటే క్యాండ్రించి అమ్మేస్తున్నారే...
- ఐపీఎస్ చదువులు అక్షరాలు రాని వాడిని అనగద్రొక్కడానికా
- వీరయితే విధులకు ఆటంకం కలిగించారని కేసులు పెట్టచ్చు...
- సామాన్యుడు ప్రాణం అంటే అంత చులకన గా ఉంటుందా...
- అదే మీకు నొప్పి కలిగితే నోరు పారేసుకొంటారే..
- వాడి ప్రాణం మీ ప్రాణం లాంటిది కాదా...
- ఒక సి ఐ కి అన్ని వందల కోట్లు ఎలా వచ్చాయి..
- ఎవడబ్బ సొమ్మని దోచుకున్నారు...
- మీ విచారణ లోనే ఇంత అన్యాయం ఉందని తేలిందే..
- అసలు విచారణ జరిపితే ఇంకెన్ని దారుణాలు బైటికి వస్తాయోగా...
- ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండానే ఇదంతా జరిగిందా...
- ఒక్క కాట్రాజు లాంటి నాగరాజు నే కారణమా..
- కాట్రాజు లాంటి నాగరాజు కు అండగా నిలిచిన అధికారులు లేరా...
- ఉన్నా వారేనేమి చేయలేరని ధీమానా...పొగరునా...
- పోలీసోడి పొగరుకు ఇంకెన్ని బ్రతుకులను బలిచేస్తారో...
- కూటమి ప్రభుత్వంకు ఇది కటిన పరీక్షేనా...
- ప్రతిపక్ష పార్టీ పంతం నెగ్గినట్లేనా...
- హైకోర్టు తీర్పును బట్టే తదుపరి చర్యలన్న సుప్రీం కోర్టు..
- "అక్టోబర్ 26కు వాయిదా వేసిన సుప్రీంకోర్టు...

## శభాష్ ఎంపీ మద్దెల గురుమూర్తి...



### పార్టీ ఏదైనా ఎంచుకున్న అంశం సరైనదే

- నేరగాడికి ఉరి శిక్ష వేసినా తప్పులేదు...
- కొట్టి చంపడం అన్నది తప్పే ...
- మీ న్యాయ పోరాటం మంచిదే...
- ఇది రాజకీయ అంశంగా ముడిపెట్టకుంటే మంచిదే..
- ఇది ఏ రాజకీయం అయినా తప్పు తప్పే...
- చంద్రన్నకు మచ్చ తప్పక పోయే...

2 లో

మద్దెల గురుమూర్తి విద్యార్థి సంఘ నాయకుడిగా ఉన్నపటినుండే వైఎస్ రాజశేఖర్ రెడ్డిని తరచూ కలిసి వచ్చేవారు. వైఎస్ మరణానంతరం జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లిన సమయంలో ఆయన సోదరి షర్మిల రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టగా ఆమె వెంటే ఉన్నాడు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2017లో చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్రలో (2017 నవంబరు- 2019 జనవరి) వరకు 3,648 కి.మీ ఈ పాదయాత్రలో వ్యక్తిగత ఫిజియోథెరపిస్ట్ గా జగన్ తో పాటు ఉన్నాడు.



## వర్షపు నీటిని ఒడిసి పట్టండి...

- చెరువులు, రిజర్వాయర్లు నింపండి
- నేడు కూడా పలు జిల్లాల్లో వర్షాలు ఉంటాయని అంచనా
- సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లను నింపాలని సూచన
- జన జీవనానికి ఇబ్బంది రాకుండా చూడాలని సీఎం ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

వర్షాల కారణంగా వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్ని నింపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కృష్ణా, గోదావరి డెల్టాలోని రిజర్వాయర్లతో పాటు పరిధిలో ఉన్న వివిధ నీటి వనరుల్ని కూడా నింపాలని స్పష్టం చేశారు.

రియల్‌టైమ్ గవర్నెన్స్ కేంద్రంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఏఐ ఆధారిత సాంకేతికత వినియోగం, డేటా అనలిటిక్స్, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే వ్యూహాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్ష ప్రభావంపై సీఎం చర్చించారు. తీవ్ర వాయుగుండం కారణంగా రాష్ట్రంలో గడచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భూగర్భజలాలు కొంత మేర పెరిగాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రకాశం బ్యారేజి సహా మున్నేరు సహా ఇతర క్యాచ్ మెంట్ ఏరియా నుంచి 11 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని అన్నారు. ప్రాజెక్టుల దిగువన ఉన్న అన్ని నీటి వనరుల్లో వర్షపు నీటిని నిల్వ చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. అవసరమైన చోట మోటార్లను వాడి నీటిని లిఫ్ట్ చేయాలని స్పష్టం చేశారు.

2 లో..



## అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు..

- నేడు విచారణకు రావాలని ఆదేశం
- లిక్కర్ రవాణా కుంభకోణం కేసులో అంబటికి ఈడీ నోటీసులు
- నేడు ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి రావాలని ఆదేశం
- 15 రోజుల క్రితమే స్టంట్లు వేయించుకున్నానన్న అంబటి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా కుంభకోణం కేసులో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. రేపు ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అయితే అంబటి రాంబాబు తన ఆరోగ్య పరిస్థితిని వివరిస్తూ స్పందించారు. 15 రోజుల క్రితం గుండెకు స్టంట్‌లు వేయించుకున్నానని, డాక్టర్ల సలహా మేరకు ప్రస్తుతం కోలుకుంటున్నానని తెలిపారు. పూర్తిగా కోలుకున్న తర్వాత

- మిగతా 2లో..

## విద్యుత్ లైన్లు తగిలి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు

### అన్ని విధాలా సాయం అందిస్తాం

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- విద్యుత్ ప్రమాదాలు, భారీ వర్షాలపై గొట్టిపాటి సమీక్షా సమావేశం
- విద్యుదాఘాతంతో నలుగురు ప్రాణాలు కోల్పోవడంపై దిగ్భ్రాంతి
- విద్యుత్ వైర్లు తెగిపడితే వెంటనే ఫిర్యాదు చేయాలా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల సంభవించిన విద్యుత్ ప్రమాదాలు, ఉత్తరాంధ్రలో వాయుగుండం ప్రభావంతో తలెత్తిన పరిస్థితులపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బాపట్ల మండలంలో తెగిపడిన ఎల్‌టీ విద్యుత్ లైన్ తాకి తల్లి, కుమారుడు మృతి చెందిన ఘటనతో పాటు, నర్సీపట్నం నాతవరంలో విద్యుదాఘాతంతో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోవడంపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గాయపడిన నాగరాజుకు అత్యుత్తమ వైద్యం అందించాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ వైర్లు, స్తంభాల



స్థితిగతులను నిరంతరం పరిశీలించాలని స్పష్టం చేశారు. వాయుగుండం వల్ల ఉత్తరాంధ్ర జిల్లాల్లో గంటకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తుండటంతో

- మిగతా 2లో..

## యువతకు ఉద్యోగాలు కూటమి నైజం.. రౌడీయిజం జగన్ నైజం

- హోం మంత్రి వంగలపూడి అనిత

2 లో

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : యువతకు ఉద్యోగాలు కూటమి నైజం.. రౌడీయిజం జగన్ నైజమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం, చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ వరకు కొనసాగి వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడు తూ...2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రాత్మక విజయాన్ని అందించి అధికారం అప్పగించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాబి వృద్ధికి, సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. చట్టబద్ధ పాలనతో రాష్ట్రంలో క్రైమ్ రేటును 14 శాతం తగ్గించామని, శాం తిభద్రతలు అదుపులో ఉండటం వల్లే వేల కోట్ల రూపాయల పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని స్పష్టం చేశారు.



## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం..

- రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలకు బెయిల్
- ఏపీ లిక్కర్ స్కామ్.. కీలక నిందితులకు బెయిల్
- రాజ్ కెసిరెడ్డి, వాసుదేవ రెడ్డిలకు ఊరట
- ఈడీ స్పెషల్ కోర్టు బెయిల్ మంజూరు
- దేశం విడిచి వెళ్లొద్దంటూ కఠిన షరతులు
- నేడు జైలు నుంచి విడుదలయ్యే అవకాశం



2 పేజీలో..

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం (లిక్కర్ స్కామ్) కేసులో కీలక నిందితులైన రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలకు ఊరట లభించింది. ఈ కేసులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలకు ఈడీ స్పెషల్ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

ప్రజాభూమి
శుక్రవారం, సెప్టెంబర్ 25, 2026 

## యువతకు ఉద్యోగాలు కూటమి నైజం..
# రౌడీయిజం జగన్ నైజం

యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు మంత్రి నారా లోకేష్ గారు అన్ని న్యాయపరమైన అడ్డంకులను ఛేదించి 16,000 మందికి పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా భర్తీ చేశారని హోం మంత్రి కొనియాడారు. రిక్రూట్‌మెంట్ విధానంపై లోకేష్ గారు స్వయంగా అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి వివరాలు వెల్లడించడమే కాకుండా బహిరంగ చర్చకు రావాలని మూడుసార్లు సవాల్ విసిరినా జగన్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేకపోయిందన్నారు. కడపలో స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన 350 మందికి పైగా క్రీడాకారులు తమ సర్టిఫికెట్లు, టెట్ అర్హత పత్రాలతో విజయవాడలోని శాప్ కార్యాలయానికి వచ్చి రక్షణ కోరితే, తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో 50-60 కార్లలో వచ్చిన వైసీపీ రౌడీ మూకలు వారిపై రాళ్లు, గాజు సీసాలు, ఇనుప రాడ్లతో పాశవిక దాడికి దిగడం దుర్మార్గమన్నారు.

శాప్ కార్యాలయం వద్ద నిరసనల పేరుతో వీరంగం సృష్టించిన వారిలో 60 నుంచి 70 శాతం మంది నేరచరిత్ర కలిగిన రౌడీషీటర్లు, పోక్సో కేసులు, హత్యాయత్నం కేసులు, బ్లేడ్ బ్యాచ్‌లతో సంబంధాలు ఉన్నవారేనని ఫోటోలు, కేసుల వివరాలతో సహా హోం మంత్రి మీడియా ముందు బట్టబయలు చేశారు. మాజీ ఎమ్మెల్యేలపై 37 క్రిమినల్ కేసులు ఉన్నాయని, టీడీపీ కేంద్ర కార్యాలయంపై గతంలో దాడి చేసిన విద్యార్థి విభాగం నేత చైతన్యపై 22 కేసులు, కంచికచర్లకు చెందిన రౌడీషీటర్ సురేష్ బాబుపై మర్డర్ కేసులు, మరికొందరిపై 13-14 కేసులు, తీవ్రమైన పోక్సో కేసులు ఉన్నాయని ఆధారాలు ప్రదర్శించారు. ఇటువంటి నేరగాళ్లను 'జెన్‌జీ' యువత అంటూ అమాయక విద్యార్థులుగా చిత్రీకరిస్తూ, 'వి స్టాండ్ విత్ రాజ్ పాల్' అంటూ పోస్టర్లు వేసుకుని గవర్నర్ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. చదువుకునే యువతను రాజకీయ స్వార్థానికి రౌడీలుగా మార్చే కుట్రలను తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలను అప్రమత్తం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

గతంలో ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని ప్లంబర్లు, కార్మికులతో చేయించిన అక్రమాలపై గానీ, లిక్కర్ కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు తాడేపల్లి ప్యాలెస్‌కు చేరాయంటూ వెలువడిన వాంగ్మూలాలపై గానీ జగన్ ఎందుకు నోరు మెదపరని అనిత నిలదీశారు. ఆ అవినీతి పాపాలు బయటపడటంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకే డీఎస్సీపై తప్పుడు కూతలు కూస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టి అవమానించిన చరిత్ర జగన్‌దని, కూటమి ప్రభుత్వం బడిని గుడిగా, గురువులను దైవంగా భావిస్తూ గౌరవిస్తోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులపై దాడికి తెగబడిన రౌడీషీటర్లు, సంఘ విద్రోహ శక్తుల వికృత చేష్టలన్నీ సీసీటీవీ ఫుటేజీల్లో రికార్డయ్యాయని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని, రౌడీయిజంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర హెచ్చరికలు చేశారు.

## విద్యుత్ లైన్లు తగిలి ప్రాణాలు కోల్పోయిన
# వారి కుటుంబాలకు

పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని అధికారులు మంత్రికి వివరించారు. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా ఈపీడీసీఎల్ పరిధికి అవసరమైన అదనపు సిబ్బందిని, విద్యుత్ మెటీరియల్‌ను ఎస్‌పీడీసీఎల్ నుంచి పంపించినట్లు తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు కూలినా, వైర్లు తెగిపడినా తక్షణమే సంబంధిత సమీప కార్యాలయాలకు ఫిర్యాదు చేసేలా సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం ఉన్న చోట వాతావరణం అనుకూలించిన వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టి, ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు.

# అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు..

ముందుగా సమాచారం ఇచ్చి విచారణకు వస్తానని, తప్పనిసరిగా సహకరిస్తానని మెసేజ్ పంపారు. ఆయన సమాధానంపై ఈడీ అధికారులు ఇంకా స్పందించాల్సి ఉంది.ఇదే కేసులో ఈరోజు మర్రి సుబ్బారెడ్డి, పురుషోత్తమరావుల వాంగ్మూలాలను ఈడీ నమోదు చేసుకుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాలకు లిక్కర్ రవాణా కోసం సిగ్మా, ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్ సంస్థలకు కాంట్రాక్టులు కట్టబెట్టినట్లు గుర్తించారు. మొదటి కాంట్రాక్టు కాలంలో వీరిద్దరూ కలిసి సుమారు 59.14 లక్షల మద్యం పెట్టెలు రవాణా చేశారని అధికారులు ప్రశ్నించారు. సిగ్మా సంస్థ నుంచి రూ.15.44 కోట్లు అందుకున్నట్లు విచారణలో వెల్లడైంది. సబ్‌కాంట్రాక్టులు, నిధుల మళ్లింపు, అంబటి రాంబాబుతో ఉన్న సంబంధాలపై కూడా వివరాలు అడిగారు. ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను అధికంగా పెంచడం వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.195 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు ఈడీ లెక్కలు చూపిస్తోంది.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం..

గురువారం ఈ మేరకు కోర్టు తీర్పు వెలువరించింది.



బెయిల్ మంజూరు సందర్భంగా న్యాయస్థానం పలు కఠినమైన షరతులను విధించింది. నిందితులు దేశం విడిచి వెళ్లరాదని, సాక్షులను ప్రభావితం చేయకూడదని స్పష్టం చేసింది. అలాగే దర్యాప్తును ప్రభావితం చేసే ఎలాంటి చర్యలకు పాల్పడరాదని ఆదేశించింది.
ఇద్దరు నిందితులు లక్ష రూపాయల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.వీరిద్దరూ దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు పిలిచినప్పుడు తప్పనిసరిగా హాజరుకావాలని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, బెయిల్ ప్రక్రియ పూర్తి చేసుకుని శుక్రవారం ఉదయం వీరిద్దరూ చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం జరిగినట్టు ఆరోపణలు రాగా, ఏపీ సీఐడీ నమోదు చేసిన కేసు ధారంగా ఈడీ రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. ఈ స్కామ్‌లో కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు జరిగాయన్న ఆరోపణలపై దర్యాప్తు చేపట్టిన ఈడీ, రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించింది. తాజాగా వీరికి బెయిల్ లభించడంతో ఈ కేసులో తదుపరి పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.

## వీరు రక్షకులా..
# రాక్షసులా...!

ఈ దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఏర్పాటు అయ్యే రాజకీయ పార్టీలు, తద్వారా తీసుకునే నిర్ణయాలు, అధికారుల తీరు, పార్లమెంటరీ విధానాలతో విసిగి వేసారి పోయిన ప్రజలు ఒక నాటి ఆంగ్లేయుల పాలనను గుర్తుకు తెచ్చుకుంటారని దేశానికి స్వతంత్రం రాక మునుపే చెప్పిన భారతదేశ మొదటి చివరి గవర్నర్ జనరల్ చక్రవర్తి రాజగోపాలాచారి చెప్పిన విధంగా ఈనాటి పరిస్థితులు చూస్తుంటే ఒక నాటి ఆంగ్లేయుల ఈ దేశం మీద పగతో ధన, మాన ప్రాణాలను దోచుకుని తిన్నారంటే అర్థం ఉంది.కానీ ఇదే ప్రజలు తమ రక్తాన్ని చెమటగా చిందించి పన్నుల రూపంలో చెల్లించిన రూపాయలతో లక్షల రూపాయలు ప్రజాధనాన్ని జీతాల రూపంలో తీసుకుంటూ ఏసీ గదులలో ఉంటూ కూడా ఎవడబ్బ సొమ్మని ప్రజల రక్త మాంసాలను మళ్ళీ దోచుకుని దాచుకుని తినడానికి వెనుకాడని కాట్రాజు లాంటి నాగరాజు కు అంత అవకాశం ఎలా ఇచ్చారనేది ఇప్పుడు సర్వత్రా వ్యక్తం అవుతున్న ప్రశ్న.మరి ఈ ప్రశ్న కు సమాధానం చెప్పే దమ్ము ధైర్యము ఉందా అన్న ప్రశ్నలు కూడా ఉత్పన్నం అవ్వక తప్పదేమో అని అనిపిస్తుంది.ఓసారి ఈ కేసులో మలుపు తిరుగుతున్న అంశాలను పరిశీలిస్తే ఈ ఖాకీల ముసుగులో కాసుల కోసం శవాలను పీక్కుతినే వారి విధానం ఏమిటో అర్థం అవుతుంది.

విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో జరిగిన గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో సిట్ సమర్పించిన నివేదికలు మరియు సుప్రీంకోర్టు తాజా ఆదేశాల ద్వారా అత్యంత దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.వైఎస్సార్‌సీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక విచారణ జరిపింది.ఈ కేసుపై ఏపీ హైకోర్టులో జరుగుతున్న విచారణ ప్రొసీడింగ్స్‌పై సుప్రీంకోర్టు స్టే విధించింది. హైకోర్టులోని అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలని ఆదేశించింది.పోలీస్ కస్టడీలోకి తీసుకున్న వ్యక్తి ఆచూకీ లేకుండా మాయమవడం తీవ్రమైన చట్టవిరుద్ధ చర్య అని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును సుప్రీంకోర్టే నేరుగా పర్యవేక్షిస్తుందని వెల్లడించింది.కేసుకు సంబంధించిన పూర్తి రికార్డులను సెప్టెంబర్ 30, 2026 లోపు సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 12, 2026 కి వాయిదా వేసింది.ఐజీ ఎం. రవిప్రకాష్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం దాఖలు చేసిన చార్జిషీట్ మరియు రిమాండ్ నివేదిక ప్రకారం పోలీసుల క్రూరత్వం బయటపడింది.25 ఏళ్ల ఫుడ్ డెలివరీ బాయ్ గాదె సాయికృష్ణను మే నెలలో కృష్ణలంక పోలీసులు అక్రమంగా స్టేషన్‌కు తరలించి, థర్డ్ డిగ్రీ ఉపయోగించి తీవ్రంగా కొట్టారు. పోలీసులు కొట్టిన దెబ్బల తాలూకు గాయాల వల్లే సాయికృష్ణ మరణించాడని సిట్ నిర్ధారించింది.సాయికృష్ణ పోలీస్ కస్టడీలోనే మరణించినట్లు గ్రహించిన నాటి కృష్ణలంక సీఐ ఎస్.ఎస్.వి.వి. నాగరాజు, తన సిబ్బందితో కలిసి మృతదేహాన్ని ఒక పాడుబడిన భవనంలోకి మార్చారు. ఆ తర్వాత నేరం బయటపడకుండా ఉండేందుకు ఒక శ్మశానవాటికలో రహస్యంగా శవాన్ని దహనం చేయించి ఆధారాలు లేకుండా చేశారు.సాయికృష్ణను స్టేషన్‌లో నిర్బంధించినట్లు సాక్ష్యాలు దొరకకుండా కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని మరియు హార్డ్‌డిస్క్‌లను నిందితులైన పోలీసులు పూర్తిగా ధ్వంసం చేశారు.ఈ కేసులో ప్రధాన నిందితుడైన సస్పెండెడ్ సీఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ అశోక్, మరియు పరారీలో ఉండి ఇటీవల దొరికిన నాలుగో నిందితుడు గులివిందల సురేష్‌తో సహా మొత్తం ఆరుగురిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు.సాయికృష్ణ తల్లి గాదె విజయలక్ష్మి దాఖలు చేసిన హేబియస్ కార్పస్ పిటిషన్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభమైంది. అయితే, నిందితులు పోలీసు శాఖకు చెందినవారే కావడంతో, స్థానిక పోలీసుల దర్యాప్తు సక్రమంగా సాగకపోవచ్చని, ఈ కేసును సీబీఐ కి అప్పగించాలని బాధితుడి తరపు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు జోక్యంతో ఈ కేసు మలుపు తిరిగింది.

..అసలు పోలీసులంటే సమాజంలో అల్లర్లు జరగకుండా, ప్రజలు ప్రశాంతంగా ఉండేలా చూడటం. చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకోవడం మరియు నేరస్తులను పట్టుకోవడం. నేరాలు జరిగినప్పుడు వాటిపై విచారణ జరిపి సాక్ష్యాలు సేకరించడం. ఆపదలో ఉన్న ప్రజలకు మరియు వారి ఆస్తులకు రక్షణ కల్పించడం.కానీ ఇక్కడ జరిగింది ఏమిటీ సహజ సిద్ధమైన విధానాలకు విరుద్ధంగా క్రూర మృగాలకంటే హీనంగా కండ కావరం పట్టి సమాజాన్ని దోచుకుని తినడానికి వెనుకాడని కాట్రాజు లాంటి నాగరాజు అతి భయంకరంగా దారుణాతి దారుణంగా ఒక ముద్దాయిని హింసించి చచ్చేలా కొట్టి మళ్ళీ వైద్యం కోసం చూసి ఈ నర రూప రాక్షసుల దెబ్బలకు చావు తప్పక పోతే ఆ శవాన్ని దుప్పటిలో చుట్టుకుని శ్మశాన వాటికలో అర్ధరాత్రి పూట పూర్తిగా కాలిపోయేంత వరకు కాపలా ఉన్నారంటే ఇంతకంటే దుర్మార్గులు ఇంకొకరు ఉన్నారా అన్న ప్రశ్నలు సామాన్యుల నుంచి తలెత్తున్నాయి .దీనికి తోడు ఈ దుర్మార్గపు పనులకు కూడా సానుభూతి పరులు ముసుగులో నాగరాజు కు అండగా శాంతి ర్యాలీలు, నిరసనలు,పెద్ద ఎత్తున సంఘీభావాలు.అది కూడా రేషన్ బియ్యం కొట్టేసే సింగ్ నగర చిన్నోడు ఆధ్వర్యంలో మందు విందు ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేయడం.అంటే ఈ సమాజం లో డబ్బు ఉంటే ఏమి చేసినా చెల్లుబడి అవుతుందనేది నిరూపితం అయినట్లే.

ఇక పోతే (ఖ్రూ)ఇండియన్ పోలీస్ సర్వీస్ ఇది భారతదేశంలోని అత్యున్నతమైన, గౌరవప్రదమైన అఖిల భారత సేవలలో ఒకటి.ఐపీఎస్ లది సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత కీలకం. అయితే, ఇటీవల కాలంలో కొన్ని చోట్ల పోలీసు వ్యవస్థలోని ఉన్నతాధికారుల తీరు, రాజకీయ జోక్యం, మరియు వివాదాస్పద నిర్ణయాల వల్ల ఐపీఎస్ అధికారుల ప్రతిష్ఠ మరియు విధులు తీవ్ర విమర్శల పాలవుతున్నాయి.

అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలకు అది ఏ పార్టీ అయినా సరే వారి ప్రయోజనాలకు అనుగుణంగా కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు తరచూ వస్తున్నాయి. శాంతిభద్రతల పరిరక్షణ కంటే, రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికి పోలీసు వ్యవస్థను వాడుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. దీనివల్ల నిష్పాక్షికంగా పనిచేయాల్సిన ఐపీఎస్ విధులు అభాసు పాలవుతున్నాయి.

ఇటీవలి కాలంలో పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులు తీవ్రమైన ఆరోపణలు, కోర్టు ధిక్కరణ కేసులు లేదా వివాదాస్పద కేసులలో చిక్కుకోవడం పోలీసు ప్రతిష్ఠను దెబ్బతీస్తోంది. ఉదాహరణకు, ముంబై ప్రముఖ నటి కాదంబరి. జైత్వానికేసు విషయంలో విరుద్ధంగా వ్యవహరించారనే ఆరోపణలపై కాంతి రాణా టాటా, విశాల్ గున్ని, మరియు పి. సీతారామాంజనేయులు వంటి పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేయడం సంచలనం సృష్టించింది. ఆ తర్వాత నిబంధనల ప్రకారం వారి సస్పెన్షన్‌ను ఉపసంహరించి, లూప్ లైన్ పోస్టింగులు ఇచ్చినప్పటికీ, వారిపై విచారణలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇలాంటి ఘటనలు ఉన్నతాధికారుల నైతిక విలువలను ప్రశ్నించేలా చేస్తున్నాయి.
చట్టాన్ని రక్షించాల్సిన అధికారులే చట్ట పరిధులను దాటి ప్రవర్తించడం, ముందస్తు బెయిల్ పొందిన వారిపై కూడా రౌడీ షీట్లు తెరవడం లేదా అక్రమ అరెస్టులకు పాల్పడటం వంటి చర్యలు కోర్టుల ఆగ్రహానికి కారణమవుతున్నాయి. కోర్టులు పోలీసు అధికారుల తీరును తప్పుబడుతూ మొట్టికాయలు వేయడం ఐపీఎస్ విధులను సమాజంలో చులకన చేస్తోంది. ముఖ్యంగా పోలీసు వ్యవస్థలో రాజకీయ అనుకూలత కలిగిన అధికారులకు ప్రాధాన్యత ఇవ్వడం మరియు నిజాయితీ గల అధికారులను పక్కన పెట్టడం వల్ల క్షేత్రస్థాయిలో శాంతిభద్రతలు క్షీణించే ప్రమాదం ఉందని తద్వారా బాధితులకు న్యాయం జరగదనే భావన ప్రజల్లో పెరగడం వల్ల అభాసు పాలయ్యేది కేవలం వ్యక్తులు మాత్రమే కాదు, మొత్తం పోలీసు వ్యవస్థే అన్నది కొందరు సీనియర్ ఐపీఎస్ అధికారులు కూడా పరిగణలోకి తీసుకోలేక పోతున్నారనే విమర్శలు లేకపోలేదు.

.ఐపీఎస్ అధికారులు ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాయకుండా, కేవలం రాజ్యాంగానికి మరియు చట్టానికి మాత్రమే లోబడి పనిచేసి తప్పు చేసిన అధికారులు ఎంతటి వారైనా సరే, చట్టపరమైన విచారణలు వేగంగా జరిపి కఠిన చర్యలు తీసుకోగలిగితే నాలుగో సింహం నవ్వుల పాలవ్వకుండా ఉంటుందనేది మేధావి వర్గాలు చెబుతున్నాయి.
కాగా గురువారం మరో సారి విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఇప్పటివరకు జరిగిన విచారణ, సేకరించిన ఆధారాలు, సిట్ (ా×ు) నివేదికలతో కూడిన పూర్తి వివరాలను సెప్టెంబర్ 30, 2026 లోపు సీల్డ్ కవర్‌లో తమకు సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తు ఉన్నతాధికారుల పాత్రపై లోతైన దర్యాప్తు జరగాలన్న పిటిషనర్ వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తిఅభ్యర్థన మేరకు, ఈ కేసు వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ (జదీ×) ని కూడా ఒక ప్రతివాదిగా సుప్రీంకోర్టు చేర్చింది. ఒకవేళ రాష్ట్ర పోలీసుల దర్యాప్తు సరిగ్గా లేదని భావిస్తే, కేసును పూర్తిగా సీబీఐకి అప్పగించే అవకాశం ఉంది.అందులో బాగంగా సెప్టెంబర్ 30 లోపు సమర్పించే సీల్డ్ కవర్ నివేదికను పరిశీలించడానికి మరియు తదుపరి సమగ్ర విచారణ కోసం ఈ కేసును అక్టోబర్ 26, 2026 కి వాయిదా వేసింది.

**చూడాలి మరి గాదె సాయి కృష్ణ ఉదంతం సుప్రీం కోర్టు జోక్యం తో ఎటు వైపు అడుగులు వేస్తుందనేది.**

## శభాష్ ఎంపీ మద్దెల గురుమూర్తి...

డా.గురుమూర్తి 2021లో తిరుపతి లోక్‌సభ నియోజకవర్గంకు జరిగిన ఉపఎన్నికలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి పనబాక లక్ష్మి పై 2,30,572 ఓట్ల మెజారిటీతో గెలిచి రాజకీయ ప్రస్తానం మొదలు పెట్టిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ (లాకప్ డెత్) కేసు ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ కేసులో ఉన్నత స్థాయి పోలీసు అధికారుల పాత్రపై దర్యాప్తు జరపాలని ఎంపీ మద్దిల గురుమూర్తి సుప్రీంకోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో కేవలం కింది స్థాయి పోలీసులపైనే చర్యలు తీసుకుంటున్నారని, అసలైన ఉన్నతాధికారులను తప్పిస్తున్నారని ఎంపీ మద్దిల గురుమూర్తి ఆరోపించారు.సాయికృష్ణ అదృశ్యం, కస్టోడియల్ డెత్ మరియు డిజిటల్ ఆధారాల ధ్వంసం వెనుక ఉన్నతాధికారుల పాత్రపై విచారణ జరపాలని ఆయన కోర్టును ఆశ్రయించారు.ఇందులో భాగంగా ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు, ఏసీపీ కె. మానసలపై విచారణ జరపాలని లోయర్ కోర్టు (మేజిస్ట్రేట్ కోర్టు) ఆదేశించింది.అయితే, ఈ ఆదేశాలపై ఏపీ హైకోర్టు స్టే విధించడంతో, ఎంపీ గురుమూర్తి హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.
వాస్తవానికి ఎంపి గురుమూర్తి ఎంచుకున్న అంశం సరైనదే అయినప్పటికీ దీనిని కూడా రాజకీయ పరమైన అంశాలతో ముడిపెట్టకుండా అధికారం లో ఉన్న పార్టీలు నిష్పాక్షికంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటే ప్రజలు కచ్చితంగా హర్షించక తప్పదు.జరిగిన సంఘటన లో ముద్దాయి గాదె సాయి కృష్ణ ఎంతటి నేర చరిత్ర కలిగి ఉన్నప్పటికీ ఆ కేసు ఈ సమాజానికి చాలా ఇబ్బంది కరమైన విషయం అయినా నేరాల నియంత్రణలో కాస్త కఠినంగా వ్యవహరించాల్సి ఉన్నప్పటికీ కాటికి పోయేంత పని చేయడం అన్నదే ఇక్కడ ప్రధాన చర్చ.ఈ జరిగిన ఉదంతం సరైనది కాదనే భావన సామాన్యుడి నుంచి వ్యక్తం అవుతున్న తరుణంలో రాజకీయ పరమైన అంశాలతో ముడిపెట్టకుండా సుప్రీంకోర్టు ను ఆశ్రయించిన వ్యక్తి వైసిపి పార్టీ ఎంపీ అయినా బాధ్యతగల పార్లమెంట్ సభ్యుడిగా ప్రవర్తించడం సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.వైద్య వృత్తిలో ఉంటూ రాజకీయ నాయకుడైన వివాస్పద అంశాల జోలికి వెళ్లకుండా ఉండడం గురుమూర్తి కి కలిసి వచ్చిన అంశం గా చెప్పవచ్చు.

# వర్షపు నీటిని ఒడిసి పట్టండి...

గోదావరి నుంచి వస్తున్న ప్రవాహాల ద్వారా 24 టీఎంసీల నీటిని ఏలేరు రిజర్వాయర్ నింపాలని స్పష్టం చేశారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకూ నీటి వనరుల్లోకి నీటిని పంపాలన్నారు. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో వర్షాలు అధికంగా నమోదు అయ్యాయని అధికారులు వివరించారు. ముఖ్యంగా విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, మన్యం, కాకినాడ, ఉభయగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ సహా వివిధ జిల్లాల్లో తీవ్ర వర్ష ప్రభావం కనిపించిందని తెలిపారు.

**గోదావరి, కృష్ణా, నాగావళి, వంశధార బేసిన్లపై ప్రత్యేక దృష్టి**

ప్రస్తుతం కొనసాగుతున్న వర్షాలు, గాలుల తీవ్రత, నదులు--వాగుల్లో పెరుగుతున్న ప్రవాహాలు, రిజర్వాయర్లలోకి చేరుతున్న వరద నీరు, రాబోయే రోజుల్లో అంచనా వేసిన వర్షపాతంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. తాజా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల ప్రభావంతో గోదావరి బేసిన్‌లోని శబరి, ఇంద్రావతి, ఏలేరు, తాండవ, ఎర్రకాల్వ, పంపా, మేఘాద్రిగడ్డ తదితర రిజర్వాయర్లకు భారీగా వరద నీరు చేరుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఏలేరు రిజర్వాయర్‌కు 21,200--26,500 క్యూసెక్కుల మేర, తాండవకు 6,000--7,500 క్యూసెక్కులు, మేఘాద్రిగడ్డకు 2,400--3,000 క్యూసెక్కులు, పంపాకు 3,100--3,875 క్యూసెక్కులు వరకు ఇన్‌ఫ్లో వస్తుందని అంచనా వేస్తున్నారు. ఉత్తర కోస్తా రిజర్వాయర్లకు కూడా రాబోయే రోజుల్లో ఇన్‌ఫ్లో గణనీయంగా పెరుగుతుందని వెల్లడించారు. నాగావళి--వంశధార బేసిన్లలో వర్షాల ప్రభావంతో ప్రవాహాలు పెరగనున్నాయని వివరించారు. గొట్టా బ్యారేజీకి సెప్టెంబర్ 25 ఉదయం నాటికి వార్నింగ్ లెవల్--1 చేరుకునే అవకాశం ఉందని అంచనా వేశారు. భద్రాచలం వద్ద సెప్టెంబర్ 26 మధ్యాహ్నానికి వార్నింగ్ లెవల్--1, అదే రోజు రాత్రికి వార్నింగ్ లెవల్--2 దాటే అవకాశం ఉందని తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద సెప్టెంబర్ 27 ఉదయం వార్నింగ్ లెవల్--1, సాయంత్రం వార్నింగ్ లెవల్--2 దాటే అవకాశం ఉందని అంచనా వేశారు. శబరి నదిపై కుంటా వద్ద సెప్టెంబర్ 26 ఉదయానికి వార్నింగ్ స్థాయికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**ప్రకృతి వ్యవసాయం చేయాలి.. భూసారాన్ని పెంచాలి**

ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితులను మార్చడం సాధ్యం కాకపోయినా.. వాటి ప్రభావాన్ని తగ్గించేలా అంతర్గత పరిస్థితులను మార్చుకోవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. భూసారాన్ని పెంచడం, సాయిల్ టెస్టింగ్ ఆధారంగా ప్రత్యామ్నాయ పంటలను సూచించడం, బయోచార్, ప్రకృతి వ్యవసాయం వంటి విధానాల ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని కొంతమేర తగ్గించవచ్చని తెలిపారు. ఈ విధానాన్ని రాష్ట్రంలో పైలట్‌గా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి వ్యవసాయ రంగానికి అవసరమైన సూచనలు అందించేలా సాంకేతికతను వినియోగించుకోవాలని సీఎం సూచించారు. వ్యవసాయానికి సంబంధించిన సమాచారంతో పాటు సాగునీటి లభ్యత, రిజర్వాయర్ల పరిస్థితి తదితర వివరాల డేటా పొందుపరచాలని ఆదేశించారు. అక్టోబరు 2 తేదీన ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కు శంకుస్థాపన చేయనున్నామని, అదే రోజు రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు. మైక్రోసాఫ్ట్ సహకారంతో రూపొందించిన ఏఐ స్టాక్ ద్వారా కలిగే లాభాలను వివరిస్తూ డెమో ఇవ్వాలని సీఎం సూచించారు. భూగర్భజలాలు సహా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలపైనా అమెరికాలోని పృథ్వీ అనే యువకుడు రూపొందించిన యాప్ లను సీఎం పరిశీలించారు. వివిధ శాఖల నుంచి సేకరించిన డేటా సెట్లను సమన్వయం చేసుకుంటూ నాసా ఉపగ్రహ చిత్రాలను అనుసంధానం చేస్తూ ఈ యాప్ ను రూపొందించిన పృథ్విని సీఎం అభినందించారు. భూగర్భజలాల స్థాయిలు, వాటి మార్పులు, ప్రాంతాల వారీ పరిస్థితులను విశ్లేషించడం ద్వారా భవిష్యత్తులో నీటి నిర్వహణకు మెరుగైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు.

**శాప్ ద్వారా క్రీడా క్యాలండర్**

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపరచాలని సీఎం ఆదేశించారు. విద్యుత్ టారిఫ్‌ను పెంచకపోయినా సేవల్లో లోపాల కారణంగా ప్రజల్లో సంతృప్తి తగ్గుతోందని, సరఫరా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో 287.214 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం ఉన్న నేపథ్యంలో.. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన నీటి లభ్యతపైనా దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఇసుక లభ్యత ధరలు, సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. శాప్ ఆధ్వర్యంలో ఏడాది క్రీడా క్యాలెండర్‌ను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలోనూ క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. 175 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరును మెరుగుపరిచేలా స్పష్టమైన సూచనలు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. నోడల్ అధికారుల ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి పనితీరులో మార్పు తీసుకురావాలని ఆదేశించారు. గృహనిర్మాణంలో జీరామ్‌జీ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టాలని సీఎం సూచించారు. డేటా ఆధారిత పాలనలో భాగంగా ప్రభుత్వ శాఖల్లో ఏఐ లివింగ్ ల్యాబ్స్ యాప్‌ల వినియోగం, సమాచార విశ్లేషణను మరింత విస్తరించాలని సీఎం స్పష్టం చేశారు.

# చమురు ధరల భయంతో మార్కెట్ కుదేలు..

దీంతో బ్యాంకింగ్, ఆర్థిక రంగ షేర్లలో భారీగా అమ్మకాలు జరిగాయి. సెన్సెక్స్ 1,247.71 పాయింట్లు నష్టపోయి 73,580.54 వద్ద ముగిసింది. నిఫ్టీ 383.70 పాయింట్లు కోల్పోయి 23,063.10 వద్ద స్థిరపడింది.మార్కెట్ పతనం ప్రధాన షేర్లకే పరిమితం కాలేదు. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 2.25 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.53 శాతం నష్టపోయాయి. నిఫ్టీలో మూడు షేర్లు మినహా మిగిలినవన్నీ నష్టాల్లోనే ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు భారీగా పడిపోయి సూచీలపై ఒత్తిడి పెంచాయి.బ్యాంకింగ్, ఆర్థిక రంగ షేర్లపై అమ్మకాల ప్రభావం ఎక్కువగా కనిపించింది. నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీలు భారీ నష్టాలను నమోదు చేశాయి. పెరుగుతున్న బాండ్ ఈల్డ్స్, అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి ఈ రంగంపై ఇన్వెస్టర్ల ఆందోళనను పెంచాయి. మీడియా, ఫార్మా సూచీలు కూడా నష్టాల్లో ముగిసినా.. మిగతా రంగాలతో పోలిస్తే నష్టం తక్కువగా ఉంది. నిఫ్టీ 23,000 స్థాయిని నిలబెట్టుకోలేకపోతే 22,900-22,800 జోన్ వరకు పడిపోయే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. 23,200 స్థాయి తక్షణ నిరోధంగా ఉంటుందని పేర్కొన్నారు. ముడిచమురు ధరలు, ప్రపంచ బాండ్ మార్కెట్ పరిణామాలపై ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారని నిపుణులు వివరించారు.



# వాగులు, వంకల వద్ద నిరంతర పర్యవేక్షణ



❖ వర్షాల వేళ ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ చర్యలు ❖ అధికారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలు ❖ భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ: జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వాగులు, వంకలు, వంతెనలు, చెరువులు, ఇతర జలవనరుల వద్ద పరిస్థితులను నిరంతరం పర్యవే క్షిస్తూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో వాగులు, వంకల్లో నీటి ప్రవాహం ఒక్క సారిగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం క్షేత్రస్థాయి సుడిగాలి పర్యటనలో భాగంగా హెచ్. ముత్యాలంపాడు వంతెన, వెలగలేరు తదితర ప్రాంతాలను సందర్శించారు. వర్షాల పరిస్థితి, వాగులు-వంకల్లో నీటి ప్రవాహం, వంతెనల స్థితిగతులను పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. భారీ వర్షాల కారణంగా నీటి ప్రవాహం పెరిగిన సందర్భాల్లో ప్రజలు వాగులు, వంకలు దాటేందుకు ప్రయత్నించకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంతెనలు, కల్వర్టులు, రహదారుల వద్ద నీటి ప్రవాహాన్ని నిరంతరం గమనించాలని, ఎక్కడైనా రాకపోకలకు ఇబ్బంది లేదా ప్రమాదకర పరిస్థితి ఏర్పడే అవకాశముంటే వెంటనే సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కాలువలు, వాగులు, వంకల పరిస్థితిని స్థానిక అధికారులు ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే అత్యంత ప్రాధాన్యతగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, వర్షాల పరిస్థితిని నిరంతరం అంచనా వేస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కోడూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దు తహసిల్దార్ పూర్ణచంద్రరావు




ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో కోడూరు మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు కోడూరు తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ పూర్ణచంద్రరావు తెలిపారు.గురువారం స్థానిక పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ వాయుగుండం ప్రభావంతో మరో మూడు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, వర్షాలు, ఈదురుగాలుల సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరారు.ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే తహసీల్దార్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలకు అవసర మైన సహాయం అందించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని తహసీల్దార్ సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వీఆర్వోలు అందుబాటులో ఉంటారని, గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు పాటించాలని, అత్యవసర సమయంలో 960 3578190, 9959921804,9989843680 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాల్సిందిగా తాసిల్దార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ఎమ్మెల్యే చర్యలు

### గుండేరు మేజర్ డ్రైనేజీలో ఎగువ నుంచి మాజేరు వద్దకు చేరుతున్న గుర్రపుడెక్క వంతెన వద్ద ముంపు సమస్య తలెత్తకుండా గుర్రపు డెక్క తొలగింపు





ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

భారీ వర్షాల నేపథ్యంలో ముంపు సమస్య తలెత్తకుండా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చర్యలు చేపట్టారు. డ్రైనేజీ శాఖ అధికారులను అప్రమత్తం చేసి ముంపు నివారణకు యుద్ధప్రాతిపదికన పనులను చేపట్టారు. చల్లపల్లి మండలం కొత్తమాజేరు ప్రధాన రహదారిలో ఉన్న గుండేరు మేజర్ డ్రైనేజీ వంతెన వద్ద గుర్రపు డెక్క పెద్ద ఎత్తున చిక్కుకుంది. భారీ వర్షాల నేపథ్యంలో ఎగువ నుంచి గుర్రపు డెక్క సముద్రంలోకి కొట్టుకుపోయే క్రమంలో ఈ వంతెన వద్దకు చేరుతోంది. పెద్దఎత్తున గుర్రపు డెక్క దట్టంగా పేరుకుపోయింది. వంతెనకు గుర్రపు డెక్క ఎగదట్టి అడ్డుగా ఉండటంతో వర్షపు నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం కలిగింది. ఈ సమస్య ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దృష్టికి వెళ్ళటంతో వారి ఆదేశాల మేరకు డ్రైనేజీ శాఖ అధికారులు గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు డ్రైనేజీ శాఖ డీఈఈ జే బాబూ నాయక్, ఏఈఈ చిరంజీవి పనులను నిరంతర పర్యవే క్షణతో వేగవంతంగా పూర్తి చేశారు. దీంతో మాజేరు వంతెన వద్ద సాధారణ స్థితి ఏర్పడింది.

## జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఆఖరి రోజు.. సిబ్బందికి ఉప్పల హారిక కృతజ్ఞతలు



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఉప్పల హారిక పదవీకాలం ముగిసిన సందర్భంగా, ఆఖరి రోజు జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బందితో గురువారం ఆమె ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిబ్బంది తో మాట్లాడి, తన పదవీకాలంలో అందించిన సహకారం, సేవలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా పరిషత్ పరిపాలనలో అధికారులు, సిబ్బంది అందించిన సహకారం వల్లే అనేక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిం చగలిగామని ఆమె పేర్కొన్నారు.

పదవీకాలంలో ఎదురైన వివిధ పరిస్థితుల్లో సిబ్బంది అందించిన సహకారాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.తన పదవీకాలం ముగిసిన సందర్భంగా సిబ్బందితో ఆత్మీయంగా మాట్లాడిన ఉప్పల హారిక, జిల్లా పరిషత్ కార్యాలయంతో తనకు ఏర్పడిన అనుబంధాన్ని గుర్తుచేసుకు న్నారు. ఈ సందర్భంగా సిబ్బంది కూడా చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యుత్ స్తంభం వైరు తెగిపడి మృతి చెందిన సామ్రాజ్యం కుటుంబానికి ప్రభుత్వం సహాయం ప్రకటించాలి ..సిపిఎం డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

మోపిదేవి మండలం, పెదకళ్ళేపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభం వైరు తెగిపడి దారపు రెడ్డి సామ్రాజ్యం మృతి చెందడం పట్ల సిపిఎం పార్టీ తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తుంది. విద్యుత్ స్తంభం వైర్ తెగిపడి జరిగిన విద్యుత్ ప్రమాదంతో మృతి చెందిన సామ్రాజ్యం కుటుంబానికి పకృతి వైపరీత్యాల నిధి నుంచి సహాయం ప్రకటించి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆదుకోవాలని, వారి కుటుంబానికి న్యాయం చేకూర్చాలని సిపిఎం పార్టీ కృష్ణాజిల్లా కార్యవర్గ సభ్యులు శీలం నారాయణరావు, మండల కార్యదర్శి చిరివెళ్ల రాజశేఖర్ విజ్ఞప్తి చేసినారు.




## సింహాద్రి రమేష్ బాబు చేతుల మీదుగా హార్వెస్టర్ పంటకోత యంత్రం అందజేత

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

చల్లపల్లి మండలం, చల్లపల్లి పెదకళ్లేపల్లి రోడ్డులోని శ్రీ వినాయక ఎంటర్ప్రైజెస్ నందు తిరువూరు నియోజకవర్గ రాజగూడెంకు చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.రమేష్ హార్వెస్టర్ వరి కోత యంత్రాన్ని కొనుగోలు చేశారు ఆ యంత్రాన్ని అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్ర మంలో శ్రీ వినాయక ఎంటర్ప్రైజెస్ అధినేత మేకా దినేష్, అవనిగడ్డ నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రె స్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు బండారు సూరిబాబు, మోపిదేవి గ్రామం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి యం.మ్ శ్రీనాథ్ రెడ్డి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి వెంకట కృష్ణారావు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లలోకి చేరిన నీరు.. మోటార్లతో తొలగింపు

### కాలువల్లో గుర్రపుడెక్కలు తొలగించాలని ఎమ్మెల్యే ఆదేశాలు



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

తుఫాను వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలతో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహే శ్వరరావు వెంటనే స్పందించారు. గురువారం 63వ డివిజన్ సుందరయ్యనగర్, రాజీవ్‌నగర్, 64వ డివిజన్ కండ్రిక శివారు ప్రాంతాల్లో డివిజన్ అధ్యక్షుడు కాకోలు రవికుమార్ తో కలిసి జోరువానలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. ఇళ్లలోకి వర్షపు నీరు చేరిన ప్రాంతాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇళ్లలో నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే అధికారులను అప్రమత్తం చేశారు. మోటార్లు ఏర్పాటు చేసి నీటిని యుద్ధప్రాతిపదికన బయటకు తరలించాలని ఆదేశించారు. నీటి తొలగింపు పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లోని అనుసంధాన కాలువలు, డ్రైనేజీ మార్గాలను పరిశీలించిన ఆయన, భారీగా పేరుకుపోయిన గుర్రపుడెక్కలు, చెత్తాచెదారం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతున్నట్లు గుర్తించారు.



వెంటనే జేసీబీలను ఏర్పాటు చేసి గుర్రపుడెక్కలు, చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించాలని, కాలువల్లో నీటి ప్రవాహం సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నామని, ఇళ్లలోకి నీరు చేరిన ప్రాంతాల్లో మోటార్ల ద్వారా వెంటనే నీటిని బయటకు తోడిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు.అవసరమైన చోట మోటా ర్లు, జేసీబీలు ఏర్పాటు చేసి సహాయక చర్యలు చేపడతామని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సాయం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అవసరమైన వారికి పునరావాస కేంద్రా ల్లో వసతి, భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు తగ్గే వరకు లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా నీరు నిలిచినట్లు సమాచారం అందితే వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ టీడీపీ అధ్యక్షులు కాకొల్లు రవికుమార్ తో పాటు డివిజన్ నాయకులు, కార్యకర్తలు సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## వాయుగుండం వానలతో లోతట్టు ప్రాంతాల్లో అవస్థలు

### ముంపు ప్రాంతాల్లో పర్యటించి ప్రజల ఇబ్బందులపై ఆరా



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని ముంపు ప్రాంతాల్లో ఇంచార్జి చిన్నం శివనాగేశ్వర రావు (శివ) పర్యటించారు.నీటిలో చిక్కుకున్న ప్రాంతాలను పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్లలోకి వర్షపు నీరు చేరడం, రహదారులపై నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడిన పరిస్థితిని పరిశీలించారు. వర్షం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మురుగునీటి కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని కోరారు. అవసరమైన చోట్ల నీటిని బయటకు పంపించే ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ సహా యక చర్యలు చేపట్టాలని తెలిపారు.

## విద్యార్థుల ఆధార్ నవీకరణకు ప్రత్యేక శిబిరాలు

### సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 20 వరకు నిర్వహణ... జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆధార్ వివరాల నవీకర ణకు ఈ నెల 25వ తేదీ నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. ఆధార్ నమోదు చేసుకుని విద్యార్థులతో పాటు మ్యాండటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ (MBU) చేయించుకోవాల్సిన విద్యార్థులకు ఈ ప్రత్యేక శిబిరాల ద్వారా ఆధార్ సేవలను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఆధార్ సంబంధిత సేవలను మరింత చేరువ చేసేందుకు స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు శాఖ ఆధ్వ ర్యం లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోనే ప్రత్యే క శిబిరాలను ఏర్పాటు చేసి విద్యార్థుల ఆధార్ నమోదు, నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి, విద్యార్థులందరికీ నూరు శాతం ఎంబీయు పూర్తయ్యే లా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. శిబిరాల్లో ప్రతిరోజూ అం దించిన ఆధార్ సేవల వివరాలను సేకరించి, కార్యక్రమం పురోగతిని నిరంతరం పర్యవేక్షించనున్నట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లాలో అవసరమైన పాఠశాలలను శిబిరాల నిర్వహణకు ఎంపిక చేసి, ఆధార్ కిట్లు, సిబ్బంది, ఇతర అవసరమైన సదుపాయాలను సమకూర్చనున్నట్లు తెలిపారు.విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆధార్ నమోదు, బయోమె ట్రి క్ అప్‌డేట్, ఇతర అవసరమైన ఆధార్ వివరాలను సకాలంలో నవీకరించుకోవాలని సూచిం చారు.

## వర్షాల వేళ పంటల పరిస్థితిపై జేసీ ఇలక్కియ పరిశీలన

- క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడిన జాయింట్ కలెక్టర్
- పంటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పత్తి తదితర పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అవసర మైన సూచనలు, సలహాలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె వత్సవాయి మండలం మక్కపేట గ్రామంలో పర్యటించి పత్తి పంటలను పరిశీలించారు. వర్షాల కారణంగా పంటలపై పడుతున్న ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడి వివరా లను తెలుసుకున్నారు. పంటల పరిస్థితిపై వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా నిరం తరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. వర్షాల కారణంగా పంటలకు ఏదైనా నష్టం సంభ వించి నట్లయితే క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేయాలని, రైతులకు అందు బాటులో ఉండి సేవలందించాలన్నారు. పొలాల్లో నీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించి నీటి పారుద లకు అవసరమైన చర్యలు చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ లింగాల వంతెనను పరిశీలించి అక్కడి పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో వంతెనలు, వాగులు, వంకల వద్ద నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తదుపరి జగ్గయ్యపేట పట్టణంలోని ఊర చెరువు ప్రాంతాన్నిపరిశీలించారు. చెరువులో నీటి నిల్వ, నీటి ప్రవాహం, పరిసర ప్రాంతాల పరిస్థితిని పరిశీలించారు. క్షేత్రస్థాయి పర్యటనలో నందిగామ ఆర్‌డీవో జి.అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎన్ఎస్ఎస్‌తో సేవాభావం పెంపొందించాలి

### కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందిం చడంతో పాటు సమాజం పట్ల బాధ్య తను అలవర్చే లక్ష్యంతో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) పనిచేస్తోందని కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళా శాల ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ ఆచార్య వై.కె. సుందరకృష్ణ అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుందరకృష్ణ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో సేవా కార్యక్రమాలను అంతర్భాగం చేయాలనే ఉద్దేశంతో ఎన్ఎస్ఎస్ రూపకల్పన జరిగిందన్నారు. 'క్యాంపస్ అండ్ కమ్యూనిటీ', 'కాలేజ్ అండ్ విలేజ్', 'నాలెడ్జ్ అండ్ యాక్షన్' అనే లక్ష్యాలతో సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సమాజాభివృద్ధిలో భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు.వర్సిటీ సీడీసీ డీన్ ఆచార్య ఆర్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎదిగిన తర్వాత మాత్రమే సేవ చేయాలనే భావన సరికాదన్నారు. సామాన్య వ్యక్తి సైతం జాతీయ భావంతో సమాజానికి అందించే సేవే నిజమైన సేవ అని పేర్కొన్నారు.కంప్యూటర్ సైన్స్ విభాగాధి పతి డాక్టర్ ఎం. బాబు రెడ్డి మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో చుట్టుపక్కల వారికి చేసే చిన్న సహాయం కూడా సేవలో భాగమేనన్నారు. విద్యార్థులు తమ పరిధిలో ఇతరులకు సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పి. గోపి, ఆర్. దుర్గాప్రసాద్, కె. కవిత, ఎన్. రంగశ్రీ, బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.25 లక్షలకు బందరు సాగర తీర మహా గణపతి లడ్డూ వేలం




మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

బందరు సాగర తీరంలో ప్రతిష్ఠించిన 63 అడుగుల మహా గణపతి స్వామివారి 630 కిలోల భారీ లడ్డూ ప్రసాదం వేలంలో రూ.25 లక్షల ధర పలికింది. జూమ్ మీటింగ్ ద్వారా నిర్వహించిన వేలం పాటలో ఎఫ్‌సీఎస్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత గుమ్మడి భవానీ శంకర్ ఈ లడ్డూను కైవసం చేసుకున్నారు.స్వామివారి లడ్డూ వేలం పాటను రూ.63 వేల ప్రారంభ ధరతో ప్రారంభించారు. ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన వేలం పాటలో సుమారు 600 మంది భక్తులు పాల్గొన్నారు. పోటాపోటీగా సాగిన వేలం చివరకు రూ.25 లక్షల వద్ద ముగిసింది. అత్యధిక ధరకు లడ్డూను దక్కించుకున్న గుమ్మడి భవానీ శంకర్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు అభినందించారు.వేలం అనంతరం స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని గుమ్మడి భవానీ శంకర్‌కు ఉత్సవ కమిటీ సభ్యులు సమర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు.

# జగ్గంపేట నియోజకవర్గంలో భారీ వర్ష బీభత్సం

## నీట మునిగిన వందలాది ఎకరాల పంట పొలాలు.. ఇళ్లలోకి చేరిన వరద నీరు

ప్రజా భూమి ప్రతినిధి-జగ్గంపేట

కాకినాడ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో జగ్గంపేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఏలేరు పుష్కర కాలువలు పొంగిపొర్లుతుండటంతో పరిసర ప్రాంతాల్లోకి భారీగా వరద నీరు చేరింది. ఇరిపాక-మర్రిపాక గ్రామాల మధ్య వందలాది ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి. పంట పొలాల్లోకి భారీగా వరద నీరు చేరడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇదే సమయంలో వరద ఉధృతికి మూడు 11 కేవీ విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే పరిస్థితి నెలకొంది. మరోవైపు భారీ వర్షాలు, కాలువల్లో పెరిగిన నీటి ప్రవాహంతో కిర్లంపూడి మండలంలోని వేలంక, వీరవరం, హరిజనపేట ప్రాంతాలు నీట మునిగాయి. వందలాది ఎకరాల పంట భూములు నీట మునగడంతో పాటు కొన్ని ఇళ్లలోకి కూడా వరద నీరు చేరింది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.




ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

పరిస్థితిని తెలుసుకున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముంపు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. వరద నీటి ప్రవాహం, నీట మునిగిన పంట పొలాలు, ఇళ్లలోకి చేరిన నీటిని పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరద పరిస్థితి మరింత తీవ్రతరం అయితే ఇరిపాక, మర్రిపాక తదితర ముంపు ప్రాంతాల కాలనీవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారుల సూచనలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించకుండా జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి 25వ వార్షిక పవిత్రోత్సవాలు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

స్థానిక ఆర్ఆర్ పేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 25వ వార్షిక పవిత్రోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ముఖ్య అతిథులుగా ఏలూరు ఎమ్మెల్యే,టీడీపీ జిల్లా అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఆయన సతీమణి మీన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను పట్టు వస్త్రాలతో సత్కరించగా, ప్రధాన అర్చకులు కిలాంబి మారుతి శ్రీనివాస రామానుజాచార్యులు వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ ఆలయ సంప్రదాయాలను ప్రతిబింబించేలా పవిత్రోత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు,హోమాలు, వేదపారాయణం నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

# పత్తేబాదలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌కు శంకుస్థాపన



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

పత్తేబాదలోని నర్సింగ్ స్కూల్ కాంపౌండ్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. విద్య, ఉద్యోగాల కోసం ఏలూరుకు వచ్చే మహిళలకు సురక్షితమైన వసతి కల్పించేందుకు ఈ హాస్టల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. హాస్టల్ నిర్మాణానికి రూ.50 లక్షలు విరాళంగా అందించిన కొవ్వలి గ్రామానికి చెందిన షాలేము వృద్ధాశ్రమం నిర్వాహకులు బూసి యేసేబు, ప్రభావతి దంపతులను ఆయన అభినందించారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు,మాజీ కార్పొరేటర్ ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు,కాంట్రాక్టర్లు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధం కావాలి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ చేసేలా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి పిలుపునిచ్చారు. ఏలూరు అశోక్‌నగర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయం వద్ద గురువారం ఏలూరు రూరల్ మండల వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని,నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేసి ప్రజలకు మరింత చేరువ కావాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ,స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై నాయకులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం పార్టీ నాయకులు,కార్యకర్తలకు వైఎస్సార్‌సీపీ ఐడీ కార్డులను పంపిణీ చేశారు. సమావేశంలో ఏలూరు రూరల్ మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాలతో వరికి మేలు.. రైతులు ఫార్మర్ ఐడీ పొందాలి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం నరసింగపాలెంలో గురువారం మండల వ్యవసాయాధికారి జె. భవాని వరి పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు వరి పంటకు అనుకూలంగా ఉన్నందున రైతులు అవసరాన్ని బట్టి యూరియా, పొటాష్ ఎరువులను వినియోగించాలని, ప్రస్తుతం కాంప్లెక్స్ ఎరువులు వాడవద్దని సూచించారు. వర్షాలు తగ్గిన వెంటనే మినుము సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని, రైతులు మినుము పంటను సాగు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ, ఉద్యాన సహాయకులను సంప్రదించి రైతు విశిష్ట సంఖ్య (ఫార్మర్ ఐడీ) నమోదు చేసుకోవాలని సూచించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, పంటల బీమా, పంటనష్ట పరిహారం, ధాన్యం కొనుగోలు వంటి ప్రభుత్వ పథకాలు, సేవలకు ఫార్మర్ ఐడీ కీలకమని, ధాన్యం విక్రయంలో కూడా ఇది అవసరమయ్యే అవకాశం ఉన్నందున స్వంత భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ పొందాలని భవాని సూచించారు. కార్యక్రమంలో నరసింగపాలెం ఉద్యాన సహాయకురాలు పి. అరుణకుమారి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు పొన్నం వెంకట రామచంద్రరావు పాల్గొన్నారు.

# శంఖవరం మెయిన్ రోడ్డు అభివృద్ధికి రూ.1.50 కోట్లు మంజూరు

## సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే సత్యప్రభ రాజా కృతజ్ఞతలు

ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం మెయిన్ రోడ్డు అభివృద్ధి పనులకు డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (ఐఎంఎఫ్) నిధుల నుంచి రూ.1.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టర్‌కు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా కృతజ్ఞతలు తెలిపారు. శంఖవరం మెయిన్ రోడ్డు అభివృద్ధికి రూ.1.50 కోట్ల నిధులు మంజూరు కావడం



పట్ల ఎమ్మెల్యే సత్యప్రభ రాజా హర్షం వ్యక్తం చేశారు. రహదారి అభివృద్ధి పూర్తయితే శంఖవరం ప్రాంత ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందడంతో పాటు, వాహనదారులకు ప్రయాణ ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. అలాగే మెరుగైన రహదారి సౌకర్యం వల్ల శంఖవరం ప్రాంతంలో రవాణా వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు, స్థానికంగా ఆర్థిక, ప్రాంతీయ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రత్తి పాడు నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలు శుక్రవారం కూడా కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు. పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల్లో కాలువలు,ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహం పెరుగుతున్నందున ఆకస్మిక వరదలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏలూరు, జంగారెడ్డిగూడెంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 9515225125, 9885519299 నంబర్లను సంప్రదించవచ్చని ఎంపీ వెల్లడించారు.

# వైభవంగా తిరుక్కళ్యానోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీ అష్టభుజలక్ష్మీనారాయణస్వామి దేవస్థానం లో స్వామి వారి పవిత్రోత్సవములు వైభవముగా జరుగుతున్నాయి దీనిలో భాగంగా ఐదవ రోజు ఉదయకాలంలో ఆలయ అర్చకులు శ్రీమాన్ కరి పవన్ స్వామి శ్రీస్వామి వారికి ఆగమోక్తంగా పూజలు నిర్వహించి మూలవరుల తిరుమంజనం చేసి .స్వామి వారికి తిరుక్కళ్యానోత్సవం వైభవంగా నిర్వహించారు .భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ మరియు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను ధర్మకర్తల



మండలిసభ్యులు,పవిత్రోత్సవకమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# సొంత డబ్బా కొట్టుకోడానికి ప్రజల సొమ్ములా!

- ప్రతిపాదన విరమించు కోవాలి
- వైసీపీ నేత జోగాధ డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

సొంత డబ్బా కొట్టుకో డానికి ప్రజల సొమ్ములా!సమంజసం కాదని వైసీపీ నేత జోగాధ ఉమామహేశ్వర్ రావు ఒక ప్రకటనలో విమర్శించారు. చేయనిది చేస్తున్నాం.. చేయలేనిది చేస్తాం అంటూ చంద్రబాబు పవన్ లోకేష్ చెప్పింది ప్రజలు నమ్మడం లేదని కాబోలు... ప్రభుత్వ పదకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడం కోసం అని సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్స ర్స్ కు వారి పోస్టు రిచ్ ఆదారంగా నాలుగు కేటగిరీ లుగా విభజించి నెలకు 2500 నుండి 15 వేలు వరకు ఇస్తామంటూ కేబినేట్ ఆమోదం కూడా చేసారు. అసలు మహిళలకు ఇస్తానన్న నెలకు 1500 ఆడబిడ్డ నిది ఇంతవరకు లేదు.. ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టు గా ఉద్యోగాలు ఇవ్వలేదు.

కనీసం ఇస్తానన్న నెలకు 3000 నిరుద్యోగ భృతి లేదు.. అదే విధంగా రాష్ట్రంలో ఎక్కడా కొత్తగా ప్రభుత్వ కట్టడాలు కట్టలేదు.. కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చి 27 నెలలో ఏమి చేసారని ఈ పాలసీ తీసుకొచ్చారు..? అంటే మీ మాటలను ప్రజలు నమ్మడం లేదని ఇప్పుడు సరికొత్తగా ప్రజలతోనే అబద్దాలు చెప్పించాలనే కదా సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్స ర్స్ పాలసీ ని తీసుకొచ్చారు..?ఇదీ కూడా డైవర్షన్ రాజకీయంలోని బాగమే..! -అని జోగాధ విమర్శించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

-ఎమ్మెల్యే చింతమనేని



దెందులూరు.

దెందులూరు.నియోజకవర్గంలోని గ్రామాల్లో పారిశుధ్యం, డ్రైనేజీ,చెత్త సేకరణ,వీధి దీపాలు,తాగునీటి వంటి కనీస మౌలిక వసతుల నిర్వహణలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించి మెరుగైన, పారదర్శక పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మురుగు కాల్వల పూడికతీత, రోజువారీ చెత్త సేకరణ,బ్లీచింగ్,ఫాగింగ్ పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వీధి దీపాలు, తాగునీటి సమస్యలు రోజుల తరబడి పెండింగ్‌లో ఉంచితే సంబంధిత అధికారులపై శాఖాపర మైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రా మాల్లో సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు బాధ్యతగా పనిచేయాలని చింతమనేని ప్రభాకర్ సూచించారు.

# పాలకొల్లు సర్కిల్ పరిధిలో 100% మద్యం దుకాణాల లైసెన్సుల పునరుద్ధరణ

## సీఐ రామ శేషయ్య వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న మొత్తం 21 మద్యం దుకాణాలకు గాను 21 లైసెన్సుల పునరుద్ధరణ (రెన్యువల్ ) ప్రక్రియ పూర్తయినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ మద్ది రామ శేషయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం నిర్వహించిన లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియలో పాలకొల్లు



ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఓపెన్ కేటగిరీ 19 షాపులకుగాను19మంది,గీత కులాలకు చెందిన 2 షాపులకు గాను ఇద్దరు (02) లైసెన్సీలు తమ తమ లైసెన్సులను పునరుద్ధరించుకున్నట్లు (రెన్యువల్ )ఆయన వెల్లడించారు. పాలకొల్లు రూరల్ మండలం (4),పాలకొల్లు టౌన్ (7),ఆచంట మండలం (5),పోడూరు మండలం (5) మొత్తం 21/21 షాపుల రెన్యువల్ పూర్తయ్యిందని రామ శేషయ్యా తెలిపినారు.

# ఆక్వా రైతు సమస్యల పరిష్కారం కోసం పలు తీర్మానాలు ఆమోదం

## రాష్ట్ర సంఘ అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఆక్వా రైతులుఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ శ్రి తర్వాత మ్పు అసోసియేషన్ తో కలిసి పలు తీర్మానాలు చేసినట్లు ఏపీ రాష్ట్ర ఆక్వా రైతు సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హేచరీస్ నాణ్యమైన సీడ్ ని సరఫరా చేసే విధంగాను, లక్ష సీడ్ కి 20 శాతంసీడ్ అదనంగా ఇచ్చే విధంగాను, ప్రతి రైతు సీడ్ టెస్ట్ చేయించి పట్టుకెళ్లే విధంగాను, రొయ్యల వ్యాధుల దృష్ట్యా ఏప్రిల్ 15 నుంచి మే 30 వరకు 45 రోజులు పాటు చెరువులను ఆరకట్టే విధంగా తీర్మానించినట్లు గాంధీ భగవాన్ రాజు వెల్లడించారు. ఈ సమావేశంలో డి సుబ్బరాజు, సిహెచ్‌ఎస్ సూర్యరావు, వివిఎన్ వర్మ, ఎస్ సూర్యనారాయణ, ఎన్ కళ్యాణ్, డాక్టర్ పివి నాగేశ్వరరావు, పి రాజశేకర్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# రెండు రోజులుగా భారీ వర్షాలు

## రైతాంగం మోములో హర్షం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

బంగాళాఖాతంలో అల్ప పీడనం ప్రభావంతో గత రెండు రోజులుగా పగలు రాత్రి కూడా భారీ వర్షాలు కురిసాయి. ఎల్ నినో ప్రభావంతో సరైన వర్షాలు లేకపోవడంతో ప్రజలు ఎండ వేడిమి కి తట్టుకోలేక విలవల్లాడిపోయారు. వినాయక చవితి అనంతరం వర్షాలు బాగా పడడంతో వాతావరణం బాగా



చల్లబడింది. పంట భూములు నేర్రలు తీసేస్తాయికి వచ్చిన తరుణంలో వర్షాలు పడడంతో రైతుల్లో కూడా ఆనందం వ్యక్తం అవుతుంది. ఈ వర్షాలు వ్యవసాయానికి బాగా ఉపయోగపడతాయని పలువురు రైతులు అంటున్నారు. కాగా రెండు రోజులుగా ఈ ఏక దాటిగా వర్షాలు కురియడంతో కాలువలు పొంగిపొర్లు పోతున్నాయి. పాఠశాలలు కూడా గురువారం నాడు సెలవులు ప్రకటించారు. ఈ భారీ వర్షాల వల్ల కొన్నిచోట్ల పల్లపు ప్రాంతాలు జలమయ్యేమయ్యాయి. దీంతో రాకపోకలకు ఇబ్బంది పడ్డారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు రోజువారి పనులకు వెళ్లే అవకాశం లేకపోవడంతో ఇళ్ల వద్దకే పరిమితం అయిపోవాల్సి వచ్చింది. అధికారులు కూడా భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా అప్రమత్తమయ్యారు. ఆర్డిఓ దాసిరాజు నక్కల కాల్వలు పరిశీలించి అధికారులను అప్రమత్తం చేశారు. కాగా భారీ వర్షాలకు ఎవరైనా సమస్యలు ఎదుర్కొన కుండా కంట్రోల్ రూమ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు వాగులు దాటకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కె.వైట్రీ సెల్వి

ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా.

ఏలూరు, జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో ప్రజలు వాగులను దాటకుండా ముందస్తు జాగ్రత్తగా బారికేడ్ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో వరద ముందస్తు జాగ్రత్త చర్యలపై అధికారులతో గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వరదల సమయంలో వాగులు, తమ్మిలేరు, బుడమేరు వంటి ఏర్లు పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో ఆకస్మిక వరద ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు వాగులు, కాజ్ వే లు దాటకుండా అప్రమత్తం చేసేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండలాల పరిధిలో తహసీల్దార్లు వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వరదల కారణంగా ముంపునకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో పట్టణాలు, గ్రామాలలోని కాలువలు, డ్రైన్లలో నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెట్లు కూలిన ప్రదేశాలలో రవాణా వ్యవస్థకు ఎటువంటి ఆటంకం కలగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కూలిన విద్యుత్ స్తంభాలను యుద్ధప్రాతిపదికన ఏర్పాటుచేసి



విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా జీవనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల కారణంగా కాలువలు, చెరువులో నీటి సామర్థ్యం గరిష్ట స్థాయికి చేరిన చోట్ల పరిసర ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వరద పరిస్థితి సాధారణ స్థితి కి వచ్చే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తతో ఉండాలన్నారు. మండల, డివిజన్ కేంద్రాలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేసి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని, కంట్రోల్ రూమ్ లకు వచ్చే ప్రజల సమస్యలను సంబంధిత శాఖల అధికారులకు తెలియజేసి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. వరద సమయంలో ఎవరూ నదులు, కాల్వలు, జలాశయాలలోనికి వెళ్లకుండా చూసేలా ఆయా ప్రదేశాలలో సిబ్బందిని నియమించాలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తుఫాన్ పరిస్థితి, సహాయక చర్యలపై వర్చువల్లో అధికారులతో సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

తుఫాను సహాయక కార్యక్రమాల్లో ప్రభుత్వ ప్రతిష్ట ఇనుమడింపచేసేలా అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అధికారులను వర్చువల్ విధానంలో సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తుఫాను కారణంగా నూజివీడు నగరం, నూజివీడు నియోజకవర్గంలో, జిల్లాలో భారీ వర్షాల కారణంగా ముంపు



ప్రమాదం ఉన్న ప్రతీ ప్రాంతంలోని ప్రజలను, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి అవసరం మేరకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.తుఫాన్ ప్రభావం అధికంగా ఉండే గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎక్కడా ఎటువంటి ఆస్తి, పంట నష్టాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.సహాయక చర్యల్లో ఎటువంటి లోపాలు లేకుండా ప్రభుత్వ ప్రతిష్టను పెంచే విధంగా పనిచేయాలని, నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తుఫాను అనంతరం పంట నష్టం అంచనాలనురూపొందించాలి వరద నీటిలో మునిగిన పంటను కాపాడుకునే చర్యలపై రైతులకు అవగాహన కల్పించాల వాగులు, డ్రైన్లలో చెత్తను వెంటనే తొలగించి వరద నీరు నిలిచిపోకుండా చూడాలి పెనుగాలులకు కూలిన చెట్లను వెంటనే తొలగించాలి తెగిన విద్యుత్ వైర్లతో ప్రమాదాలు జరగకుండా చూడాలి, కూలిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలి అధికార యంత్రాంగం అంతా సమిష్టిగా పనిచేసి తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# వరద ముంపు ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు

## మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

వాయుగుండం ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాల మేరకు నూజివీడు నియోజకవర్గంలో అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు. ఆగిరిపల్లి మండలంలో బుధవారం, గురువారం కలిపి సుమారు 86 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ తెలిపారు. నూజివీడు పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ, పెద్దచెరువు ప్రాంతాల్లో రహదారులపై చేరిన వర్షపు నీటిని మళ్లించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామంలోని కోనేరు కట్ట లోతట్టు ప్రాంతంలో వరద నీటితో రహదారిపై ఏర్పడిన ఆటంకాలను యంత్రాల సహాయంతో తొలగించారు. చిన్న ఆగిరిపల్లిలో కుంపిని వాగు పొంగడంతో అధికారులు పరిస్థితిని పర్యవేక్షించారు. అడవినెక్కలంలోని ఎన్నారై పెట్రోల్ బంక్ వద్ద చెరువు నుంచి అధికంగా వచ్చిన నీటితో డ్రైనేజీలు పొంగిపొర్లడంతో నీటిని మళ్లించారు. నూగొండపల్లి-ఆగిరిపల్లి మధ్య కుంపిని వాగు ఉద్ధృతంగా ప్రవహించి రహదారిపైకి నీరు చేరడంతో ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. ఆగిరిపల్లి-నూగొండపల్లి మార్గంలో వాగు ఉద్ధృతంగా



ప్రవహిస్తుండటంతో రాజవరం, పిన్నమరెడ్డిపల్లి, రాజవరం గొల్లగూడెం గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాగులను దాటే ప్రయత్నాలు చేయకుండా అధికారులు ట్రాక్టర్లను అడ్డంగా ఉంచి భద్రతా చర్యలు చేపట్టారు. తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్, ఎంపీడీవో అబ్దుల్ సలాం, ఎస్ఐ నాగరాజు, గ్రామీణ సీఐ నాగేంద్ర కుమార్ గ్రామ సచివాలయ సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ సిబ్బంది ఎప్పటికప్పుడు వరద పరిస్థితి పర్యవేక్షిస్తూ సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తా

పౌరసరఫరాల అధికారి ఈపూరి విలియం బాబు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల ప్రత్యేక అధికారిగా జిల్లా పౌరసరఫరాల అధికారి ఈపూరి విలియం బాబు గురువారం ఉదయం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేస్తానన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా ప్రత్యేక దృష్టి సారించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు.

# భారీ వర్షాలతో నిండుతున్న సుబ్బారెడ్డి సాగర్

## సాగునీటిపై రైతుల్లో చిగురించిన ఆశలు

ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

మండలంలోని మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు సుబ్బారెడ్డి సాగర్‌కు భారీ వర్షాలతో జలకళ సంతరించుకుంది. కొంతకాలంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులతో సాగునీటి లభ్యతపై ఆందోళన చెందుతున్న రైతులకు తాజా వర్షాలు ఊరటనిస్తున్నాయి.ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో సాగునీటి అవసరాలకు నీటిని వినియోగించరాదంటూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా కురుస్తున్న భారీ వర్షాలతో సుబ్బారెడ్డి సాగర్‌లోకి పెద్ద ఎత్తున వరదనీరు చేరుతోంది. దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం గణనీయంగా పెరిగి జలకళ సంతరించుకుంది.సాగర్‌కు భారీగా నీరు చేరుతుండటంతో పరిసర ప్రాంతాల రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఇదే విధంగా వర్షాలు కొనసాగితే ప్రాజెక్టులో నీటి నిల్వలు మరింత



పెరిగి, రానున్న రోజుల్లో పంటల సాగుకు నీటి లభ్యత మెరుగుపడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో సుబ్బారెడ్డి సాగర్‌లో నీటి నిల్వలు పెరుగుతుండటం రైతులకు కొంత ఊరటనిచ్చే పరిణామంగా మారింది.

# కాజులూరు మాజీ ఎంపీపీ బొడ్డు విష్ణుమూర్తి మృతి

## పలువురు ప్రముఖులు సంతాపం.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.

కాజులూరు మాజీ ఎంపీపీ బొడ్డు విష్ణుమూర్తి (86) కాజులూరు మండలం ఆర్యావటం గ్రామంలో ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. కాజులూరు మండలం ఆర్యావటం గ్రామానికి చెందిన విష్ణుమూర్తి 2001లో తెలుగుదేశం పార్టీ తరపున ఉప్పుమిల్లి ఎంపీటీసీగా పోటిచేసి గెలుపోంది కాజులూరు మండల పరిషత్ అధ్యక్షునిగా ఐదు సంవత్సరాల పాటు పనిచేశారు. ఈయన నాటినుండి తుదిశ్వాస విడిచేవరకూ పార్టీ పట్ల నిబద్ధత



బాధ్యతతో పనిచేసి తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేశారు.రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శిగా పనిచేసిన విష్ణుమూర్తి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దగ్గర మంచి గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి. దివంగత లోక్ సభ స్పీకర్ జి ఎం సీ బాలయోగి, మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు కి అత్యంత సహితునిగా ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మృతుడు విష్ణుమూర్తి భార్య గత నాలుగు సంవత్సరాల క్రిత్రం మృతిచెందగా అయపనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈయన మృతికి పలువురు ప్రముఖులు పార్టీలకు అతీతంగా సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పేదలకు అండగా సీఎం సహాయనిధి

- కొత్తపేట నియోజకవర్గంలో 125 మందికి రూ.62.44 లక్షల చెక్కుల పంపిణీ.
- ఇప్పటివరకు 40 దఫాల్లో 1,958 మందికి రూ.12.43 కోట్ల సహాయం అందిందన్న ఎమ్మెల్యే బండారు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

పేద ప్రజలకు వైద్య ఖర్చుల భారం తగ్గించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కీలకంగా నిలుస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురువారం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా



సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఆసుపత్రి బిల్లుల ఆధారంగా అర్హులైన పేద కుటుంబాలకు అవసరమైన మేరకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొత్తపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు 40 దఫాల్లో 1,958 మందికి రూ.12,43, 63,630 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు కూడా త్వరలోనే మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతకు ముందు వైసీపీ ప్రభుత్వంలో సీఎం సహాయనిధి పేదలకు సులభంగా అందుబాటులో ఉండేదికాదని, ప్రస్తుతం అర్హులైన ప్రతి కుటుంబానికి సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన వ్యాఖ్యానించారు. నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విడతలో మొత్తం 125 మందికి రూ.62,44,112 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. వాటిలో 123 రీయింబర్స్‌మెంట్ చెక్కులు, 2 ఎల్‌వోసీలు (ఎల్ఓసిలు) ఉన్నాయి. మండలాల వారీగా ఆత్రేయపురంలో 25 మందికి రూ.9,99,982, రావులపాలెంలో 40 మందికి రూ.21,37,358, కొత్తపేటలో 37 మందికి రూ.16,62,025, ఆలమూరులో 23 మందికి రూ.14,44,747, మొత్తం 125 మంది రూ.62,44,112.

# ఏలూరు జిల్లాలో విస్తారంగా వర్షాలు.

-అత్యధిక వర్షపాతం పెదపాడులో నమోదు.

ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు.

ఏలూరు జిల్లాలో గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పలు మండలాల్లో వర్షాలు కురిశాయి. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లావ్యాప్తంగా నమోదైన వర్షపాతం 556.8 మిల్లీమీటర్లుగా నమోదైంది.జిల్లాలో పెదపాడు మండలంలో అత్యధికంగా 45.6 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత ముదినేపల్లి 41.0 మి.మీ., నూజివీడు 36.8 మి.మీ., ముసునూరు 36.4 మి.మీ. వర్షపాతం నమోదైంది.11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వర్ష తీవ్రత ఎక్కువగా కనిపించింది. ఈ రెండు గంటల వ్యవధిలో జిల్లావ్యాప్తంగా 198.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఈ సమయంలో ముసునూరు మండలంలో 22.4 మి.మీ., నూజివీడులో 18.6 మి.మీ., పెదపాడులో 17.6 మి.మీ. వర్షం కురిసింది. మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల మధ్య కూడా పలు ప్రాంతాల్లో వర్షాలు కొనసాగాయి. ముదినేపల్లిలో 18.8 మి.మీ., పెదపాడులో 18.6 మి.మీ., మండవల్లిలో 18.4 మి.మీ. వర్షపాతం నమోదైంది.మొత్తంగా ఏలూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి. దీంతో వాతావరణం చల్లబడింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ముసునూరులోని గోర్మే పాప్‌కార్నికాకు అవార్డ్




ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు నియోజకవర్గ పరిధిలోని ముసునూరులో కార్యకలాపాలు నిర్వహిస్తున్న గోర్మే పాప్‌కార్నికా సంస్థకు ప్రతిష్టాత్మకమైన హిందూ బిజినెస్‌లైన్ ' శీట 2025' అవార్డు లభించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడం విశే షం. రైతులతో ప్రత్యేకమైన కాంట్రాక్ట్ ఫార్మింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసి విజయవంతంగా అమలు చేస్తున్న గోర్మే పాప్‌కార్నికా, వ్యవసాయ రంగంలో వినూత్నమైన వ్యాపార నమూనాను రూపొందించింది. ఈ వ్యవస్థ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, నిపుణులైన వ్యవసాయ మార్గదర్శకత్వం, పంటకు హామీతో కూడిన కొనుగోలు, అలాగే సమయానికి చెల్లింపులను సంస్థ అందిస్తోంది.రైతులకు మార్కెట్ భరోసా కల్పిస్తూ, వాణిజ్యపరంగా కూడా సంస్థ గణనీయమైన విజయాన్ని సాధించింది. భారతదేశ దేశీయ పాప్‌కార్న్ డిమాండ్‌లో సగానికి పైగా అవసరాలను గోర్మే పాప్‌కార్నికా తీర్చడం సంస్థ స్థాయిని తెలియజేస్తోంది.ముసునూరు నుంచి ప్రారంభమైన ఈ సంస్థ రైతులు, వ్యవసాయం, పరిశ్రమలను అనుసంధానిస్తూ రూపొందించిన వినూత్న మోడల్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం నూజివీడు నియోజకవర్గానికే గర్వకారణంగా నిలిచింది.రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్స్, సాంకేతిక మార్గదర్శకత్వం, హామీతో కూడిన కొనుగోలు, సమయానుకూల చెల్లింపులు అందిస్తూ అభివృద్ధి చేసిన గోర్మే పాప్‌కార్నికా మోడల్‌కు లభించిన ఈ ప్రతిష్టాత్మక పురస్కారం సంస్థ భవిష్యత్ ప్రస్థానానికి మరింత ప్రోత్సాహాన్ని అందించనుంది.

# చిన్నపిల్లల వైద్యులు రాఘవయ్య మృతి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు కు చెందిన ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బొప్పన వీర రాఘవయ్య (82) గురువారం గుండె, ఊపిరితిత్తుల వ్యాధుల కారణంగా మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు కలరు. పేద ప్రజల చిన్న పిల్లల వైద్యులుగా ఆయన పేరు ప్రఖ్యాతలు పొందారు. పిల్లలకు 2 రూపాయలకే ఇంజక్షన్ చేసి పేద ప్రజల మనలను పొందారు. గత 46 ఏళ్లుగా పేద ప్రజల పిల్లల వైద్యులుగా పేరుగాంచిన డాక్టర్ బి వి రాఘవయ్య మృతితో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. డాక్టర్ బి వి రాఘ వయ్య మృతికి పలువురు ప్రముఖులు, పట్టణ ప్రజలు సంతాపం తెలిపారు.

# జర్నలిస్టులకూ గౌరవ వేతనం ఇవ్వాలి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

సోషల్ మీడియా ఇన్ఫ్లెన్సర్లకు రూ. 2500 నుంచి రూ.15000 వరకు ప్రభుత్వ సొమ్మును ధారాధాత్తం చేస్తున్న విధంగానే దశాబ్దాల కాలంగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యన వారధిగా ఉంటూ ప్రజాసేవలో నిత్యం పరితపిస్తున్న పాత్రికేయులుకు కూడా గౌరవ వేతనం ఇవ్వాలని పలువురు సీనియర్ జర్నలిస్టులు కోరుతున్నారు. ఐదు సంవత్సరాలుగా సేవలందిస్తున్న జర్నలిస్టులకు నెలకు రూ. 5000/-, 10 సంవత్సరాలుగా సేవలందిస్తున్న జర్నలిస్టులకు నెలకు రు.10000/-, పది సంవత్సరాలు పైబడి 20 సంవత్సరముల వరకు పైబడిన వారికి నెలకు రూ. 25 వేలు చొప్పున, అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లో విశ్రాంత జర్నలిస్టులకు ఇస్తున్న విధంగా ఏపీలో కూడా జర్నలిస్టులకు నెలకు రూ. 15000/- చొప్పున పింఛన్లు, డెత్ బెనిఫిట్ లు అందజేయాలని కోరుతున్నారు. దశాబ్దాలు తరబడి సేవలందిస్తున్న పాత్రికేయులకు ముందుగా చెల్లించిన తర్వాతే ఇటీవల వచ్చిన సోషల్ మీడియాకు ఇవ్వడం న్యాయసమతంగా ఉంటుందని పలువురు సీనియర్ జర్నలిస్టులు వ్యాఖ్యానిస్తున్నారు. కావున సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రులు నారా లోకేష్ ఈ దిశగా చర్యలు తీసుకోవాలని పాత్రికేయులు పలువురు కోరుతున్నారు.

# తుఫాన్ ప్రభావంతో ఒమ్మంగి-శరభవరం రహదారి మూసివేత

ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు



తుఫాన్ ప్రభావంతో ప్రత్తిపాడు మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఒమ్మంగి-శరభవరం ప్రధాన రహదారిని అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. రహదారిపై వర్షపు నీరు చేరి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉండటంతో ముందస్తు చర్యల్లో భాగంగా రాకపోకలను నిలిపివేసినట్లు ఎస్సై ఎస్. లక్ష్మీకాంతం, తహశీల్దార్ ఎం. సూర్యప్రభ, ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్ బాబు తెలిపారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మూసివేసిన రహదారిపై ప్రయాణాలు చేయవద్దని అధికారులు సూచించారు. ఒమ్మంగి నుంచి శరభవరం వైపు వెళ్లే వాహనదారులు ఉత్తరకంచి, పొదురుపాక మీదుగా ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లాలని సూచించారు. అలాగే శరభవరం, పోతులూరు, చింతలూరు తదితర గ్రామాల ప్రజలు కొడవలి మీదుగా రాకపోకలు సాగించాలని తెలిపారు.రహదారిపై పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను మాత్రమే వినియోగించాలని అధికారులు కోరారు.

# ఉపాధ్యాయులపై వైసిపి నాయకులు దాడులు చేయడం దుర్మార్గం..

**మాసూలు చంద్రమోహన్ తెలుగు యువత మాజీ కార్యదర్శి**



ప్రజా భూమి శింగనమల

గురువులను దైవంగా కొలిచే సమాజం మనదని, అలాంటి ఉపాధ్యాయులపై వైసీపీ కార్యకర్తలు దాడులకు పాల్పడటం దుర్మార్గమని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు,గురువులపై గొడవలకు దిగడం, దాడులు చేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ నిబంధన మేరకు ఉపాధ్యాయ పోస్టులు వచ్చాయని చెప్పుకోవడానికి శాప్ కార్యాలయానికి వెళ్లిన ఉపాధ్యాయులపై దాడి చేయడం బూతులు తిట్టడం వైసిపి నాయకులకు తగదన్నారు,వైసీపీ అధినేత జగన్ ప్రోత్సాహంతోనే కొందరు కార్యకర్తలు ఉపాధ్యాయులపై దాడులకు,పాల్పడుతున్నారని ఆరోపించారు. ముందు మా నాయకుడు మంత్రి లోకేష్ విసిరిన సవాల్ ను స్వీకరించి జగన్ రెడ్డి 2025 మెగా డీఎస్సీలో గ్రూప్-1 పోస్టులపై చర్చకు రావాలని సవాల్,విసిరారు, ఉపాధ్యాయులపై దాడులకు తెగబడితే ప్రభుత్వం సహించబోదని స్పష్టం చేశారు. 2025 మెగా డీఎస్సీలో టీచర్ అభ్యర్థులు రేయింబవళ్లు కష్టపడి తమ లక్ష్యాన్ని సాధించారన్నారు. కష్టపడి ఉద్యోగాలు సాధించిన టీచర్ అభ్యర్థుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులను భర్తీ చేసిందన్నారు ఒక్క నోటిఫికేషన్ కూడా నిర్వహించలేని దద్దమ్మ పార్టీ వైసీపీ పార్టీ అని మాసూలు చంద్రమోహన్ అన్నారు

# ఆలయ నిర్మాణానికి భూమి పూజ

## -పాల్గొన్న ఎమ్మెల్యే పిఏలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని నందమూరి నగర్ లో లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయం నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీలు మాట్లాడుతూ, గ్రామస్తులు గ్రామంలో ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను కోరగా ఎమ్మెల్యే టిటిడి అధికారులతో మాట్లాడి రూ.30 లక్షలు నిధులను మంజూరు చేయించారని తెలిపారు. ఈ నిధులతో ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయించి విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ రాము, వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణాచల్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు శంకర్, నాయకులు బాబిరెడ్డి, నారాయణప్ప, ఉమశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ యూ డిగ్రీ కళాశాల నూతన కమిటీని ఏర్పాటు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో సప్తగిరి కళాశాలలో గురువారం పిడిఎస్ యూ విద్యార్థి సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. విద్యార్థి సంఘం నాయకులు డిగ్రీ విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, 17 మంది విద్యార్థులతో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిగ్రీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్‌ను విడుదల చేయాలని ప్రభుత్వ డిమాండ్ చేశారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ కౌన్సిలింగ్ నిర్వహించి దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి డిగ్రీ కళాశాలలో సీట్లు కేటాయించాలని కోరారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న అన్ని రకాల సమస్యలను పరిష్కారం చేయాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నాగేంద్ర, మహేష్, అనుదీప్, నంజుండేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ లబ్ధిదారులు ఈ కేవైసీ తప్పనిసరి

## మండల వ్యవసాయ అధికారి ఎన్ అన్వేష్ కుమార్



ప్రజా భూమి శింగనమల

మండలం లోని పీఎం కిసాన్ లబ్ధి పొందుతున్న రైతులు అందరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి. అదే విధంగా ( ఏపీ ఎఫ్ ఆర్ )ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్ తప్పనిసరిగా కలిగి ఉండాలి. వచ్చే నెలలో 24 వ విడత పీఎం కిసాన్ జమ అవుతుంది కావున అంత లోపు రైతులు అందరూ కామన్ సర్వీస్ సెంటర్స్ మరియు మీసేవ కేంద్రాలలో లో పిఎం కిసాన్ ఈ కేవైసీ చేయించుకోవాలి ఏపీ ఎఫ్ ఆర్ చేసుకోని రైతులు మీ గ్రామ రైతు సేవా కేంద్ర వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి ఏపీ ఎఫ్ ఆర్ చేయించుకోవాలి

# 13వ యాన్యువల్ ఫోరం--2026 పాల్గొనేందుకు ఢిల్లీ పర్యటనకు విచ్చేసిన మంత్రి నారా లోకేష్



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని తాజ్ మహల్ హోటల్‌లో నిర్వహిస్తున్న 13వ యాన్యువల్ ఫోరం-2026లో పాల్గొనేందుకు గురువారం ఢిల్లీ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కి సహచర ఎంపీలతో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కలిసి స్వాగతం పలికారు. పబ్లిక్ అఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా భారతదేశంలో పబ్లిక్ అఫైర్స్, కార్పొరేట్ అఫైర్స్ ప్రభుత్వ విధానాలపై, పనిచేసే ఒక ప్రముఖ ప్రొఫెషనల్ గురించి ప్రధాన వివరాలు స్థాపన, ఉద్దేశం ఇది 2008లో స్థాపించబడింది. ప్రభుత్వం, పరిశ్రమలు, మీడియా మధ్య నీతివంతమైన, పారదర్శకమైన చర్చలను ప్రోత్సహించడం. భారతీయ, అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలకు చెందిన పబ్లిక్ అఫైర్స్ నిపుణులు, విధానకర్తలు లీడర్లు ఇందులో సభ్యులుగా ఉంటారు. ప్రధాన కార్యక్రమాలు ఇది నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్రమం. ఇందులో కేంద్ర మంత్రులు, సీనియర్ అధికారులు, కంపెనీల సీఈఓలు పాల్గొని దేశ ఆర్థిక అభివృద్ధి, నియమావళి, విధాన రూపకల్పనపై నిపుణులు, ప్రభుత్వ ప్రతినిధులతో నిరంతరం నిర్వహించే రౌండ్బుల్ సమావేశాలు, ప్రధాన లక్ష్యాలు సుపరిపాలన, విధానాలను ప్రోత్సహించడం.

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు

- జిల్లాలో 70 మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటర్ల ఉచిత పంపిణీ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..
- దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది..
- ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి..






ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరంలోని బళ్లారి రోడ్‌లో ఉన్న ఎం.వై.ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం విభిన్న ప్రతిభావంతుల, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ వయోవృద్ధుల సహాయ సంస్థ, అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో మూడు చక్రాల స్కూటర్ల ఉచిత పంపిణీని ఘనంగా నిర్వహించగా.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి, ఏపి దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు వసంత్ కుమార్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సహాయ కార్యదర్శి రాజేష్, సక్ష్యమ్ సేవా సంస్థ సెక్రటరీ విజయ భాస్కర్ రెడ్డి, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రా ఓ వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎడి అర్చన, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం మరియు వారి సమగ్ర అభివృద్ధి కోసం పలు సేవలు, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించబడుతున్నాయన్నారు. గత కొన్ని నెలలుగా జిల్లాలో దివ్యాంగులకు సంబంధించి దివ్యాంగ శక్తి, పింఛన్ల పంపిణీ, వైద్య సహాయం, ఇతర ఆర్థిక లబ్ధి వంటి పలు కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టామన్నారు. జిల్లాలో 70 మంది దివ్యాంగులకు (ఒక్కక్క మోటారు వాహనం విలువ 1,20,000 రూపాయలు) మూడు చక్రాల స్కూటర్ల ఉచిత పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పెన్షన్ పొందుతున్న దివ్యాంగులలో ఇప్పటివరకు దాదాపు 70 శాతం మందికి యుడిఐడి కార్డుల జనరేషన్, పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఏ విధమైన సంక్షేమ పథకాలు, రాయితీలు, లేదా రాబోయే రోజుల్లో లబ్ధి పొందాలన్నా యుడిఐడి కార్డ్ ప్రాథమిక ఆధారంగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్క దివ్యాంగుడికి సేవలు అందాలనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని, ప్రజాప్రతినిధులు, సంఘాలు, ఇతర స్వచ్ఛంద సంస్థలు యుడిఐడి కార్డ్ విశిష్టతపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రాబోయే రోజుల్లో దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయనున్నారని, ఆ మండలంలో ప్రభుత్వ పథకాలన్నింటినీ 100 శాతం అందరికీ పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని, జీవనోపాధి, ప్రయాణ, ఇతర సమస్యలను గుర్తించి పరిష్కరించడం, మౌలిక వసతులు, ప్రత్యేక అవసరాలను సమగ్రంగా నెరవేర్చడం వంటి పనులు చేపడతారన్నారు. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, వారి రోజువారీ ఇబ్బందులు తొలగించేందుకు రెడ్ క్రాస్, వివిధ స్వచ్ఛంద సంస్థలు, మరియు ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. సమాజంలో ఉన్న ప్రతీ దివ్యాంగుడికి సంక్షేమ ఫలాలు చేరేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణ స్వామి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం మరియు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో త్రిచక్ర మోటారు వాహనాలు, ఇతర సహాయక ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగుల పింఛన్‌ను 6,000 కు పెంపు చేయగా, డయాలసిస్ బాధితులకు 10,000, మంచానికే పరిమితమైన దివ్యాంగులకు 15,000 రూపాయల వరకు పింఛన్ ఇస్తూ ఆర్థికంగా భరోసా కల్పిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో దివ్యాంగులకు ప్రకటించిన 7 వరాలలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియతో పాటు ఆర్టీసీ పాసుల్లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యల పరిష్కారానికి కార్పొరేషన్ చైర్మన్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. 45 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు, 10వ తరగతి అర్హత నిబంధనను సడలించి సబ్సిడీ రుణాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక కళాశాలను డిగ్రీ కళాశాలగా మార్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రాయలసీమ రీజియన్‌లో అనంతపురం జిల్లా దివ్యాంగుల సంక్షేమంలో రాష్ట్రంలోనే మోడల్‌గా నిలిచేలా అన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని, అర్హులైన దివ్యాంగులందరికీ కార్పొరేషన్ ద్వారా సంపూర్ణ న్యాయం చేస్తామన్నారు. అనంతరం జిల్లాలో 70 మంది దివ్యాంగులకి మూడు చక్రాల స్కూటర్లను జిల్లా కలెక్టర్, ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంస్థ చైర్మన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల వివిధ సంఘాల నాయకులు ప్రభుత్వం ద్వారా తమకు అందుతున్న పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల, సహాయ సంస్థ, వసతి గృహాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమస్యలు పరిష్కారించాలి

## -మోకాళ్ళపై కూర్చొని నిరసన-మద్దతు తెలిపిన సిఐటియూ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

గ్రామ రెవెన్యూ సహాయకులు సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమం గురువారం కూడా రెవెన్యూ కార్యాలయం ఎదుట కొనసాగింది. ఇందులో భాగంగా హిందూపురంలో వీఆర్ఏలు చేస్తున్న పోరాటానికి సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి విఆర్ రాము పాల్గొని మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాలలో 20 వేల మంది రెవెన్యూ వ్యవస్థలో గ్రామ స్థాయిలో రెవిన్యూ సహాయకులుగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వీరికి కేవలం రూ.10,500 మాత్రమే వేతనం ఇస్తున్నారని, 2018 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో రూ.10,500 జీతం పెరిగిందని, అప్పటి నుండి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా జీతం పెరగలేదని వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల నుండి వీఆర్ఏల సమస్యలపై అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఎలాంటి స్పందన లేదన్నారు. దీంతో వీఆర్ఏలలో తీవ్రమైన అసంతృప్తి నెలకొందని, వీఆర్ఏలు అందరూ గ్రామీణ ప్రాంతాల్లో బడుగు, బలహీన వర్గాలకు చెందినవారని, న్యాయమైన సమస్యలు దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా రెగ్యులర్ చేసి పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నామినేలుగా పనిచేస్తున్న వారందరిని వన్ టైం సెటిల్మెంట్ గా వీఆర్ఏలుగా నియమించాలని, వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్ కల్పించాలని, వీఆర్ఏలుగా పనిచేసి మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా పని కల్పించాలని, వీఆర్ఏలు అనేక రకాలుగా రీ సర్వేలు, ఎన్నికల పనులు, భూమి శిస్తులు, కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత వాచ్ మెన్ కూడా చేస్తూ ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వీటిని కూడా పరిశీలించి పని భారం నుండి మినహాయింపు కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం హిందూపురం అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప, కార్యదర్శి నారాయణప్ప, కోశాధికారి గంగప్ప, నరసింహమూర్తి, లక్ష్మయ్య, మణి, లక్ష్మీనారాయణ, గంగాధర, సౌమ్య, లక్ష్మీ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి సందర్భంగా స్వచ్ఛ రథం ప్రత్యేక ఆఫర్

## డ్రై వేస్ట్‌కు కిలోకు అదనంగా రూ.5..

## లక్కీ_డిప్‌లో ముగ్గురికి బహుమతులు

ప్రజా భూమి నార్పల

మండల ప్రజలకు స్వచ్ఛతపై మరింత అవగాహన కల్పించడంతో పాటు పొడి చెత్త సేకరణను ప్రోత్సహించేలా విజయదశమి సందర్భంగా ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించినట్లు ఎంపీడీఓ మమతా దేవి తెలిపారు.నార్పల మండల వ్యాప్తంగా ప్రతిరోజూ ఒక గ్రామ పంచాయతీకి స్వచ్ఛ రథం వెళ్లి ప్రజల వద్ద ఉన్న పొడి చెత్తను సేకరిస్తోంది. సేకరించిన డ్రై వేస్ట్‌కు విలువను నిర్ణయించి, ఆ విలువకు సమానంగా నిత్యావసర సరుకులను ప్రజలు తీసుకెళ్లే విధానం అమల్లో ఉంది.సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 22 వరకు విజయదశమి సందర్భంగా ప్రతి కిలో డ్రై వేస్ట్‌కు అదనంగా రూ.5 విలువను పెంచి అందించనున్నట్లు ఎంపీడీఓ మమతా దేవి తెలిపారు. ఈ ఆఫర్ నార్పల మేజర్ పంచాయతీ కార్యాలయం ముందు ఉన్న గ్రీన్ షాప్‌లో కూడా వర్తిస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీలో 10 కిలోల కంటే ఎక్కువ డ్రై వేస్ట్‌ను విక్రయించిన వారిని గుర్తించి లక్కీడిప్ నిర్వహించి, ముగ్గురికి ఆకర్షణీయమైన బహుమతులను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అందించనున్నట్లు తెలిపారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని డ్రై వేస్ట్‌ను స్వచ్ఛ రథానికి అందించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని ఎంపీడీఓ మమతా దేవి కోరారు.

# నార్పలలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రారంభోత్సవం

## 25న పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం.. హాజరుకావాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపు

ప్రజా భూమి నార్పల

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ ఆదేశాల మేరకు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి సూచనల మేరకు నార్పల మండలంలో వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు.ఈ నెల 25వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నార్పల పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎల్ఐసీ నారాయణ బిల్డింగ్‌లో పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ మండల నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులు, మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ట్రెల్లిస్ స్కూల్‌ను సందర్శించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్ల మధుసూదనరావు, ఉండవల్లి గాంధీ బాబు



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరంలోని ట్రెల్లిస్ స్కూల్‌ను గురువారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్లా మధుసూదనరావు, ఉండవల్లి గాంధీ బాబులు సందర్శించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ....ఇటీవల ట్రెల్లిస్ స్కూల్‌లో ఓ చిన్నారిపై జరిగిన లైంగిక దాడి ఘటనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తీవ్రంగా పరిగణించి సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఈ ఘటనపై విచారణ నిమిత్తం పాఠశాలను నేరుగా సందర్శించి సమగ్ర తనిఖీలు చేపట్టడం జరిగింది. ఇందులో పాఠశాలలో భద్రతా ప్రమాణాలను తనిఖీ చేసిన అనంతరం కమిషన్ సభ్యులు యాజమాన్య తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణలో భాగంగా ప్రధానంగా క్రింది అంశాలను లేవనెత్తారు. సమాచారం ఇవ్వడంలో విఫలం దారుణమైన సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు ఎందుకు సమాచారం అందించలేదని పాఠశాల యాజమాన్యాన్ని కమిషన్ సభ్యులు నిలదీశారు. చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీ లోపం పాఠశాలలో పిల్లల రక్షణ కోసం ఎలాంటి “చైల్డ్ ప్రొటెక్షన్ పాలసీ” అమల్లో లేకపోవడాన్ని గుర్తించి, యాజమాన్య నిర్లక్ష్యంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భద్రతా చర్యలపై ఆదేశాలు స్కూల్‌లో సీసీ కెమెరాల మానిటరింగ్‌ను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు ‘సేఫ్ టచ్ – అన్ సేఫ్ టచ్’లపై పిల్లలకు తగిన అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పాఠశాలల్లో పిల్లల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థుల రక్షణకు అన్ని రకాల కఠిన చర్యలు తక్షణమే తీసుకోవాలని కమిషన్ సభ్యులు పాఠశాల యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ఇక్కడ ఉన్న ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారు మంచి విద్యాబోధన అందిస్తున్నారా లేదా, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉన్నాయా రన్నింగ్ వాటర్ ఉందా లేదా అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో మండల విద్యాశాఖ అధికారి వెంకటస్వామి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి సాజిదా బేగం, ఉరవకొండ సిడిపిఓ శ్రీదేవి పాల్గొన్నారు.



# పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను ప్రోత్సాహించాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా అన్ని శాఖల వారు ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 72వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులు అందజేసేలా చూడాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి పార్కులలో అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెం ట్ పాలసీలో పెట్టుబడి రాయితీ కింద 11 యూనిట్లకుగాను 77 లక్షల 77 వేల 807 రూపాయలు సబ్సిడీ మంజూరుకు, వడ్డీ రాయితీ కింద నాలుగు యూనిట్లకు 2 లక్షల 58 వేల 584 రూపాయలు మరియు విద్యుత్ శక్తి రాయితీ కింద 6 యూనిట్లకు 2 లక్షల 31 వేల 226 రూపాయల ఆమోదం తెలిపారు. ఈఓడిబి కింద వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం ఏప్రిల్ నుండి 47 దరఖాస్తులు అందగా, సింగల్ డెస్క్ విధానం ద్వారా 24 పరిశ్రమల కు అనుమతులు మంజూరు చేయగా, 1 దరఖాస్తులు తిరస్కరించగా, పెండింగ్ లో వున్న కాలుష్య నియంత్రణ మండలి మరియు ఎపిఐఐసి, గ్రౌండ్ వాటర్, అహుడా పరిధిలోని 22 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రెన్యూర్ కింద ఈనెల 29వ తేదీన నగరంలోని అలెగ్జాండర్ హోటల్ లో వర్క్ షాప్ నిర్వహించాలని, ఈ వర్క్ షాప్ లో డిఆర్డిఏ, మెప్మా, ఏపీఐఐసి, ఎల్డిఎం, డిస్టిక్ హార్టికల్చర్ ఆఫీసర్, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్, డిసిఐఎఫ్, ఏపీపీసీబీ, తదితర శాఖల అధికారులు పాల్గొనాలన్నారు. లబ్ధిదారులకు ఆర్థిక సాయం చేయాలని ఎల్డిఎంను ఆదేశించారు. జిల్లాలోని సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఉత్పాదకతను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాంప్ కార్యక్రమములో భాగంగా నిర్వహించాల్సిన ఉద్యమ్, ఈఎసిపి, విడిపి, జెడ్ తదితర కార్యక్రమాలను సమీక్షించారు.

# పెన్నా పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమి, సిద్ధవటం: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెన్నా నదిలో నీటి ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు సూచించారు.



గురువారం సిద్ధవటం పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సూచనల మేరకు ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. జ్యోతి, వంతాటిపల్లె, గాండ్లపాలెం, ఆకుల వీధి తదితర నది పరివాహక ప్రాంతాల ప్రజలు పెన్నా వైపు వెళ్లవద్దని సూచించారు. చేపల వేటకు వెళ్లే జాలర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ నదిలోకి వెళ్లరాదని, గొర్రెలు, మేకలు, బర్రెలను మేపే కాపరులు కూడా నది సమీపంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. హై లెవల్ వంతెన సమీపానికి వెళ్లి సెల్ఫీలు తీసుకోవడం, ప్రమాదకర ప్రాంతాల్లో సంచరించడం చేయవద్దన్నారు. నది వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు పల్లె ప్రాంతాల్లో చాటింపు వేయిస్తున్నట్లు తెలిపారు. వర్షాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ వెంకటేశ్వర్లు కోరారు. కార్యక్రమంలో సిద్ధవటం ఎస్సై హారిక, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భూమిరెడ్డి ఈశ్వరమ్మ మరణించిన నేత్రదానంతో ఆమె కళ్ళు సజీవం

ప్రజాభూమి,పులివెందుల



మరణానంతరం కూడా మరొకరికి వెలుగు పంచాలనే మహోన్నత సంకల్పంతో పులివెందుల పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీకి చెందిన భూమిరెడ్డి ఈశ్వరమ్మ (90 సంవత్సరాలు) కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచారు. బుధవారం రాత్రి ఆమె వయోభారంతో మరణించగా, కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేయాలని నిర్ణయించి మానవతా విలువలను చాటారు. మృతురాలి కుమారుడు, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, కుమార్తెలు ఉపాధ్యాయురాలు శైలశ్రీ, పద్మలీల, గీతేశ్వరి, కోడలు మాజీ సర్పంచ్ ఉమాదేవి, అల్లుళ్లు వెంకట కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, ఎరికల రెడ్డి, మనవళ్లు సాయి శ్రీనివాస్ రెడ్డి, మణికంఠ రెడ్డి, వెంకట జశ్వంత్ రెడ్డి, వెంకట అభినయ్ రెడ్డిలు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు మొమ్మెల రాజుకు 9966509364 నంబర్ ద్వారా సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో టెక్నీషియన్ అరవింద్ మృతురాలి నివాసానికి చేరుకుని పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించారు. అనంతరం వాటిని హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి తరలించారు. ఈ కార్నియాల ద్వారా ఇద్దరు అంధులకు మళ్లీ చూపు ప్రసాదించే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు మాట్లాడుతూ, మనిషి మరణించిన తర్వాత కూడా నేత్రదానం ద్వారా ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చు. కంటి చూపు మరణంతో ఆగిపోకూడదు. ఒక వ్యక్తి నేత్రదానం ద్వారా మరో ఇద్దరు వ్యక్తులు ఈ అందమైన ప్రపంచాన్ని చూడగలుగుతారు. భూమిరెడ్డి ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి ఆదర్శప్రాయమైనది. ప్రజలు నేత్రదానంపై ఉన్న అపోహలను విడనాడి ముందుకు రావాలి. మరణానంతరం కూడా తమ అవయవాలు, నేత్రాలను దానం చేయడం ద్వారా అనేక మందికి కొత్త జీవితం అందించవచ్చు అని అన్నారు. నేత్రదాన కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ప్రతినిధులు పాల్గొని మృతురాలికి ఘన నివాళులు అర్పించారు. నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులను సేవాసమితి తరపున కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# సాయిబాబాకు విశేష పూజలు - ప్రత్యేక అలంకరణలో దర్శనం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పార్నపల్లి రోడ్డులోని శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు.అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన తదితర పూజల అనంతరం స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ప్రతి గురువారం అన్నదానం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య తెలిపారు.

# రోడ్డు ప్రమాద మృతురాలి కుటుంబానికి టీడీపీ నేతల పరామర్శ

### వేముల మండలంలో విషాదం - బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చిన నేతలు



ప్రజాభూమి, పులివెందుల

వేముల మండలం భూమయ్యగారిపల్లె ఆర్చ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మీనారాయణమ్మ కుటుంబాన్ని టీడీపీ నేతలు గురువారం పరామర్శించారు.టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి, సోదరులు పేర్ల శేషారెడ్డి, తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూ తి తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వేల్పుల గ్రామ టీడీపీ నేతలు రాగిపిండి సుధాకర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గుడుపల్లెలో చోరీ - ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగల హల్ చల్



ప్రజాభూమి, పులివెందుల : పులివెందుల మున్సిపాలిటీ పరిధి బొగ్గుడుపల్లె గ్రామంలో దొంగలు రెచ్చిపోయారు.గ్రామానికి చెందిన దుగ్గసాని నందకిషోర్ రెడ్డి కుటుంబంతో కలిసి హైదరాబాద్ వెళ్లగా ఇంట్లో ఎవరూ లేరని గమనించిన దుండగులు ఇంటి వాకిలి గడియ తొలగించి లోపలికి ప్రవేశించారు. ఇంట్లోని వస్తువులను చెల్లాచెదురు చేసి సుమారు అర కిలో వెండి వస్తువులు, బంగారు కమ్మలను ఎత్తుకెళ్లారు.ఇంటి తలుపులు తెరిచి ఉండటం గమనించిన గ్రామస్తులు యజమానికి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ పురుషోత్తం రాజు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆకులేడులో గ్రామ సభ -తహసీల్దార్ పి శేషారెడ్డి,

ప్రజా భూమి శింగనమల



శింగనమల మండలం ఆకులేడు గ్రామంలో "వన్ మంత్ "వన్ విలేజ్ ఫోర్ వీక్స్" కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ గ్రామంలో ప్రజలకు సంబంధించిన సమస్యలు, ప్రభుత్వ సేవలు,భూ సంబంధిత అంశాలపై అధికారులు ప్రజలతో చర్చించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలను తెలుసుకుని, ప్రజల నుంచి వచ్చిన సమస్యలను,పరిశీలించారునిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శరత్, విలేజ్ సర్వేయర్ శ్రీరాములు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమిత డీకేటీ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటాం



ప్రజాభూమి, సిద్ధవటం: మండల పరిధిలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ రెవెన్యూ డీకేటీ భూములను గుర్తించి, నిబంధనల ప్రకారం ఆక్రమణలు తొలగించి తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటామని సిద్ధవటం తహసీల్దార్ విజయ్‌కుమార్ స్పష్టం చేశారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఆక్రమణకు గురైన డీకేటీ భూములను గుర్తించి పరిశీలిస్తున్నామని, వాటిలో సాగు చేస్తున్నా, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నా నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆయా భూముల్లో పెంచుతున్న చెట్ల విషయంలోనూ తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ భూములు, స్థలాలను ఆక్రమించేందుకు ప్రయత్నించినా, కబ్జాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు రెవెన్యూ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.

# రాజకీయ అస్తిత్వం కోసమే వైకాపా ఆరాటం

### - ప్రజల సమస్యలపై పోరాడాల్సిన బాధ్యత ప్రతిపక్షానిదే

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కంటే రాజకీయ అస్తిత్వాన్ని కాపాడుకోవడంపైనే ఎక్కువ దృష్టి పెడుతోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ప్రతిపక్షంగా ప్రజల సమస్యలను గుర్తించి, వాటిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజల సమస్యలపై పోరాడాల్సిన బాధ్యత ప్రతిపక్షానిదేనని పేర్కొన్నారు. అసెంబ్లీతో పాటు ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను తెలుసుకుని నిర్మాణాత్మకంగా పోరాడాలని సూచించారు. రాజధాని, డీఎస్సీ నియామకాలు వంటి అంశాలపై ఆరోపణలు, ప్రత్యారోపణలకు బదులుగా అధికారిక విచారణలు, ఆధారాల ద్వారా వాస్తవాలను తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ ప్రతిపక్షంగా ప్రజల మధ్య ఉండి, వారి సమస్యలపై పోరాడటం ద్వారా విశ్వాసాన్ని పొందాలని హరిప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, యువతకు ఉద్యోగాలు, రైతుల సంక్షేమం, మహిళల భద్రత, పేదల అభ్యున్నతి వంటి అంశాలే రాజకీయాల కేంద్రంగా ఉండాలని, వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వకూడదని గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు.

# పులివెందుల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సుభహాన్

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా సుభహాన్ గురువారం బాధ్యతలు చేపట్టారు.గతంలో ఎస్ఐగా పనిచేస్తున్న మధుసూదన్ రెడ్డిని కడపకు బదిలీ చేయగా, ఆయన స్థానంలో కలసపాడులో విధులు నిర్వహిస్తున్న సుభహాన్ ను పులివెందులకు నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సుభహాన్ గతంలో ట్రైనీ ఎస్ఐగా పులివెందులలో పనిచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# మానవత ఆత్మీయ సహకార కమిటీ మండల ఛైర్మన్‌గా చల్లా బాలాజీ

### - ఏకగ్రీవంగా ఎన్నుకున్న మానవత కుటుంబ సభ్యులు

ప్రజాభూమి, వేంపల్లె



మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆత్మీయ సహకార కమిటీ వేంపల్లె మండల ఛైర్మన్‌గా చల్లా బాలాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి సమక్షంలో మానవత కుటుంబ సభ్యులు బాలాజీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చల్లా బాలాజీ మాట్లాడుతూ తనను ఛైర్మన్‌గా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ అభివృద్ధితో పాటు మానవత ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఉత్తమ సమాజ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మానవత కుటుంబ సభ్యత్వాల నమోదును పూర్తి చేసి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా నగదును అందజేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ ఛైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, సహాయ ఛైర్మన్ కావలి కృష్ణతేజ, కన్వీనర్ రంగారెడ్డి, అధ్యక్షుడు సుభాష్, జిల్లా సంయుక్త కార్యదర్శి డా. యోగీశ్వర బాబు, సభ్యులు గోవర్ధన్, రాజారాం, రెడ్డయ్య, శ్రావణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల్లో ఏపీ సర్కార్ సరికొత్త రికార్డు అని పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఘాటు విమర్శ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



చంద్రబాబు ప్రభుత్వం అప్పుల్లో సరికొత్త రికార్డు సృష్టించారని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 నెలల్లో చంద్రబాబు ప్రభుత్వం . నాలుగు లక్షల కోట్లు చెరువలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని. ప్రతి మంగళవారం అప్పులు తీసుకోవడం ఆనవాయితీగా మారింది ని. బడ్జెట్ అప్పులు, 2.24.537 లక్షల కోట్లు. మరియు కార్పొరేషన్ పేరుతో 1.24. లక్షల కోట్లు రుణాలు. రాజధాని పేరుతో 47.687 వేల కోట్లు అప్పులు చేసిందని. ఎలక్షన్లకు ముందు. సంపద సృష్టిస్తామని చెప్పి.ఇప్పుడు అప్పులు సృష్టిస్తున్నారని. అప్పులతోనే బాబు పాలన సాగుతుందని. భవిష్యత్తు అంధకారం కాగలదని . కాగ్ నివేదిక. హెచ్చరిస్తున్నదని. అప్పులు చేయుడంలో చంద్రబాబు సర్కార్ సరికొత్త రికార్డు సృష్టించారు. గత ఐదేళ్లలో తన రికార్డును తానే తిరగ రాశారు. 2014-2019. ఐదేళ్ల పాలనలో తన పాత రికార్డును అధిగమించి ఏకంగా నాలుగు లక్షల కోట్లు అప్పు చేసింది. గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇంత తక్కువ వ్యవధిలో ఇంత పెద్ద ఎత్తున అప్పులు చేసిన దాఖలాలు లేవు. మంగళవారం సెక్యూరిటీలు అమ్మి 2.600 కోట్లు అప్పు చేసిందని. ఎన్నికల ముందు సంపాద సృష్టిస్తాం అంటూ గొప్ప కబుర్లు చెప్పారు. ఇప్పుడు అప్పుల పైనే ప్రభుత్వం ఆధారపడ్డారు. బడ్జెట్లో ఏడాదికి లక్ష కోట్లు చొప్పున అప్పు చేస్తున్నారు . గతంలో జగన్ ప్రభుత్వంలో 10.లక్షల కోట్లు 15 లక్షల కోట్లు అని చంద్రబాబు. తన ఎల్లో పత్రికలు. ఎల్లో మీడియా. అబద్ధపు ప్రచారం చేసి. రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని అబద్ధపు ప్రచారం చేశారు. అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవులు 3.3 కోట్లు మాత్రమే అప్పు చేశారని అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. ఈ అప్పుల భారంతో భవిష్యత్తులో ప్రజలపై ప్రమాదకరంగా మారుతుందని. శ్రీలంక. పాకిస్తాన్. సుడాన్. గా మారే ప్రమాదం ఉందని. ఇప్పుడు . ఆ ఎల్లో మీడియా . ఎల్లో పత్రికలు. ఏమి చెప్పగలరని నాగార్జునరెడ్డి ఘాటుగా విమర్శించారు.

# ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - గర్భిణులకు పండ్ల పంపిణీ.. పండ్ల మొక్కల నాటడం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2 ప్రోగ్రాం అధికారులు కుమార్ రాజా, జనార్ధన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్. రామచంద్రా రెడ్డి, సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఏ. రామాంజనేయ రెడ్డి, మండల శాఖ ఛైర్మన్ బి. చక్రపాణి రెడ్డి, డైరెక్టర్ ఆర్. గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో కళాశాల పరిసర ప్రాంతాల్లోని గర్భిణులకు వివిధ రకాల పండ్లను పంపిణీ చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో పండ్ల మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు నాగేంద్ర, డా. సతీష్, హరిత, వీరారెడ్డి, పీడీ తేజేంద్ర, బాబు రవిచంద్రతో పాటు అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూమిరెడ్డి ఈశ్వరమ్మకు నివాళులర్పించిన తులసిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



శాసనమండలి సభ్యుడు, టీడీపీ సీనియర్ నేత భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పెద్దమ్మ భూమిరెడ్డి ఈశ్వరమ్మ వయోభారంతో బుధవారం పులివెందులలో కన్నుమూశారు.విషయం తెలిసిన రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేతలు అమర్నాథ్ రెడ్డి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు గురువారం పులివెందులలో ఈశ్వరమ్మ పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.ఈశ్వరమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఈనెల 28న జాబ్ మేళా

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఈనెల 28వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు జాబ్ మేళా ను రాష్ట్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ కెరీర్ సర్వీస్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ అరవేటి నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో ఎలాస్టికన్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, టాటా ఎలక్ట్రానిక్స్, డిక్సన్, శ్రీరామ్ చిట్స్, ఎల్ఐసీ, పుస్కల్ అగ్రోటెక్, ఆదిత్య బిర్లా గార్మెంట్స్, కియా ఇండియా, ఆడెసీ, యంగ్ ఇండియా తదితర సంస్థలు పాల్గొననున్నాయి. మొత్తం 710 ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు ఆయన తెలిపారు.ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు వివిధ ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయనీ,ఉద్యోగాన్ని బట్టి నెలకు రూ.7 వేల స్టైపెండ్ నుంచి రూ.25 వేలకుపైగా వేతనంతో పాటు ప్రోత్సాహకాలు, ఇతర ప్రయోజనాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.మరిన్ని వివరాలకు మునీశ్వరయ్య 9059773740, నవీన్ బాబు 6304149001 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.

# స్వచ్ఛ రథంపై ప్రజలకు అవగాహన

### - ప్లాస్టిక్, కాగితం, ఇనుము తదితర వ్యర్థాలకు ధరల వివరాలు- ఎంపీడీవో కె. శివారెడ్డి

ప్రజాభూమి, చక్రాయపేట



మండలంలోని మారెల్లమడక గ్రామ పంచాయతీలో గురువారం ఉదయం ఎంపీడీవో కె. శివారెడ్డి స్వచ్ఛ రథంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛ రథం ద్వారా సేకరించే ప్లాస్టిక్, కాగితం, ఇనుము తదితర వ్యర్థాల వివరాలతో పాటు వాటికి సంబంధించిన ధరలను ప్రజలకు వివరించారు. వ్యర్థాలను తూకం వేసి వాటి విలువకు అనుగుణంగా నిత్యావసర వస్తువులు అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో చెత్త నిర్వహణ, పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడమే స్వచ్ఛ రథం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఇళ్లలో పేరుకుపోయే వ్యర్థాలను వేరు చేసి స్వచ్ఛ రథానికి అందించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో శివారెడ్డి కోరారు. స్వచ్ఛ రథ సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఋషికేశవ, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా ఆర్కే వ్యాలీలో మొక్కల నాటడం

### - మూడు రోజుల పాటు 100 మొక్కలు నాటే కార్యక్రమం

ప్రజాభూమి, వేంపల్లె



ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా ఆర్జీయూకేటీ -- ఆర్కే వ్యాలీలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న మొక్కల నాటే కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ గురువారం ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం, ప్రకృతి సంరక్షణలో వారిని భాగస్వాములను చేయడమే కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్--2 సమన్వయంతో డా. చల్లా రత్నకుమారి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 100 మొక్కలను నాటనున్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్లు 1, 2, 3, 4, 6, 8, 14లకు చెందిన వాలంటీర్లు, సమన్వయకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ మాట్లాడుతూ.. జీవన మనుగడకు, పర్యావరణ సమతుల్యతకు చెట్లు ఎంతో కీలకమన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా అధికారి డా. పి. రవికుమార్, డీన్ ఆఫ్ అకడమిక్స్ రమేష్ కైలాష్, ఫైనాన్స్ ఆఫీసర్ జి. రమేష్, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డా. జి. వెంకటేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జె. దీప్తి, డా. చల్లా రత్నకుమారి, డా. కొణప్ప, పి. వెంకట రమణారెడ్డి, క్యాంపస్ మెయింటెనెన్స్ అధికారి వి. బాల ఓబయ్య, సెక్యూరిటీ ఆఫీసర్ జె. శరవణ కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శుక్రవారం 25 సెప్టెంబరు 2026

## పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది: ఎంపీడీవో వెంకటరత్నమ్మ



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ బి.ఎన్. కండ్రిగ మండలంలోని పల్లమల జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ఎంపీడీవో వెంకటరత్నమ్మ హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులకు పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. పాఠశాలలు, ఇళ్లు, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. స్వచ్ఛమైన వాతావరణం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. స్వచ్ఛ రథం ద్వారా పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపతి విమానాశ్రయంలో శ్రీవాణి టికెట్ల రచ్చ.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన భక్తులు




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట. తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం రోజు శ్రీవాణి దర్శన టికెట్ల జారీ నిలిచిపోవడంతో ప్రయాణికులు, భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమలలో శ్రీవాణి దర్శన టికెట్ల జారీని టిటిడి తాత్కాలికంగా రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆంక్షలు నిన్నటితో ముగియడంతో, ఈరోజు నుంచి ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా శ్రీవాణి టికెట్లు యథావిధిగా అందుబాటులోకి వస్తాయని టిటిడి వెబ్‌సైట్‌లో చూపించారు. దీంతో విమానాశ్రయానికి చేరుకున్న పలువురు ప్రయాణికులు శ్రీవాణి కౌంటర్ వద్ద ఉదయం 7 గంటల నుంచి క్యూ కట్టారు. సుమారు రెండు గంటలుగా వేచి ఉన్న ప్రయాణికులు. అయితే అధికారులు సాంకేతిక కారణాలు చూపుతూ టికెట్లు ఇవ్వడానికి నిరాకరించారు. ఎట్టకేలకు ప్రయాణికులు గొడవ చేయడంతో విమానాశ్రయ అధికారులు స్పందించి టీటీడీ అధికారులతో సమన్వయపరిచి శ్రీవాణి టికెట్ల ప్రక్రియను ప్రారంభించారు.

## అలరించిన బాలసుబ్రమణ్యం మిమిక్రీ



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

విజ్ఞాన గిరి గణపతి వినాయక చవితి ఆఖరి రోజు సాంస్కృతిక కార్యక్రమాలలో పట్టణానికి చెందిన, ఉపాధ్యాయులు మిమిక్రీ కళాకారులు కయ్యూరు బాలసుబ్రమణ్యం ప్రదర్శించిన మిమిక్రీ ప్రేక్షకులను అలరించింది. వివిధ రకాల సినీ, రాజకీయ ప్రముఖులు గొంతులను,వాహనాల ధ్వనులు అనుకరిస్తూ చేసిన హాస్య వల్లరి ఆహుతులను ఆకట్టుకుంది. అనంతరం కమిటీ కార్యనిర్వాకులు హరి, సిద్ధులయ్య, బుజ్జి, గాంధీ , స్వర్ణ మూర్తి తదితరులు బాలుని జ్ఞాపికతో సన్మానించారు.

## విద్యార్థుల్లో సేవాభావం అవసరం



ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

యువతలో సేవాభావం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించ డానికి జాతీయ సేవా పథకం ఎన్.ఎస్.ఎస్. ఉపయోగపడుతుందని డాక్టర్ ఆర్.బి. వాణిశ్రీ అన్నారు.. సెప్టెంబర్ 24, గురువారం జాతీయ సేవా పథక దినోత్సవం ను (ఎన్.ఎస్.ఎస్ డే) పురస్కరించుకొని ఎస్.వి. ఏ. ప్రభుత్వ కళాశాల, శ్రీకాళహస్తిలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. బి. వాణిశ్రీ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వల్ల కళాశాల విద్యార్థుల్లో సేవాభావం వృద్ధి చెందుతుందని, ఎన్ఎస్ఎస్ వల్ల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య స్పృహ కలుగుతుందని తెలిపారు. ఎంఎస్ఎస్ అంటే కేవలం విద్యార్థుల కార్యక్రమం మాత్రమే కాదని, సమాజం పట్ల బాధ్యత కలిగిన మంచి పౌరులను తీర్చిదిద్దే ఉద్యమమని ఎన్.ఎస్.ఎస్ అధికారి డాక్టర్ సుధీర్ అన్నారు.. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు, ఎన్ ఎస్ ఎస్ అధికారి డాక్టర్ సుధీర్, అధ్యాపకులు డాక్టర్ జి. హెన్నా తదితరులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

## పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమము



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 93 వ వారం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును లిపవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, డాక్టర్ నక్కా ప్రసాద్,మనీ, గంధం శ్రీను, ఆరిఫ్, నవీన్ దీవాకర్,రాజా, వీర మహిళలులిశ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత , పేట శారద, నారాయణ గాయత్రి, బత్తెమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు సుబ్బులయ్యకి దండి నరేంద్ర ఘన నివాళి



ప్రజా భూమి ప్రతినిధి, శ్రీకాళహస్ రూరల్

శ్రీ కాళహస్తి మండలం, ఎంపెడు హరిజనవాడ లోని నా మిత్రుడు బాబు నెల్లూరు తండ్రి నెల్లూరు సుబ్బులయ్య ఇటీవల పరమపదించిన నేపథ్యంలో, ఎంపేడు హరిజనవాడలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, బాబుతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశాను. శ్రీ కాళహస్తి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవడం నా బాధ్యతగా భావిస్తున్నాను.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్

### విద్యార్థులకు అవగాహన కల్పించిన డీఎస్పీ నరసింహమూర్తి




ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ బి.ఎన్. కండ్రిగ మండలంలోని శ్రీనివాస తేజ స్కూల్, కాలేజీలో విద్యార్థులు, విద్యార్థినులు వారి తల్లిదండ్రుల కోసం మత్తు పదార్థాల నివారణ, మహిళల భద్రత, సైబర్ నేరాల అవగాహన, రోడ్డు భద్రత అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని శ్రీనివాస తేజ విద్యాసంస్థల అధినేతలు సుధాకర్, యోగి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని, నైతిక విలువలు, క్రమశిక్షణ, సమయపాలన, లక్ష్యసాధనతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థి దశలో మంచి స్నేహితులను ఎంచుకోవడం, చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండడం అత్యంత ముఖ్యమన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక పరమైన నష్టాలు కలుగుతాయని పేర్కొన్నారు. గంజాయి, మద్యం, మాదకద్రవ్యాలు వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, అలాంటి అలవాట్లు వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. సోషల్ మీడియా వినియోగంపై మాట్లాడుతూ ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్, వాట్సాప్ వంటి వేదికలను విద్యా, విజ్ఞాన పరమైన అవసరాలకు ఉపయోగించుకోవాలని సూచించారు. సైబర్ మోసాలు, తప్పుడు ప్రచారాలు, అనుచిత సంబంధాలు, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, పోక్సో చట్టం, ఈవ్‌టీజింగ్, సైబర్ వేధింపులు, బాల్య వివాహాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు దారి తీస్తుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల స్నేహితులు, చదువు, మొబైల్ వినియోగం, అలవాట్లపై పర్యవేక్షణ ఉంచాలని, చెడు వ్యసనాలు ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్. కండ్రిగ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ హరిప్రసాద్, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. సుమారు 250 మంది హాజరై మత్తు పదార్థాల నివారణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, వ్యక్తిత్వ వికాసం, రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

## సేవా సంకల్ప్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా కొత్త లెపర్సీ కేసులపై అవగాహన





ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట. రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25సంవత్సరాల నిస్వార్ధ సేవ సందర్భంగా జరుగుతున్న సేవాసంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హెల్త్ సూపర్వైజర్ కామరాజు ఆధ్వర్యంలో క్రొత్త లెప్రసీ కేసులు గుర్తించే ౨ాజణజ- కుష్ఠ వ్యాధి సర్వే గురించి మరియు సెప్టెంబర్ 25వ తేదీన జరిగే "జాతీయ నులి పురుగుల దినోత్సవం" గురించి రేణిగుంట మండలంలోని తూకివాకం పంచాయతీ సంజీవరాయుని పట్టెడలోని ప్రజలకు మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులకు విడివిడిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వీడియో ప్రదర్శన ద్వారా నులిపురుగుల వ్యాధిపై అవగాహన కల్పించారు. 25.09.2026తేదీన జరుగు "జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం" సందర్భంగా మండలంలో 1-19 సంవత్సరాల వయసు కలిగిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు,అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లల కడుపు లో,ప్రేవులలో ఉన్న నులి పురుగుల నిర్మూలనకై ఆల్బెండజోల్ మాత్రలు ఇచ్చి నమిలి మ్రింగించే కార్యక్రమం జరుగుతుందని,తద్వారా రక్తహీనత నివారణ జరిగి వారి ఆరోగ్యం మెరుగు పరచడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేస్తూ చిన్నారుల్లో నులి పురుగుల వలన వచ్చే అనర్థాలను వివరించారు.

అలాగే ఆరోజు గైర్హాజరైన పిల్లలకు 05.10.26 తేదీ మాప్ అప్ డే రోజున ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగిస్తారని పేర్కొన్నారు. 1-19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలలు, కళాశాలల యందు ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎం,స్కూల్ టీచర్లు,అంగన్వాడీ కార్యకర్త అందరూ సమన్వయంతో మండలం లోని 23810 మంది పిల్లలకు ఈ ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగించడం ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో నేటితో ముగియనున్న కుష్ఠ వ్యాధిగ్రస్తులను గర్తించే ప్రత్యేక సర్వే కార్యక్రమం గురించి తెలియజేస్తూ కుష్ఠువ్యాధి మైకో బాక్టీరియం లెప్రే అను సూక్ష్మక్రిమి వలన ఒకరి నుంచి మరొకరికి డ్రాప్లెట్స్ ఇన్ఫెక్షన్,లేదా రోగితో దీర్ఘకాల సంబంధం కల్గి ఉంటే రావచ్చని తెలిపారు. కుష్ఠు వ్యాధి ఏ పాపం లేదా శాపం వలన రాదని అది ప్రజలో ఉన్న అపోహ మాత్రమేనని వివరించారు. ఎవరికి వారే స్వయంగా పైన పేర్కొన్న లక్షణాలు తమకు ఉన్నాయేమో పరీక్షించుకోవాలని,స్వీయ పరీక్షలే శ్రేష్ఠం మరియు శులభం అని పేర్కొన్నారు. అలాంటి లక్షణాలు ఉంటే వ్యాధి నిర్ధారణకై ఆశా కార్యకర్త,ఏఎన్ఎమ్, ఎమ్మెల్ హెచ్పీల సాయంతో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు.

కుష్ఠువ్యాధి గ్రస్తులపట్ల "వివక్షను రూపుమాపడం, వారి గౌరవాన్ని కాపాడడం" చాలా అవసరం అనే విషయం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్ కామరాజు, హెడ్మాస్టర్ వెంకటరమణ బాబు, ఉపాధ్యాయులు,ఎఎన్ఎం పద్మ,ఎమ్ ఎల్హెచ్పీ మేఘన, ఆశాకార్యకర్త గీతాంజలి, అంగన్వాడీ శంకరమ్మ, విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కుటుంబాల విద్యుత్ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

### పాత బకాయిల పేరుతో పేదలను ఇబ్బంది పెట్టవద్దు

ప్రజా భూమి ప్రతినిధి -అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు అమలవుతున్న ఉచిత విద్యుత్ పథకాలను మరింత పారదర్శకంగా, మానవతా దృక్పథంతో అమలు చేయాలని ప్రజా సంఘాలు, అణగారిన వర్గాల ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వ అధికారిక సమాచారం ప్రకారం ఎస్సీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే జగ్జీవన్ జ్యోతి పథకం అమల్లో ఉంది. అలాగే ఎస్టీ కుటుంబాలకు కూడా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నట్లు ప్రభుత్వ జిల్లా వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. అయితే ఈ పథకాల పరిధిలో ఉన్న కుటుంబాలపై పాత బకాయిలు, విద్యుత్ కనెక్షన్లు, బిల్లుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయనే ఫిర్యాదులు ఉంటే వాటిని ప్రభుత్వం వెంటనే పరిశీలించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఇంట్లో విద్యుత్ వినియోగం లేకపోయినా లేదా అర్హత ఉన్న కుటుంబాలకు బకాయిలు చూపిస్తున్న సందర్భాల్లో అధికారులు వాస్తవాలను పరిశీలించి తగిన పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

**పేద కుటుంబాలపై భారం కాకుండా పరిష్కారం చూపాలి**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద కుటుంబాలు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో విద్యుత్ బకాయిల పేరుతో వారి ఇళ్లకు వెళ్లి ఒత్తిడి తీసుకురావడం కాకుండా, ప్రతి కేసును వ్యక్తిగతంగా పరిశీలించాలని డిమాండ్ వినిపిస్తోంది. విద్యుత్ శాఖ అధికారులు కూడా అర్హత ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనం సక్రమంగా అందుతున్నదా లేదా అనే విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అణగారిన వర్గాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సంబంధించిన విద్యుత్ సమస్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ఉచిత విద్యుత్ పథకానికి అర్హులైన ప్రతి కుటుంబానికి ఎలాంటి అంతరాయం లేకుండా ప్రయోజనం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి" అని ప్రజలు కోరుతున్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 14 రోజుల జైలు శిక్ష విధించిన కోర్టు




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట (రూరల్) తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, రేణిగుం ట ఎస్ డి పి ఓ శ్రీనివాసరావు పర్యవేక్షణలో, గాజులమండ్యం సీఐ మంజునాథరెడ్డి ఆధ్వర్యం లో మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తిపై నమోదైన కేసులో నిందితుడికి ప్రత్యేక జేఎస్‌సీఎం తిరుపతి కోర్టు,14 రోజుల సాధారణ జైలు శిక్ష విధించారు. గాజులమండ్యం పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రమ సంఖ్య 329/2026, .4899/2026, మోటార్ వెహికల్స్ యాక్ట్ సెక్షన్ 185(ఋ) కింద నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితుడు నేరాన్ని అంగీకరించి, కోర్టు ఎదుట నేరం ఒప్పుకున్న. నిందితుడు ఏ. నవీన్ కుమార్ (26), తండ్రి ఏ. మోహన్, కేజీ కుప్పం గ్రామం, ఓ.జి. కుప్పం పోస్టు, నగరి మండలంకు చెందిన వ్యక్తిగా గుర్తించబడ్డాడు. నిందితుడు నేరాన్ని అంగీకరించిన నేపథ్యంలో, ప్రత్యేక జేఎస్‌సీఎం కోర్టు, తిరుపతి మోటార్ వెహికల్స్ యాక్ట్ సెక్షన్ 185(ఎ) కింద నిందితుడిని దోషిగా నిర్ధారించి, 24-09-2026 నుండి 07-10-2026 వరకు మొత్తం 14 రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు రేణిగుంట ఎస్ డి పి ఓ శ్రీనివాసరావు పర్యవేక్షణలో గాజులమండ్యం పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని గాజులమండ్యం పోలీసులు సూచించారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కరువును జాతీయ వైపత్తిగా ప్రకటించాలి




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, కరువను జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం నుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు తీసుకువచ్చి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు గూడూరు పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు గూడూరు పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ జిల్లాలో సిపిఎం పార్టీ మూడు టీములుగా ఏర్పడి మండలాల్లో కరువు పరిస్థితిని పరిశీలించడం జరిగిందని ఈరోజు సైదాపురం పొదలకూరు తదితర ప్రాంతాల్లో పర్యటించడం జరిగిందని తెలిపారు వర్షాలు లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం ద్వారా నిధులు తీసుకొచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు ఈ సమావేశంలో మాదాల వెంకటేశ్వర్లు, మోహన్రావు, పుల్లయ్య, భాస్కరయ్య, గోపాల్, రషీద్ శివకుమార్, బివి రమణయ్యతదితరులు పాల్గొన్నారు

## పోషణలో సమాజ భాగస్వామ్యం కీలకం

### -- తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ శివ జ్యోతి



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని చెన్నూరు సెక్టార్ పరిధిలోని సీతవీధి అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ ఆదేశాల మేరకు పోషణ మాస ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా "సమాజ భాగస్వామ్యం –జవాబుదారితనం" అనే అంశంపై తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారం, సమతుల్య ఆహారం, సరైన ఆహారపు అలవాట్లు ఎంతో అవసరమని సిబ్బంది వివరించారు. వివిధ రకాల పోషకాహార పదార్థాలతో ప్రదర్శన ఏర్పాటు చేసి, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. పిల్లల ఆరోగ్యం, పోషణ విషయంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పాటు సమాజం కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సమాజ భాగస్వామ్యంతోనే చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శివజ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్త రమణమ్మ, హెల్పర్లు, గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంచినీరు శానిటేషన్ పై సమీక్షించిన ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు పురపాలక సంఘ కార్యాలయంలో మంచినీటి సరఫరా వీధిలైట్లు శానిటేషన్ పై పలు శాఖల అధికారులతో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు శాఖల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. గూడూరు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు ప్రజల నుండి పురపాలక సంఘంపై ఫిర్యాదులు వస్తున్నాయని ఎప్పటికప్పుడు అధికారులు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు శాఖల వారీగా సమీక్షించారు కమిషనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యవసరమైన మంచినీరు శానిటేషన్ సక్రమంగా ఉండేలా చూస్తున్నామని అన్నారు శాఖల వారిగా అధికారులు ప్రజల నుండి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కారమయ్యేలా చూడాలని ఆదేశించారు ఈ సమావేశంలో నాయకులు కిరణ్ కుమార్ ,శ్రీనివాసులు ,బిల్లు చెంచురామయ్య,రహీం,శివకుమార్ , సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, ఉద్యోగ, ఉపాధి హక్కులకై విద్యార్థిలోకం ఉద్యమించాలి

### 77 జీఓను రద్దు చేసి, పెండింగ్లో ఉన్న 6450 కోట్లు రూ.లు వెంటనే విడుదల చేయాలి

### పిడిఎస్యు నెల్లూరు నగర 17వ మహాసభల జయప్రదానికై విద్యార్థుల మహా ప్రదర్శన

### విద్యారంగ సమస్యల పరిష్కారానికై పోరాడాలి-యు.గనిరాజు, పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర అధ్యక్షులు

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై సమరశీలంగా ఉద్యమించాలని పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నెల్లూరు నగర 17వ మహాసభల సందర్భంగా గురువారం నాడు వి.ఆర్.సి సెంటర్ నుండి మెయిన్ రోడ్ మీదుగా సర్వోదయ కళాశాల గ్రౌండ్ వరకు వందల మంది విద్యార్థులతో మహా ప్రదర్శన నిర్వహించారు. "పిడిఎస్యు జిందాబాద్", "విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి", "ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందాం", "ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి", "6450 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేయాలి", "ఖాళీగా ఉన్న 2.5 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి", "డి.ఎస్.సి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి" అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గనిరాజు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్లో విద్యా రంగానికి నిధులు కోత విధిస్తుందని అన్నారు. కొఠారీ కమిషన్ ఆరు దశాబ్దాల క్రితమే బడ్జెట్లో కేంద్రం 10%, రాష్ట్రం 30% నిధులు కేటాయించాలని సూచించినా ఏ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. దేశ వ్యాప్తంగా 950 పైగా ఉన్న యూనివర్సిటీలు సమస్యలతో కునారిల్లుతున్నాయని, వేలాది



ప్రొఫెసర్, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 10 లక్షలకు పైగానే టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యారంగంలో మనువాద భావజాలాన్ని విద్యార్థుల మెదళ్ళలోకి చొప్పించడానికి నూతన జాతీయ విద్యా విధానం-2020 తీసుకు వచ్చిందని అన్నారు. విద్యారంగ కాషాయంకరణ, కార్పొరేటీకరణ, కేంద్రీకరణ పెరిగి పోయిందని అన్నారు. ప్రతిష్టాత్మక కేంద్రీయ విద్యాసంస్థలలో 2018-23 మధ్య 98మంది విద్యార్థులు కుల వివక్షకు బలై పోయారాని అన్నారు. మొన్న బాంబే ఐఐటిలో కూడా విద్యార్థి కుల వివక్షకు బలై పోయాడని అన్నారు. కుల, మత అసమానతలు లేని, శాస్త్రీయ విద్యకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి, యువజన, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని దుయ్యబట్టారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి హక్కులకై విద్యార్థి లోకం ఉద్యమించాలని గనిరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నెల్లూరు జిల్లా కార్యదర్శి డీపీ పోలయ్య మాట్లాడుతూ నీట్ పరిక్షా పేపర్ లీక్ పై కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన




ఆందోళనలో లక్షల మంది విద్యార్థులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ మెడలు వంచారని అన్నారు. విద్యార్థుల పోరాటానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసాడని అన్నారు. ఆ పోరాట స్పూర్తిని విద్యార్థులు కొనసాగించాలని, తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని అన్నారు. పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి షారుక్ మాట్లాడుతూ శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం, ఆక్స్ఫర్డ్ వంటి కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థుల నుండి లక్షల రూపాయలు ఫీజుల దోపిడీ చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ నియంత్రణ కొరవడిందని విమర్శించారు. విద్యా హక్కు చట్టాన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అమలు చేయకపోయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని అన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాద యాత్రలో 77 జిఓ రద్దు చేస్తామని హామీనిచ్చి రెండున్నర సంవత్సరాల పాలన ముగిసినా దాని గురించి ప్రస్తావనే లేదన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల విద్యార్థులకు చెందిన 6450 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రేపు నెల్లూరు హాస్పిటల్ నందు జరిగే నగర మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శనలో అరుణోదయ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.శ్రీను, రాష్ట్ర నాయకులు రజియా, నాగలక్ష్మి బృందం విప్లవ గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు ఫయాజ్, నగర ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి, నగర నాయకులు సంతోష్, యస్వంత్, విష్ణు, భాషా తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరును కరవు జిల్లాగా ప్రకటించాలి 20కోట్లు నిధులు కేటాయించాలి

### సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్...

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

నెల్లూరు జిల్లాను కరువు ప్రాంతశీగా ప్రకటించాలని రైతులకు రుణమాఫీ, కౌలు రైతులకు నష్టపరిహారం, అన్ని పంటలకు బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని, సి.పి.ఎం పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. కరువు పరిశీలనా బృందం జిల్లా పర్యటనలో భాగంగా కరువు బృందం నాయకులు గురువారం రోజు గూడూరు సి.పి.ఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పొదలకూరు,రాపూరు, సైదాపురం, మండలాల్లో రైతులు పంట పొలాలను పరిశీలించడం జరిగిందని, బొప్పాయి చెట్లు వైరస్ షోకి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, నిమ్మ రేట్లు పడిపోయాయని, కండలేరులో సాలినన్ని నీళ్లు లేవని ఒకపక్క కరువు మరోపక్క నిత్యావసర ధరలు పెరిగిపోతున్నాయని బియ్యం కేజీ 70 రూపాయలు, చక్కెర 72 లకు చేరుకొన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఈరోజుకి కూడా గ్రామీణ ప్రాంతాల్లో, మండల ప్రాంతాల్లో సందర్శించిన




దాఖలాలు లేవని, ఆర్భాటంగా ప్రకటనలు చేస్తూ ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాని,పవన్ కళ్యాణ్ కాని,ప్రకటనలకే పరిమితం కాకుండా జిల్లాకి సహాయక చర్యల్లో భాగంగా 20 కోట్లు నిధులు కేటాయిస్తే తప్ప ఈ జిల్లా రైతాంగానికి సమస్యలు పరిష్కారం కావని,"ఎల్ నినో" ప్రభావంతో రైతులు వరి అయితే పూర్తిగా దెబ్బతిని పోయిందని, ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి జాతీయ విపత్తుగా పరిగనించి రాష్ట్రానికి లక్ష కోట్లు కేంద్ర నుంచి రాబడితే, తప్ప రైతాంగ సమస్యలు తీరవని "ఎల్ నినో" ప్రభావంగా రైతులు ఎదుర్కొనే దానికి సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని రాష్ట్రంలో సి.పి.ఎం పార్టీ పలు సమస్యలపై మూడు బృందాలుగా తిరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం పై సమస్యలు పరిష్కారశీ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని ఆయన డిమాండ్ చేశారు. సి.పి.ఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం మోహన్ రావు లు మాట్లాడుతూ కరువు పరిశీలనా బృందం పరిశీలనలో సైదాపురం లో బావులు, చెరువులు పూర్తిగా ఎండి పోయాయని,కరువు కాలుష్యం ఎక్కువగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరించకుండా కరువు నివారణ చర్యలు చేపట్టాలని ఎక్కడైతే పంటలు దెబ్బతిన్నాయో ప్రీమియం భీమా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని, పంటల రుణాల్ని రైతులకు వెటనే రద్దు చేయాలని కరువు మండలాలు ప్రకటించాలని, రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.పుల్లయ్య, మన్నూరు భాస్కరయ్య, సి.పి.ఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, జిల్లా అవాజ్ కమిటీ సభ్యులు ఎస్కే రషీద్, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు జోగి.శివకుమార్, పి.శ్రీనివాసులు, గూడూరు సి.ఐ.టి.యు పట్టణ కార్యదర్శి బి.వి.రమణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి. నారాయణ, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలపై తల్లులకు అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

9వ జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా సమాజ భాగస్వామ్యం, జవాబుదారిత్వం (థీమ్--3) కార్యక్రమంలో భాగంగా గూడూరు ప్రాజెక్టు పరిధిలోని గాంధీనగర్ సెక్టార్ నందలి పాలిచర్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సేవలు, పోషణ ప్రజావేదిక, ఎస్ఎన్పీ మెనూ, లబ్ధిదారుల హక్కులు, అందుతున్న సేవలపై తల్లిదండ్రులతో ఓపెన్ ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ ఎస్.కె. మెహబూబీ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న వివిధ సేవల గురించి తల్లిదండ్రులకు వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే ఎస్ఎన్పీ మెనూ, పోషకాహారం, ఇతర సేవలు, లబ్ధిదారులకు ఉన్న హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సూపర్వైజర్ సుజన మాట్లాడుతూ.. చిన్నారుల జీవితంలో బాల్యారంభ విద్య ఎంతో కీలకమైనదని తెలిపారు. ముఖ్యంగా 0--6 సంవత్సరాల వయస్సు పిల్లల్లోనే మెదడు, శారీరక, భాషా, సామాజిక, భావోద్వేగ అభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుందని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే బాల్యారంభ విద్యా కార్యకలాపాల్లో పిల్లలను చురుకుగా భాగస్వామ్యం చేయడం ద్వారా వారి అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. పిల్లల ప్రారంభ దశలో ఆటలు, పాటలు, కథలు, చిత్రాలు, సంభాషణలు,



సృజనాత్మక కార్యకలాపాల ద్వారా నేర్చుకునే అవకాశాలను కల్పించడం ద్వారా పిల్లల్లో ఆసక్తి, ఆలోచనా శక్తి, భాషా నైపుణ్యాలు, సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని సూపర్వైజర్ సుజన తల్లిదండ్రులకు వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే బాల్యారంభ విద్యా కార్యకలాపాలతో పాటు ఇంటి వద్ద కూడా తల్లిదండ్రులు పిల్లలతో మాట్లాడటం, కథలు చెప్పడం, ఆటల ద్వారా నేర్పించడం వంటి కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా, తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన సేవలపై తమ సందేహాలను స్వేచ్ఛగా అడిగి తెలుసుకునేలా ఓపెన్ ఇంటరాక్షన్ నిర్వహించారు. అంగన్వాడీ సేవలపై తల్లిదండ్రుల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకుని, అంగన్వాడీ కేంద్రం--తల్లిదండ్రుల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుజాత, అనిత, అంగన్వాడీ సహాయకులు, తల్లులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనం వినియోగంలోకి తేవాలి

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు ఒకటో పట్టణంలోని చర్చి వీధిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవనం శిథిలమైపోయి ఉంది ఈ శిథిలమైన భవనంలో ఎన్నో అసాంఘిక కార్యక్రమాలు నిలువవుతుంది. ఎందరో పేద వర్గాలకు శుభకార్యాలకు చిన్న చిన్న కారు రైతులకు వారి కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ఈ భవనం గతంలో ఎంతో అనుకూలంగా ఉండేది ఇప్పుడు



అది శిథిలావస్థకు కారణంగా ప్రైవేటు కల్యాణ మండపాలకు ఫంక్షన్లకు శుభ కార్యాలకు భారీ మొత్తంలో నగదు ఆదికంగా ఇవ్వవలసి వస్తున్నది ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లోని పేదవాళ్ళకి అంబేద్కర్ భవనం అనుకూలంగా ఉంటుంది ఇక్కడభవనం నిర్మిస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుంది కావున తమరు ఈ భవనాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కొత్తగా అంబేద్కర్ భవనం నిర్మాణం జరిపేలా భవనం మంజూరు చేయించవలసిందిగా బహుజన సమాజ్వాది పార్టీ కోరుతున్నది బహుజన సమాజ్వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి. మీదూరు సుబ్రహ్మణ్యం ఎల్వి సుబ్బయ్య గుంట మడుగు వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.

## బి.ఎన్. కండ్రిగలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్నికల పర్యవేక్షకుల క్షేత్రస్థాయి తనిఖీ

### కొత్త ఓటర్ల నమోదు, విచారణ విధానంపై బీఎల్ఓలతో సమీక్ష

ప్రజా భూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల పర్యవేక్షకులు గంధం చంద్రుడు ఐఏఎస్, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, సత్యవేడు నియోజకవర్గ ఎన్నికల అధికారి కె. నాగరాజు గురువారం బి.ఎన్. కండ్రిగ మండలాన్ని



సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని బీఎల్ఓలతో నేరుగా మాట్లాడిన అధికారులు ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు తీరును సమీక్షించారు. కొత్త ఓటర్ల నమోదు ఏ విధంగా చేపట్టారు, అర్హుల వివరాలను ఎలా సేకరించారు, విచారణ ప్రక్రియను ఏ విధంగా నిర్వహించారనే అంశాలపై బీఎల్ఓలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 19, 20 పరిధిలో ఇటీవల కొత్తగా ఓటర్లుగా నమోదు కాబడిన వారి నివాసాలకు నేరుగా వెళ్లారు. సంబంధిత ఓటర్లతో మాట్లాడి వారి వివరాలు, ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్న తీరును అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శాఖ సిబ్బంది, బీఎల్ఓలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు



శుక్రవారం 25 సెప్టెంబరు 2026

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు మండలం మిట్టాత్మకూరు, సంతదానువల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గూడూరు మండల వ్యవసాయ అధికారి , వి. రమేష్ హాజరై పి.ఎం కిసాన్ లబ్ధి పొందే ప్రతి రైతు తప్పనిసరిగా ఈ కె వై సి చేసుకోవాలని




తెలిపారు. ఈ-కెవైసి చేసుకుంటేనే 24 వ విడత పి.యం కిసాన్ పథకమునకు అర్హులను కావున మీ సమీప రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఈ-కెవైసి చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఎల్నినో పరిస్థితుల వలన నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వర్షాభావ పరిస్థితులను , బెట్టను తట్టుకొనే ప్రత్యామ్నాయ పంటలను , తక్కువ కాల పరిమితి గల రకాలను ఎంపికచేసుకోవాలని తెలియజేశారు. ప్రతికూల వాతావరణ మార్పులకు అనుగుణంగా వేసుకోవలసిన ప్రత్యామ్నాయ పంటలు, అంతర పంటల సాగు , పంటల నిర్వహణపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివ శంకర్, కళ్యాణి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు..

# గూడూరు రికార్డ్ స్థాయి లో 4.75 లక్షలు పలికిన లడ్డు వేలంపాట

**గూడూరు పట్టణంలో రికార్డ్ స్థాయి లో 4.75 లక్షలు పలికిన లడ్డు వేలంపాట**

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

ముత్యాలపేట లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లో నిర్వహించిన లడ్డు వేలం పాట లో గూడూరు లో రికార్డ్ ధర కు శశి,సందీప్,చైతు వారి మిత్ర బృందం లడ్డు ను దక్కించున్నారు అనంతరం లడ్డు ను ముఖ్య అతిథిగా పాల్గొన్న చదలవాడ హరి ప్రసాద్(బాబు) చేతులు మీదుగా



వారికి అందజేశారు.గూడూరు లో అత్యంత వైభవంగా గణేష్ శోభ యాత్ర జరిగింది ఇందులో భాగంగా లడ్డు లక్కీ డ్రాలో బుస్స రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి గెలుచుకున్నారు,స్వామి వారి మెడలో ఉన్న డబ్బుల మాలని 75 వేలకు జనసేన నాయకుడు నయీమ్ పడుకున్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు పేటేటి చంద్రనీల్, బాలు,సీను, కిరణ్,సూర్య, కోటి,శివ, అవినాష్, చైతు,కృష్ణ, రాజా,చందు,దినేష్,జగదీష్ పాల్గొన్నారు. ముత్యాలపేట లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లో నిర్వహించిన లడ్డు వేలం పాట లో గూడూరు లో రికార్డ్ ధర కు శశి,సందీప్,చైతు వారి మిత్ర బృందం లడ్డును దక్కించున్నారు అనంతరం లడ్డును ముఖ్య అతిథిగా పాల్గొన్న చదలవాడ హరి ప్రసాద్(బాబు) చేతులు మీదుగా వారికి అందజేశారు.గూడూరు లో అత్యంత వైభవంగా గణేష్ శోభ యాత్ర జరిగింది ఇందులో భాగంగా లడ్డు లక్కీ డ్రాలో బుస్స రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి గెలుచుకున్నారు, స్వామి వారి మెడలో ఉన్న డబ్బుల మాలని 75 వేలకు జనసేన నాయకుడు నయీమ్ పడుకున్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు పేటేటి చంద్రనీల్,బాలు, సీను, కిరణ్, సూర్య,కోటి, శివ,అవినాష్,చైతు,కృష్ణ,రాజా,చందు,దినేష్,జగదీష్ పాల్గొన్నారు

## గూడూరులో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

పెళ్లకూరు కు చెందిన చాగణం లలితమ్మ భాస్కరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెల్లూరు తిరుపతి జిల్లాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని



ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్టు ఏవో కృష్ణ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో చాగణం లలితమ్మ భాస్కరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అద్దాలను పంపిణీ చేశారు ట్రస్ట్ ాూా కృష్ణ మాట్లాడుతూ ట్రస్టు ద్వారా గూడూరులో ఐ క్యాంపు నిర్వహించడం జరిగిందని 250 మందికి పైగా పరీక్షల నిర్వహించుకున్నారని అవసరమైన మందులు అద్దాలు ఉచితంగా ప్రస్తుత ద్వారా అందించామని తెలిపారు కంటి ఆపరేషన్లు అవసరమైన వారికిని తిరుపతికి తీసుకువెళ్లి ఆపరేషన్ కు ఏర్పాట్లు చేస్తున్నామని ట్రస్ట్ ద్వారా ఇంకా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# సెల్ టవర్ నిర్మించవద్దు

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

నివాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి రద్దు చేయాలని సెల్ టవర్ వల్ల ఎక్కువ రేడియేషన్ వచ్చి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని గూడూరు వాలయానందపురం వీధి స్థానికలు కోరుతున్నారు. గూడూరు పట్టణంలోని



వాలయానందపురం వీధి లో సెల్ టవర్ నిర్మాణానికి స్థలాన్ని సిద్ధం చేశారు ఆ ప్రాంతం వారు అడ్డుకున్నారు స్థానిక మహిళల మాట్లాడుతూ ఇప్పటికే ఒక సెల్ టవర్ ఉందని మరలా ఇంకో టవర్ నిర్మాణానికి పనులు చేస్తున్నారని దీనివల్ల రేడియేషన్ ఎక్కువ వచ్చి అనారోగ్య సమస్యలు వస్తాయని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలని వెంటనే అనుమతులు రద్దు చేయాలని కోరారు

## గూడూరులో వైభవంగా ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



గూడూరు పట్టణంలోని ముత్యాల పేటలో వినాయక చవితి వేడుకలు వైభవంగా ముగిశాయి గణనాథుడిని ట్రాక్టర్ పై నిలిపి పట్టణ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించి నిమరజ్జనం చేశారు గూడూరు పట్టణంలోని ముత్యాల పేటలో 39వ వినాయక చవితి వేడుకలు గత తొమ్మిది రోజులుగా వైభవంగా నిర్వహించారు చివరి రోజు గణనాథుడి లడ్డూ వేలంపాటలో అత్యధికంగా 4 లక్షల 75 వేల రూపాయలకి శశి అనే భక్తుడు లడ్డును పొందారు అనంతరం గణేశుని గ్రామోత్సవం పట్టణ పురవీధుల్లో సాగింది అనంతరం నిమరజ్జనానికి తీసుకువెళ్లారు లైటింగ్ షో డ్రమ్స్ బ్యాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి యువకులు ఉత్సాహంగా డాన్సులు చేస్తూ సందడి చేశారు. గూడూరు పట్టణంలోని రైల్వే క్వార్టర్స్ వద్ద ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో వినాయక చవితి నవరాత్రి వేడుకలు ముగిసాయి పలు రకాల పుష్పాలతో స్వామివారికి అలంకరణ ఏర్పాటు చేసి మంగళ వాయిద్యాలతో పల్లకి సేవ పలు రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం పుష్పయాగం వైభవంగా నిర్వహించారు భక్తుల పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు .

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 25 సెప్టెంబరు 2026

# నెల్లూరు జిల్లా గూడూరులో గోల్డ్ మాఫియా

- ప్రభుత్వానికి పన్ను పోటు,ప్రజలకు వెన్నుపోటు
- మానస,నికిత,శ్రావణ జువెలరీ షాపుల్లో కోట్ల రూపాయలు విలువచేసే బంగారం వెండి అక్రమ నిల్వలు
- జాతీయ గోల్డ్ మాఫియాతో గూడూరు గోల్డ్ మాఫియా ములాఖాత్
- అధికారులు కనుగొన్న అక్రమాలు గోరంత.. జరుగుతుంది కొండంత

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, గూడూరులో ఘరానా మోసం చేస్తున్న కొందరు బంగారు వ్యాపారులు పై అధికారులు కొరడాలి. జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల ఆకస్మిక దాడుల్లో చట్ట విరుద్ధంగా ఉన్న సుమారు 11 కోట్లు విలువచేసే బంగారం,43 కోట్లు విలువ చేసే వెండి సీజ్ 24 క్యారెట్ల బంగారం పేరుతో ప్రజలకు 18 క్యారెట్ల బంగారం అమ్మేస్తున్న కొందరు దొంగ బంగారం వ్యాపారులు. ఢిల్లీ,విజయవాడ,చెన్నై, మంగుళూరు తదితర ప్రాంతాల నుండి అక్రమంగా బంగారం దిగుమతి చేస్తున్నట్లు సమాచారం. నెల్లూరు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖకు చెందిన అధికారులు గూడూరు లోని పలు బంగారం దుకాణాలపై ఆకస్మికంగా దాడులు చేశారు, ఈ దాడుల్లో లెక్కలు చూపకుండా అనధికారికంగా నిల్వ ఉన్న కోట్ల రూపాయలు విలువచేసే కేజీల కొద్ది బంగారం, వెండిని కనుగొన్నారు, ఈ సందర్భంగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మాట్లాడుతూ...నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో కొందరు బంగారం దుకాణాలు నిర్వహిస్తున్న వారు చట్టబద్ధంగా ప్రభుత్వానికి చెల్లించవలసిన జీఎస్టీ మరి ఇతర పన్నులు చెల్లించకుండా అక్రమంగా వ్యాపారం చేస్తూ ప్రభుత్వానికి నష్టం చేస్తున్నారని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ కే. శ్రీనివాసరావుకు అందిన సమాచారం మేరకు వారి ఆదేశాలతో తాము గూడూరు పట్టణంలోని మానస జ్యువెలరీ, నికిత జ్యువెలరీ, శ్రావణ జ్యువెలరీ దుకాణాల్లో ఆకస్మికంగా సోదాలు నిర్వహించగా వారి రికార్డులలో చూపిన బంగారం వెండి నిల్వలకు సంబంధం లేకుండా కేజీల కొద్దీ బంగారు వెండి నిల్వలో వ్యత్యాసం ఉన్నట్టు గుర్తించామని ఆ వివరాలు ప్రకారం ఓ షాపులో 4 కేజీల బంగారం ఎక్కువగానూ,3.5 కిలోల వెండి ఎక్కువగానూ,, మరో దుకాణంలో 1.5 కేజీల బంగారం తక్కువగాను, 12 కేజీల వెండి ఎక్కువగాను, మరో




షాపులో 1.2 కేజీల వెండి ఎక్కువగా ఉన్నట్టు గుర్తించి ఈ బంగారం వెండిని సీజ్ చేసామని, ఈ వ్యత్యాసం ఉన్న నిల్వలకు సంబంధించి వారం లోపు సరైన రికార్డులు చూపించి తేడాలకు సంబంధించిన వివరణ ఇవ్వాలని, లేనియెడల జీఎస్టీ, సేల్ టాక్స్ ఎగ్గొట్టి నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం నిర్వహిస్తున్నందుకుగాను చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఇదే సమయంలో గూడూరులోని అనేక బంగారం దుకాణాల్లో వినియోగదారులను మోసం చేసే విధంగా 24 క్యారెట్ల బంగారం పేరు చెప్పి 18 క్యారెట్ల బంగారాన్ని అమ్మేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నట్టు తమకు సమాచారం వచ్చిందని బంగారం వ్యాపారులు చట్టానికి లోబడి నిబంధనల ప్రకారం వ్యాపారం చేసుకోవాలని వినియోగదారులను ప్రభుత్వాన్ని మోసం చేస్తే షాపులు సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలియజేశారు..ఎవరు ఈ మానస జ్యువెలరీ, నికిత జువెలరీ,శ్రవణ జ్యువెలరీ యజమానులు, ఎలా వీరిని కోట్ల రూపాయలు విలువ చేసే బంగారం వెండి అక్రమంగా నిల్వ చేశారు, వీరికి అక్రమ బంగారం వెండి ఎలా వస్తుంది?... ఎన్ని సంవత్సరాలుగా గూడూరు బంగారం దుకాణాల్లో మోసాలు చేస్తున్నారు... చట్టబద్ధంగా బంగారం కొనుగోలు చేయకుండా అడ్డదారుల్లో బంగారం కొనుగోలు చేయడం వల్ల ప్రభుత్వాలను ఎలా మోసం చేస్తున్నారు... 24 క్యారెట్ల బంగారం పేరుతో 18 క్యారెట్ల బంగారం ఎలా అమ్మేస్తున్నారు...

## చంద్రగిరిలో ఘనంగా ప్రపంచ నదుల దినోత్సవం..!

**కళ్యాణి డ్యాం వాగును పరిశుభ్రం చేసిన ఎంబియు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, ఎన్ సిసి కేడెట్లు..**



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: ప్రపంచ నదుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి సమీపంలోని శ్రీనివాసమంగాపురం వద్ద గురువారం పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా బృహత్తర స్వచ్ఛత కార్యక్రమం జరిగింది. మోహన్ బాబు యూనివర్సిటీ, నేషనల్ సర్వీస్ స్కీమ్ ( ఎన్ ఎస్ ఎస్ ) తిరుపతి 29వ బెటాలియన్ ఎన్ సి సి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్లీనింగ్ డ్రైవ్‌లో విద్యార్థులు, ఎన్ సి సికేడెట్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.?ఎంబియూ ప్రో-ఛాన్సలర్ మంచు విష్ణు పిలుపు మేరకు రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమంలో భాగంగా, కళ్యాణి డ్యాం వాగు బ్రిడ్జికి ఇరువైపులా దాదాపు 500 మీటర్ల మేర పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు పిచ్చి ముళ్ల పొదలను కేడెట్లు శ్రమదానం చేసి తొలగించారు. పరిసర ప్రాంతాలు మళ్లీ కొత్త శోభను సంతరించుకునేలా శ్రమించారు. ఈ సందర్భంగా ఎంబియూ వైస్ ఛాన్సలర్ పీవీ రమణ మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక రోజుతో ముగిసే కార్యక్రమం కాదని, పర్యావరణాన్ని, నదులను కాపాడుకోవాలనే ముందస్తు ప్రణాళికతో రెండు వారాల పాటు ప్రతిరోజూ కళ్యాణి డ్యాం వాగు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 29వ బెటాలియన్ ఎన్ సి సి కల్నల్ ఎన్.కే. సింగ్ మాట్లాడుతూ.. జీవనదులు, జల వనరులను కాపాడుకోవడమే ఈ స్వచ్ఛత కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్ తరాల మనుగడ కోసం నదులను, నీటి వనరులను శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నదులలో ప్లాస్టిక్ మరియు చెత్తాచెదారాన్ని పడేయకుండా, వ్యర్థాలను సరైన పద్ధతిలో విసర్జించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జల వనరుల సంరక్షణపై విద్యార్థులతో పాటు సమాజానికి ఒక బలమైన సందేశాన్ని అందించడమే తమ తాపత్రయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోహన్ బాబు యూనివర్సిటీ డిఎఫ్వో రవి శేఖర్, హెచ్ఓడి సివిల్ ఇంజనీరింగ్ డాక్టర్ ఎస్.ఎస్. మనుగుల, ఎన్.సి.సి గ్రూప్ కమాండర్ ఆఫీసర్ కల్నన్ విక్రమ్ ప్రసన్న, అడ్మిన్ ఆఫీసర్ లెఫ్ట్ లెన్ట్ కల్నన్ దివ్య సింగ్, యూనివర్సిటీ సిబ్బంది, ఎన్.సి.సి క్యాడెట్లు పాల్గొన్నారు.

## ఉప్పొంగుతున్న వాగులు.. అప్రమత్తమైన అధికారులు

**ఏలేరు, పెద్దేరులో ఉధృతంగా వరద ప్రవాహం**

**వాగుల వద్దకు వెళ్లొద్దని ప్రజలకు హెచ్చరిక**



ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో అడ్డతీగల మండలంలోని వాగులు, వంకలు ఉప్పొంగుతున్నాయి. ఏలేరు, పింజరకొండ పెద్దేరు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువులు, కాలువలు నిండిపోవడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వాగుల్లో వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు.రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో ప్రమాదకర ప్రాంతాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. వాగులు దాటేందుకు ఎవరూ సాహసించవద్దని, పర్యాటకులు జలపాతాల వద్దకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షాలు కొనసాగుతున్నందున అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, వరద ఉధృతి తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీ వైద్యుడు దుర్మరణం

**వర్షంలో రహదారి పక్కన పడిపోయిన వైద్యుడు.. ఉదయం గుర్తించిన గ్రామస్తులు**

**వెదుర్లకొండలో విషాదఛాయలు.. కుటుంబ సభ్యుల కన్నీరుమున్నీరు**



ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల

గంగవరం మండలం ఏటిపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అడ్డతీగల మండలం వెదుర్లకొండ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు బొంకు తామస్ (45) మృతి చెందారు. బుధవారం రాత్రి రాజమండ్రి నుంచి వెదుర్లకొండకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఏటిపల్లి సమీపంలో బైక్ అదుపుతప్పి రహదారి పక్కన పడిపోయింది. ఆ సమయంలో భారీ వర్షం కురుస్తుండటంతో ప్రమాదాన్ని ఎవరూ గుర్తించలేదు.గురువారం ఉదయం రహదారి పక్కన పడివున్న బైక్‌ను గమనించిన గ్రామస్తులు ప్రమాదం జరిగినట్లు గుర్తించి 108 సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది తామస్‌ను పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న గంగవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడు తామస్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. వెదుర్లకొండతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఆర్ఎంపీ వైద్యుడిగా సేవలందిస్తున్న తామస్ ఆకస్మిక మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు శుక్రవారం సెలవు

**జాతీయ డీ-వార్మింగ్ డే మరో రోజు నిర్వహిస్తాం**

**- జేసీ ప్రశాంత్ కుమార్**



ప్రజాభూమి ప్రతినిధి రంపచోడవరం,

పోలవరం జిల్లాలో తుఫాను, భారీ వర్షాల పరిస్థితుల నేపథ్యంలో శుక్రవారం జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నిర్వహించాల్సిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (డీ-వార్మింగ్ డే) కార్యక్రమాన్ని కూడా వాయిదా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో తుఫాను ప్రభావం, వర్షాల పరిస్థితులు అదుపులోకి వచ్చిన అనంతరం మరో రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు, చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. వాయిదా వేసిన నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించే తేదీని పరిస్థితులను సమీక్షించిన అనంతరం తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు.

# తుఫాను నేపథ్యంలో ఏజెన్సీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**11 మండలాల ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు సహాయక చర్యల్లో ముందుండాలి: ఎమ్మెల్యే శిరీషాదేవి**

ప్రజా భూమి, రాజవొమ్మంగి : తుఫాను తీరం దాటిన నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతంలో మరో రెండు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీషాదేవి కోరారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో పాటు కొండవాగులు, వాగులు, కాలువలు పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని సూచించారు. తుఫాను ప్రభావంతో ఏజెన్సీలోని పలు ప్రాంతాల్లో కొండవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వర్షాల కారణంగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగే ప్రమాదం, శిథిలావస్థలో ఉన్న ఇళ్లు కూలిపోయే అవకాశం ఉన్నందున ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. ముఖ్యంగా కొండవాగులు, వాగులు దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని 11 మండలాల ప్రజాప్రతినిధులు, ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యల్లో ముందుండాలని ఎమ్మెల్యే శిరీషాదేవి సూచించారు. వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన చోట అధికారులతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. తన ఫోన్ ద్వారా అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీషాదేవి, గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులను తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఎక్కడైనా వరద ఉధృతి



అకస్మాత్తుగా పెరిగినా, రాకపోకలకు అంతరాయం ఏర్పడినా, విద్యుత్ స్తంభాలు పడిపోయినా, ఇళ్లు దెబ్బతిన్నా లేదా ఇతర నష్టం సంభవించినా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు తనకు కూడా సమాచారం అందించాలని ఆమె ప్రజాప్రతినిధులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే అధికారుల సూచనల మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలేందుకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. రాత్రి వేళల్లో వర్షాలు, వరద ఉధృతి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గ్రామంలో పరిస్థితులను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే శిరీషాదేవి కోరారు. మరో రెండు రోజుల పాటు వర్షాల హెచ్చరిక ఉన్నందున ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాలని, వాగులు, కొండవాగులు, లోతట్టు ప్రాంతాల వద్దకు వెళ్లకుండా కుటుంబ సభ్యులను కూడా జాగ్రత్తగా ఉంచాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# పారిశ్రామికవేత్తల్లో స్ఫూర్తి-సీఎం

- ఆంధ్రప్రదేశ్‌కు ఖ్యాతి తెచ్చేలా విశాఖ పెట్టుబడుల సదసు
- ఎంఎస్ఎంఈలకు ప్రాధాన్యతనిచ్చేలా 5 ప్రాంతాల్లో 5 రీజినల్ కాన్ఫరెన్సులు
- పార్టనర్షిప్ సమ్మిట్-2026 సన్నాహకాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- 30 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకూ శంకుస్థాపన

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:లి పార్టనర్షిప్ సమ్మిట్-2026కు సన్నాహకంగా రాష్ట్రంలో ఐదు ప్రాంతాల్లో 5 రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, అనంతపురం, తిరుపతిలో రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని, ప్రాజెక్టులకు ఎంవోయూలు జరగాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఆయా ప్రాంతాల ప్రత్యేకతలు, పెట్టుబడి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని చర్చలు నిర్వహించాలన్నారు. విశాఖపట్నంలో నవంబర్ 12, 13 తేదీల్లో నిర్వహించనున్న 31వ సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్-2026కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సన్నాహక కార్యక్రమాలపై గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. భాగస్వామ్య సదస్సు కేవలం ఎంవోయూల కోసం కాకుండా... ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తినింపేలా, ఏపీ బ్రాండింగ్ మరింత పెరిగేలా నిర్వహించాలన్నారు. అలాగే పెట్టుబడులతో పాటు... మిగిలిన అంశాలపైనా సదస్సులో చర్చ జరగాలన్నారు.

ఎంట్రప్రెన్యూర్లను తీర్చిదిద్దేలా పాఠ్యాంశాలు

ప్రతీ రీజినల్ కాన్ఫరెన్స్‌లో ఎంఎస్ఎంఈ షోకేస్ పేరుతో ప్రోత్సాహం అందించాలని సీఎం సూచించారు. అలాగే, స్టార్టప్‌లకు పెట్టుబడులు పెట్టేవారి కోసం వినూత్నంగా షార్క్ ట్యాంక్ అనే విధానాన్ని ప్రవేశ పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను రీజినల్ కాన్ఫరెన్సులకు అనుసంధానం చేయాలన్నారు. భాగస్వామ్య సదస్సుకు ముందుగానే మరో 30 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన జరిగేలా కార్యాచరణ చేపట్టాలని చెప్పారు. పాఠశాల విద్యార్థులు స్టార్టప్ ఆలోచనలు చేసేలా రీజినల్ సమ్మిట్ ఉండాలని, 7వ తరగతి నుంచే విద్యార్థులకు ప్రేరణ ఇచ్చేలా ఎంట్రప్రెన్యూర్షిప్‌కు సంబంధించి పాఠ్యాంశాలు ప్రవేశ పెట్టాలన్నారు. 'ఇన్వెస్ట్ కడప' తరహా కార్యక్రమాలను అన్ని జిల్లాల్లోనూ నిర్వహిస్తే మరింతగా పెట్టుబడులను ఆకర్షించ వచ్చన్నారు.

వేగంగా పెట్టుబడుల గ్రౌండింగ్



సమ్మిట్‌కు ముందు రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న పెట్టుబడుల ప్రతిపాదనలను వేగంగా కార్యరూపంలోకి తీసుకురావడం, గతంలో కుదిరిన ఎంవోయూలను కన్వర్ట్ చేయడం, ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టులను గ్రౌండ్ చేయడం, రీజినల్ కాన్ఫరెన్సుల ద్వారా కొత్త పెట్టుబడులను ఆకర్షించడం వంటి అంశాలపై సమీక్షలో ప్రధానంగా చర్చించారు. అలాగే, ప్రస్తుత పెట్టుబడుల స్థితిగతులను ముఖ్యమంత్రి పరిశీలించారు. అక్టోబర్ చివరి నాటికి పెట్టుబడి ప్రతిపాదనల్లో 80 శాతం కన్వర్ట్ చేయాలని..., కన్వర్ట్ అయిన ప్రాజెక్టుల్లో 75 శాతం గ్రౌండింగ్ చేసే లక్ష్యంతో శాఖలు పనిచేయాలని సీఎం నిర్దేశించారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో రూ.22.57 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 714 ప్రాజెక్టులకు ఎంవోయూలు కుదిరాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వీటిలో రూ.16.6 లక్షల కోట్ల విలువైన 473 ప్రాజెక్టులు కన్వర్ట్ అయ్యాయని చెప్పారు. కన్వర్ట్ అయిన ప్రాజెక్టుల్లో ఇప్పటికే 247 ప్రాజెక్టులు గ్రౌండింగ్ జరిగినట్టు తెలిపారు.

రీజినల్ కాన్ఫరెన్స్‌ల షెడ్యూల్

అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 26 వరకు రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించనున్నారు. ముందుగా విశాఖపట్నంలో అక్టోబర్ 7న ఏఐ, డేటా సెంటర్లు, ఐటీ -- ఫిన్ టెక్, సెమికండక్టర్స్, జీసీసీ, ఫార్మా, మెడ్ టెక్ ఫోకస్‌గా కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. అక్టోబర్ 12న కాకినాడలో మారిటైమ్, షిప్ బిల్డింగ్, కెమికల్స్, గ్రీన్ హైడ్రోజన్, అమోనియా, ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు ప్రయార్టీ ఇవ్వనున్నారు. ఇక అక్టోబర్ 16న గుంటూరులో గవర్నెన్స్, క్యాపిటల్ సిటీ డెవలప్మెంట్, అర్బన్ ఇన్ఫ్రా, క్వాంటం వ్యాలీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పైన... అక్టోబర్ 23న అనంతపురంలో ఏరో స్పేస్, డిఫెన్స్, ఆటోమోటివ్, నేచురల్ ఫార్మింగ్, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, రిన్యువబుల్ ఎనర్జీ.... అక్టోబర్ 26న తిరుపతిలో టూరిజం, హాస్పటాలిటీ, ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్, సెమి కండక్టర్, అడ్వాన్స్డ్ మెటీరియల్స్, ఆటోమోటివ్, స్పేస్, ఫుట్ వేర్ రంగాలకు ప్రాధాన్యతనిస్తూ రీజినల్ కాన్ఫరెన్సులు జరగున్నాయి. రీజినల్ కాన్ఫరెన్స్‌లోనే ఎంవోయూలు చేసుకునేలా ఈసారి మార్పులు చేశారు... ప్రధానమైన కొన్ని ప్రాజెక్టుల ఎంవోయూలు సమ్మిట్‌లో చేసుకోవాలని... వివిధ అంశాలపై చర్చలకు ప్రాధాన్యతనిచ్చేలా అలాగే విశాఖ సదస్సు చేపట్టాలని నిర్ణయించారు.

దేశీయ, అంతర్జాతీయ రోడ్‌షోలతో ప్రచారం

సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026కు పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ ప్రతినిధులను ఆకర్షించేందుకు ఇప్పటికే దేశీయ, అంతర్జాతీయ రోడ్‌షోలు నిర్వహిస్తున్నారు. దేశీయంగా చెన్నై, కోయంబత్తూరు, బెంగళూరు నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించగా, సెప్టెంబర్ 25న అహ్మదాబాద్, సెప్టెంబర్ 28న హైదరాబాద్, సెప్టెంబర్ 30న ముంబైలో రోడ్‌షోలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయంగా సింగపూర్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, తైవాన్‌లలో రోడ్‌షోలు పూర్తయ్యాయి. సెప్టెంబర్ 29--అక్టోబర్ 1 మధ్య స్వీడన్‌లో, అక్టోబర్ 13--14 తేదీల్లో జపాన్‌లో, అక్టోబర్ 15--16 తేదీల్లో చైనాలో రోడ్‌షోలు నిర్వహించనున్నారు. ఇప్పటికే 11 మంది అంతర్జాతీయ మంత్రులు, 26 మంది అంతర్జాతీయ స్పీకర్లు, 21 దేశాల ప్రతినిధులు భాగస్వామ్య సదస్సుకు ఖరారయ్యారు. మరింత అంతర్జాతీయ, దేశీయ భాగస్వామ్యం కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. సింగపూర్, కంబోడియా, మయన్మార్, స్లోవాక్ రిపబ్లిక్, లిథువేనియా, బల్గేరియా, మారిషస్, బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, గ్వాటెమాలా, మొజాంబిక్ తదితర దేశాల నుంచి మంత్రులు, ప్రతినిధులు ఈసారి హాజరవుతున్నారు. ఈసారి 'ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్, థాట్ లీడర్షిప్' ప్రధాన థీమ్‌గా నిర్ణయించారు.

అక్టోబర్ 8న న్యూఢిల్లీలో కర్టెన్ రైజర్

సమ్మిట్‌కు ముందు అక్టోబర్ 8న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించనున్నారు. దౌత్యవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులు, మీడియా సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుంది. మరోవైపు విశాఖలోని కాపులుప్పాడలో నిర్మించ తలపెట్టిన కన్వెన్షన్ సెంటర్.... భవిష్యత్‌లో మిగిలిన అవసరాలకు వినియోగించుకునేలా ఉండాలని సీఎం అధికారులకు సూచించారు. రాజమహేంద్రవరంలో కన్వెన్షన్ సెంటర్ గోదావరి పుష్కరాల కన్నా ముందే పూర్తి కావాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే అమరావతి, తిరుపతి, అనంతపురం కన్వెన్షన్ సెంటర్ల డిజైన్లు కూడా ప్రత్యేకంగా నిలిచేలా ఉండాలన్నారు.

## బీసీ బిడ్డలను కంటికి రెప్పలా కాపాడాలి-మంత్రి సవిత

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతిలి : ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలతో బీసీ సంక్షేమ శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని, బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకునే విద్యార్థులను కంటికి రెప్పలా చూసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. వ్యాధులు ప్రబలకుండా హాస్టళ్లు, గురుకులాల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, విద్యార్థులు అస్వస్థతకు గురైతే తక్షణమే మెరుగైన విద్యమందించాలని స్పష్టంచేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, పలువురు కార్పొరేషన్ల చైర్మన్లతో మంత్రి సవిత గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణకు మంత్రి సవిత కీలక ఆదేశాలు జారీచేశారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో బీసీ సంక్షేమ శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ, విద్యార్థుల యోగా క్షేమాలను గమనిస్తూ ఉండాలన్నారు. వేడి, తాజా ఆహారం మాత్రమే అందించాలని స్పష్టంచేశారు. బయట ఆహారాన్ని లోపలికి రానివ్వొద్దని, కాచి చల్లార్చిన నీటి మాత్రమే అందివ్వాలని తెలిపారు. హాస్టళ్లు, గురుకులాల చుట్టు పక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, వ్యాధులు ప్రబలక ముందే ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు.

# ప్రజాభూమి

పోలవరం

శుక్రవారం, సెప్టెంబర్ 25, 2026 11


## భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు

❖ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన పీవో ❖ తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో పీవో సమీక్ష సమావేశం ❖ డివిజన్ స్థాయిలో, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు ❖ ప్రతి మండలానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లను నియమించిన పీవో ❖ వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణీలపై ప్రత్యేక దృష్టి





ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.

చింతూరు డివిజన్ పరిధిలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, రానున్న రోజుల్లో వరదలు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఐటీడీఏ చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నోక్వాల్, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలను పటిష్టంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో గురువారం ప్రాజెక్ట్ అధికారి శుభం నోక్వాల్ వీఆర్ పురం మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో కురుస్తున్న భారీ వర్షాలు, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వరద ప్రభావం, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, ప్రజల రాకపో కలు, రహదారులు, వంతెనలు, తాగు నీరు, విద్యుత్, వైద్య సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. వరద పరిస్థితులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయి సిబ్బందితో నిరంతర సమన్వయం చేసుకోవాలని ప్రాజెక్ట్ అధికారి సూచించారు. ముఖ్యంగా వరద ప్రభావానికి గురయ్యే గ్రామాలు, లోతట్టు ప్రాంతాలు, నదు లు, వాగులు, కాలువలకు సమీపంలో ఉన్న నివా స ప్రాంతాలు, ప్రధాన రహదారులు, వంతెనలు, ప్రజల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మండల స్థాయిలో అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండి, పరిస్థితులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. చిన్న సమస్య కూడా పెద్ద సమస్యగా మారకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితుల్లో శాఖల మధ్య సమన్వయంతో తక్షణ స్పందన ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మండలానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లను నియమించి, సంబంధిత మండల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ వరద పరిస్థితులను నిశితంగా పర్యవేక్షించేలా చర్యలు చేపట్టారు. డివిజన్ స్థాయిలో, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, వరదలు, రహదారి అంతరాయాలు, ప్రజల అత్యవసర అవసరాలు, ఇతర సమస్యలపై సమాచారం అందిన వెంటనే సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.

**వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి..** వరదల సమయంలో ప్రజలకు వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులను తగినంతగా అందుబాటులో ఉంచాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు అత్యవసర వైద్య సేవలకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.

**గర్భిణీలపై ప్రత్యేక దృష్టి..** వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పరిస్థితి మరింత తీవ్రతరం కాకముందే అవసరమైన గర్భిణీలను సురక్షిత ప్రాంతాలకు లేదా సమీపంలోని ఆరోగ్య కేంద్రాలకు తరలించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**ఆశా కార్యకర్తలు అప్రమత్తం చేయండి..** ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలను అప్రమత్తం చేసి గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర బలహీన వర్గాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, అత్యవసర పరిస్థితులు లేదా వైద్య అవసరాలు ఎదురైన వెంటనే వైద్య, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు.

**గ్రామ పంచాయతీల వారీగా ప్రత్యేక పర్యవేక్షణ** ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారులను నియమించి, వారికి కేటాయించిన గ్రామ పంచాయతీలలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, రెవెన్యూ, వైద్య, పోలీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అవసరమైన సహాయాన్ని తక్షణమే అందించాలన్నారు.

**ప్రజల రాకపోకలపై ప్రత్యేక నిఘా..** వర్షాలు, వరదల కారణంగా రహదారులు, వంతెనలపై ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజల రాకపోకలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నీటి ప్రవాహం పెరిగిన ప్రాంతాల్లో ప్రజలు ప్రమాదకరంగా రాకపోకలు సాగించకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు.

**అన్నవరం వంతెన పరిశీలన..** వీఆర్ పురం తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం అనంతరం ప్రాజెక్ట్ అధికారి అన్నవరం వంతెనను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. వంతెనపై నీటి ప్రవాహం, ప్రజల రాకపోకలు, రహదారి పరిస్థితి, భద్రతా చర్యలను పరిశీలించారు. వరద పరిస్థితుల్లో ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించేలా అవసరమైన రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సమయంలో ప్రజల రాకపోకలను నియంత్రించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**శబరి వంతెన వద్ద శబరి గోదావరి సంగమ ప్రాంతం పరిశీలన..** వీఆర్ పురం, కూనవరం మండల మధ్యగల వంతెన వద్దకు పీవో చేరుకుని శబరి, గోదావరి నదుల సంగమ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడి నీటిమట్టం, వరద ప్రవాహం, నదుల సంగమ ప్రాంతంలో పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.

సంబంధిత అధికారులను అడిగి తాజా నీటిమట్టాలు, వరద ప్రవాహం, పరిసర ప్రాంతాల పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నీటిమట్టం పెరుగుతున్న సందర్భంలో ప్రభావితమయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.



## తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధం

### ప్రజలు అప్రమత్తంగా ఉండండి పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి రంపచోడవరం :-

పోలవరం జిల్లాలోని ప్రజలు వర్షాలు తగ్గేవరకు అప్రమత్తంగా ఉండి ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్వలు దాటువద్దని పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురు వారం మారేడుమిల్లి నుండి గుర్తేడు వెళ్లే రహదారి పై రాకపోకలకు అంతరాయం కలిగిన ప్రాంతాన్ని జాయింట్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వలన భారీ వర్షాలు, తుఫాను ముప్పు నేపథ్యంలో పోలవరం జిల్లాలో ప్రజలకు ఎప్పటికప్పుడు సహాయక చర్యలు ఏర్పాటు చేసే విధంగా అధికారులను, సిబ్బందిని ఎక్కడికక్కడ సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పోలవరం జిల్లాలోని ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాలలోని కాల్వలు పొంగె ప్రమాదం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు రాకుండా అదేవిధంగా ఎట్టి పరిస్థితుల్లోనూ కాలువలు దాటువద్దని ఆయన తెలిపారు . భారీ వర్షాల కారణంగా మారేడుమిల్లి నుండి గుర్తేడు వెళ్లే రహదారిలో రాకపోకలకు అంతరాయం ఏర్పడిన ప్రాంతంలో ప్రయాణికులకు ఏటువంటి ఇబ్బందులు కలక్కుండా యుద్ధ ప్రాతిపాదికన క్లియరెన్స్ పనులను చేపట్టి రాకపోకలకు పునరుద్ధించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.పోలవరం జిల్లాలోని ఎక్కడైనా రాకపోకలకు ఇబ్బందులు తలెత్తిన వెంటనే కంట్రోల్ రూమ్ కు సంప్రదించాలని ఆయన అన్నారు.భారీ వర్షాలు తుఫాను ప్రభావం ఉన్నందువలన అధికారులు 24x7 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. అదేవిధంగా మారేడుమిల్లి గ్రామంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. భారీ వర్షాలు కారణంగా పోలవరం జిల్లాలోని వివిధ గ్రామాలలో ఎలాంటి నష్టం కలిగిన కమాండ్ కంట్రోల్ రూమ్ కి సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అదేవిధంగా బోదులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించి ఎప్పటికప్పుడు వైద్యాధికారులు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. ఈ ఆసుపత్రికి వచ్చిన రోగులకు వెంటనే స్పందించి వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు సంబంధించిన మందులు అందజేయాలని ఆయన అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు ఎంతమంది అవుట్ పేషెంట్లు వచ్చుచున్నది, ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది ఆరా తీసి వివిధ రకాలైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టాలని ఆయన అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది ఆయన ఆరా తీసి దస్త్రాలను పరిశీలించారు. అనంతరం మారేడుమిల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలోని బాల బాలికలకు తుఫాను కారణంగా సెలవు ఇచ్చిన నేపథ్యంలో అంగన్వాడి పిల్లల ఇండ్లకు వెళ్లి ఈ రోజుకు సంబంధించిన ఆహార పదార్థాలు ఇండ్లకు వెళ్లి అందజేయాలని ఆయన అన్నారు.అనంతరం రంపచోడవరం మండలంలోని రంపచోడవరం నుండి రంప వెళ్లే సీత పల్లి కాలువ ఉధృతంగా ప్రవహిస్తున్న దృశ్యాన్ని పరిశీలించారు. అదేవిధంగా ఈ కాలవ తగ్గే వరకు రంపచోడవరం నుండి రంప మీదుగా వెళ్లే గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ కాల్వ దాట వద్దని ప్రజలను ఆయన కోరారు.ఈ తుఫాను కారణంగా భారీ వర్షాలు తగ్గేవరకు పోలవరం జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రజలను జాయింట్ కలెక్టర్ కోరారు. తుఫానుకు భారీ వర్షాలకు సంబంధించిన అత్యవసర సేవలకు రంపచోడవరం లోని టోల్ ఫ్రీ నెంబర్లు 18004252531, 08864243561, 6300 772025, చింతూరు ఐటీడీఏ టోల్ ఫ్రీ నెంబర్ 9490026387,8121729228 నెంబర్లకు సంప్రదించగలరని జాయింట్ కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ వారి వెంట తాసిల్దార్లు సిహెచ్. బాలాజీ,అమ్మాజీ. ఎంపీడీవోలు ప్రసాద్, శ్రీనివాసరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సిహెచ్ నిర్మల, ఏసుబాబు, వీఆర్వో చిన్న రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వరదనీటితో కాలువలు, వాగులు ఉధృతంగా ప్రవాహం





ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం

మండల ప్రజలకు పోలీసు వారి హెచ్చరిక మండలంలోని చెరువులు కాలువలు, వాగులు వరదనీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నది కావున అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలియజేస్తున్నామని, స్థానిక ఎస్ఐ సాదిక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఈ వర్షాల సమయంలో చేపలు వేటకు వెళ్లి మీ విలువైన ప్రాణాలను పోగొట్టుకునేలా చేసుకోవద్దని, అన్నవరం వాగు సీతంపేట వాగు, జల్లివారి గూడెంలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి కావున ఇటువంటి పరిస్థితుల్లో పోలీసువారికి, రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని మండల ప్రజలను కోరారు.

## మండల పరిషత్ పాలకవర్గానికి ఘన సన్మానం

### పదవీకాలం ముగిసిన సందర్భంగా ప్రజాప్రతినిధులకు ఆత్మీయ వీడ్కోలు



ప్రజా భూమి రాజవొమ్మంగి:

రాజవొమ్మంగి మండల పరిషత్ పాల కవర్గం పదవీకాలం బుధ వారంతో ముగిసింది. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులకు ఘన సన్మానం, ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవీకాలం పూర్తిచేసుకున్న ప్రజాప్రతినిధులను అధికారులు, వైసీపీ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, వైస్ ఎంపీపీ జర్రా రాజేశ్వరి, లబ్బర్తి ఎంపీటీసీ గొల్లపూడి పెద్ది రాజు, కనిగిరి గంగాదుర్గ, నిర్మలాదేవి, అచియమ్మ, లోవలక్ష్మి, కో-ఆప్టెడ్ మెంబర్ కామేష్‌లను ఘనంగా సన్మానించారు.పాలకవర్గం పదవీకాలంలో మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు తమవంతు కృషి చేశారని పలువురు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ఆయా ప్రాంతాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరిశ్వరరావు, తహసీల్దార్ స్వామి పాల్గొని పాలకవర్గ సభ్యులను అభినందించారు. అలాగే వైసీపీ నాయకులు సింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, నాగులాపల్లి కుశరాజు, కనిగిరి దుర్గాప్రసాద్, దాట్ల వెంకటేష్‌రాజు, కనిగిరి వీరబాబు తదితరులు పాల్గొని ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానించారు.పదవీకాలం ముగిసినా ప్రజలతో ఉన్న అనుబంధం కొనసాగాలని, భవిష్యత్తులోనూ ప్రజా సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. ఒకే వేదికపై మండల పరిషత్ పాలకవర్గ సభ్యులను సత్కరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పదవీకాలం ముగింపు సందర్భంగా నిర్వహించిన ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమం సందడిగా, ఆత్మీయ వాతావరణంలో జరిగింది.



## కుంభవృష్టి సృష్టించిన బీభత్సం

❖ పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు ❖ కల్వర్టులు, సప్టాలు పైనుంచి పొంగి పొర్లుతున్న వరద ఉధృతి..సంభించిన జనజీవనం ❖ వందలాది ఎకరాల వరి పంట నీటమునక ❖ ప్రమాదకర స్థాయిలో పొంగుతున్న అన్నవరం వాగు ❖ తుఫాన్ బీభత్సంను ఎదుర్కొనేందుకు అప్రమత్తమైన అధికారులు

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం

నాలుగు రోజులుగా గాలి వానతో అతి భారీ వర్షం కురిసి ఏజెన్సీని అతలాకుతలం చేసింది, మండలం తో పాటు మండలానికి ఎగువ ప్రాంతాల్లోను, కొండల గుట్టల్లోను ఎడతెరిపిలేని భారీ వర్షం కురి సింది. కురిసిన ఈ భారీ వర్షం ప్రభావం వల్ల వాగులు వంకలు పొంగి ఉధృతంగా ప్రవచిస్తున్నాయి, పలుచోట్ల రోడ్లపై వరద నీరు అతి భారీగా ప్రమాదకరస్థాయిలో ప్రార్థిస్తున్నాయి. మండలంలోని తుష్టివారి గూడెం అడవి వెంకన్న గూడెం గ్రామాల మధ్య వాగు ఉదృతంగా చపట్టా పై నుంచి ప్రవహించింది, అదేవిధంగా అన్నవరం ఉమ్మడివరం గ్రామాల మధ్య వాగు ఉగ్రరూపం దాల్చి కల్వర్టు పై నుంచి పొంగి చాల ఉదృతంగా ప్రవహించింది, అలాగే అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి మొద్దుల గూడెం గ్రామం వద్ద చెరువు లోకి నీరు చేరుకొని, చెరువు కూడా నిండి పోయి పొంగిపోవటం వల్ల, వరద నీరు మోద్దుల గూడెం, సీతం పేట గ్రామాల మధ్య గల చపట్టా పైనుంచి అతి భారీగా వరద నిరు ప్రవహించింది. అదేవిధంగా మండలంలోని తెల్లవారి గూడెం, కుంజవారి గూడెం తదితర గ్రామాల వద్ద కురిసిన భారీ వర్షానికి ఉధృతంగా వాగులు పొంగి రోడ్ల పైనుంచి ప్రవహించాయి. బీభత్సాన్ని సృష్టించిన అతి భారీ వర్షం ప్రభావం వల్ల చాలా చోట్ల రోడ్లు పైనుంచి, కల్వర్టుల పైనుంచి ఉదృతంగా ప్రవహించటం వల్ల ప్రజల రాక పోకలకు ఆటంకం ఏర్పడింది. అదేవిధంగా పడిన ఈ కుంభ వర్షానికి జనజీవనం స్తంబించటమే కాకుండా, వందలాది ఎకరాల వరి పంట వర్షపు నీటిలో మునిగి పోయి, పంటలు దెబ్బతిన్నాయి, దీంతో రైతన్నల నడ్డి విరిగి నట్టయింది. మొత్తం మీద అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షం సృష్టించిన బీభత్సంతో మండల ప్రజలు నానా అవస్థలు పడుతూ, అన్నవరం వాగు వద్ద ఉదృతంగా కల్వర్టు పై నుంచి ప్రవహిస్తున్న ప్రమాదకర వాగు వద్ద రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు ఎవరిని వరదను దాటకుండా పహారా కాస్తున్నారు. కురుస్తున్న ఈ భారీ వర్షాలకు జనజీవనం పూర్తిగా స్తంభించింది, అత్యవసర పరిస్థితుల్లో అతినే తప్పా ఎవరు బయటకు రావటంలేదు, ఈ తుఫాను ప్రభావంను ఎదుర్కొనేందుకు, జిల్లా కలెక్టర్, చింతూరు ఐటీడీఏ పీవో శుభమ్ నొక్వాల్ అన్ని మండలాల్లో అధికారులను అప్రమత్తం చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.







## భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ముందస్తు సన్నద్ధతతో పనిచేయాలి



❖ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ కె దినేష్ కుమార్ ❖ కట్‌ఆఫ్ ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రాంతాలపై నిరంతర నిఘా ❖ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సమన్వయంతో చర్యలు:- కలెక్టర్ కె. దినేష్ కుమార్

ప్రజభూమి ప్రతినిధి, రంపచోడవరం

జిల్లాలో భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు పూర్తి ముందస్తు సన్నద్ధతతో పనిచేయాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదే శించారు. గురువారం ఉదయం జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, చింతూరు పీవో/సబ్ కలెక్టర్ శుభం నొక్వల్, ఆర్డీవో కె. స్వాతి, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులతో అత్యవసర సేవల నేపథ్యంలో సెలవులో ఉన్న కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాలు, వరద పరిస్థితి, పునరావాసం, సహాయక చర్యలపై సమీక్షించారు. గత 24 గంటల్లో ఉదయం 8.30 గంటల నుంచి ఈరోజు ఉదయం 8.30 గంటల వరకు జిల్లాలో సగటున 109 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. గోదావరిలోకి 12 నుంచి 14 లక్షల క్యూసెక్కుల, శబరి లోకి సుమారు 4 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో నదీ ప్రవాహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.26 నుంచి 28 మధ్య ప్రత్యేక అప్రమత్తతఈ నెల 26 నుంచి 28 మధ్య వరద తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున చివరి నిమిషంలో ఏర్పాట్లు చేయకుండా ఇప్పటి నుంచే అవసరమైన చర్యలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా శబరి పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, కట్‌ఆఫ్ అయ్యే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు.ప్రమాదకర , కట్‌ఆఫ్ ప్రాంతాలు, వాగుల వద్ద పోలీసు, రెవెన్యూ సిబ్బందితో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, అవసరమైన చోట హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు వాగులు, వరద ప్రవాహాలు, ప్రమాదకర రహదారులు దాటకుండా కట్టడి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.పునరావాస కేంద్రాలు ముందుగానే సిద్ధం చేయాలి వరద ముప్పు ఉన్న ప్రాంతాల ప్రజలను అవసరమైన సమయంలో ఆలస్యం లేకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.రంపచోడవరం పరిధిలో 15 ప్రాంతాల్లో 17 పునరావాస కేంద్రాలను గుర్తించి 22 గ్రామాలను కవర్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కేంద్రాల నిర్వహణకు పంచాయతీ ప్రత్యేక అధికారులను సమగ్ర బాధ్యతలతో నియమించినట్లు వివరించారు.ప్రతి పునరావాస కేంద్రానికి బాధ్యత వహించే అధికారి ఎవరో స్పష్టంగా ఉండాలని, కేంద్రంలో ప్రజలు చేరుకునే సమయానికి ముందే తాగునీరు, ఆహారం, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.విఆర్. పురం మండలంపై ప్రత్యేక దృష్టివరద ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్న విఆర్. పురం మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులు ఆదేశించారు. రేఖపల్లి, పరిసర ప్రాంతాల్లోని ప్రజల తరలింపు, పునరావాసం, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.విఆర్. పురం, కూనవరం మండలాల్లో అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు పడవలను సిద్ధంగా ఉంచాలని, అవసరమైన సహాయక బృందాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.వైద్య, పారిశుధ్య సేవలు అందుబాటులో ఉంచాలిగర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు తదితరుల వివరాలను ముందుగానే సేకరించి, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. పునరావాస కేంద్రాల్లో వైద్య బృందాలు, మొబైల్ వైద్య బృందాలు, మందులు, పారిశుధ్య సామగ్రి, అత్యవసర నిల్వలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. శాఖల సమన్వయంతో నిరంతర సేవలుపోలీసు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లు పూర్తిస్థాయిలో పనిచేస్తూ క్షేత్రస్థాయి సమాచారాన్ని వెంటనే ఉన్నతాధికారులకు చేరవేయాలని సూచించారు.విద్యుత్, వైద్య సేవలకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పాఠశాలలను పునఃప్రారంభించే ముందు భవనాల భద్రతను పూర్తిస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.క్షేత్రస్థాయి పరిస్థితులపై నిరంతర నిఘా ఉంచుతూ, సమాచారం సకాలంలో అందించి సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. డీ సి హెచ్ ఎస్ చింతూరు డివిజన్ పరిధిలో అందుబాటులో ఉండాలని, ఎప్పటి కప్పుడు పరిస్థితు లను అంచనావేసి తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి సమాచారం సకాలంలో అందించాలి: జాయింట్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, శాఖాధిపతులతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిస్థితులకు సంబంధించిన సమాచారాన్ని కంట్రోల్ రూమ్, ప్రాజెక్టు నిర్వహణ బృందానికి క్రమం తప్పకుండా అందించాలని ఆదేశించారు. ప్రతి మండలం నుంచి వర్షపాతం, వరద పరిస్థితి, కట్‌ఆఫ్ ప్రాంతాలు, రహదారుల పరిస్థితి, పునరావాస కేంద్రాల్లోని ప్రజల వివరాలతో పరిస్థితి నివేదికను సిద్ధం చేయాలని సూచించారు.గత అనుభవాల ఆధారంగా ముందుగా కట్‌ఆఫ్ అయ్యే అవకాశం ఉన్న ప్రాంతాలు, ప్రస్తుతం కట్‌ఆఫ్ అయిన ప్రాంతాలు వేర్వేరుగా గుర్తించి వివరాలు పంపాలని తెలిపారు. అవసరమైన చోట పోలీసు, రెవెన్యూ సిబ్బందిని నియమించి వారి సంఖ్యతో సహా వివరాలు నమోదు చేయాలని సూచించారు.అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, అవసరమైన సమాచారాన్ని ఫొటోల తో సహా గంటకోసారి లేదా పరిస్థితిని బట్టి అరగంటకోసారి అందించాలని స్పష్టం చేశారు.

ప్రజాభూమి

జనరల్

శుక్రవారం, సెప్టెంబర్ 25, 2026



# మచిలీపట్నానికి పూర్వ వైభవం తీసుకురానున్న గోవా షిప్‌యార్డ్



❖ రూ.8 వేల కోట్ల పెట్టుబడితో 400 ఎకరాల్లో భారీ నౌకా నిర్మాణ పరిశ్రమ ❖ సుమారు 10 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు ❖ పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేస్తాం: మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

సెప్టెంబరు 24మచిలీపట్నంలో గోవా షిప్‌యార్డ్ సంస్థ ఆధ్వర్యంలో రూ. 8వేల కోట్ల పెట్టుబడితో 400 ఎకరాల్లో భారీ నౌకా నిర్మాణ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో మచిలీపట్నానికి తిరిగి పూర్వ వైభవం రానుందని, స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. గురువారం మధ్యాహ్నం మచిలీపట్నంలోని రహదారులు, భవనాల శాఖ అతిథి గృహంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం పోర్టుకు అనుబంధంగా గోవా షిప్‌యార్డ్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మచిలీపట్నంలో వందల సంవత్సరాలుగా నౌకల నిర్మాణం జరిగిన చారిత్రక నేపథ్యం ఉందని, కొంత కాలంగా నిలిచిపోయిన నౌకా నిర్మాణ కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కావడం సంతోషకరమని అన్నారు.గోవా షిప్‌యార్డ్ సంస్థ 400 ఎకరాల్లో యుద్ధ నౌకలు, కోస్ట్‌గార్డ్ పడవలు, ఇతర నౌకల నిర్మాణానికి భారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. షిప్‌యార్డ్‌కు అనుబంధంగా యాన్సిలరీ యూనిట్లు ఏర్పాటుతో మరో రూ.3 వేల నుంచి రూ. 4 వేల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. సంస్థ ప్రతిపాదించిన ప్రకారం అవసరమైన ప్రభుత్వ అనుమతులు, మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేసి రెండు సంవత్సరాల్లో ఉత్పత్తి ప్రారంభించేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గతంలో కొన్ని కారణాలతో ప్రాజెక్టు విషయంలో అనిశ్చితి ఏర్పడినప్పటికీ యువనేత మంత్రి నారా లోకేష్ చొరవతో గోవా షిప్‌యార్డ్ మళ్లీ మచిలీపట్నానికి రావడం సాధ్యమైందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.స్వాతంత్ర్యం అనంతరం మచిలీపట్నంలో ఇంత భారీ పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటు కావడం జిల్లాకు కీలక పరిణామమని మంత్రి అన్నారు. గతంలో భారత్ సాల్ట్ రిఫైనరీ వంటి పరిశ్రమలు మచిలీపట్నంలో ఏర్పడి వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని, ఇప్పుడు గోవా షిప్‌యార్డ్ ఏర్పాటు మరిన్ని పరిశ్రమల రాకకు నాంది కానుందని తెలిపారు. మచిలీపట్నం పోర్టు అభివృద్ధి పనులను కూడా ప్రభుత్వం వేగవంతం చేసిందని మంత్రి తెలిపారు. బెర్తుల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, డ్రెడ్జింగ్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. పోర్టు, షిప్‌యార్డ్, అనుబంధ పరిశ్రమల అభివృద్ధితో మచిలీపట్నం భవిష్యత్తులో కీలక పారిశ్రామిక కేంద్రంగా ఎదిగే అవకాశం ఉందన్నారు.రానున్న పరిశ్రమల్లో స్థానిక యువత, మహిళలకు భాగస్వామ్యం చేసేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తామని మంత్రి తెలిపారు. ఉద్యోగ అవకాశాలతో పాటు స్థానికులు స్వయం ఉపాధి, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తామని చెప్పారు. పెద్ద పరిశ్రమలకు అనుబంధంగా స్థానికులు పెట్టుబడులు పెట్టేందుకు ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేసి, ఉత్పత్తుల తయారీకి అవసరమైన శిక్షణ, సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.పర్యావరణానికి ఇబ్బంది కలగకుండా, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పారిశ్రామిక ప్రాంతాల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందిస్తామని మంత్రి పేర్కొన్నారు. పర్యావరణహిత పరిశ్రమలను ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు జిల్లాకు వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు.గోవా షిప్‌యార్డ్ ఏర్పాటు కేవలం ఒక పరిశ్రమ రాక మాత్రమే కాదని, మచిలీపట్నంలో భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలకు నాంది అని మంత్రి పేర్కొన్నారు.

**మచిలీపట్నానికి కొత్త పారిశ్రామిక శకం.. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు**

ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. మచిలీపట్నం అభివృద్ధికి గోవా షిప్‌యార్డ్ ఏర్పాటు తొలి అడుగుగా నిలుస్తుందని, పోర్టు నిర్మాణంతో పాటు అనుబంధ పరిశ్రమలు రావడం ప్రారంభమైందని తెలిపారు. షిప్‌యార్డ్ ద్వారా ఏర్పడే ఉద్యోగాల్లో స్థానిక యువతకు అధిక ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పోర్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఆయిల్ రిఫైనరీలు, ఎడిబుల్ ఆయిల్ ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, కంటైనర్ ఆధారిత పరిశ్రమలు తదితర అనుబంధ రంగాలు అభివృద్ధి చెందే అవకాశాలున్నాయని చెప్పారు. పోర్టు నిర్మాణం వేగవంతం కావడంతో మచిలీపట్నంపై పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిందన్నారు.మచిలీపట్నం నుంచి అవనిగడ్డ వరకు పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలమైన ప్రాంతాలను వినియోగించుకునే అవకాశం ఉందని కొనకళ్ల నారాయణరావు తెలిపారు. పోర్టు, షిప్‌యార్డ్ ఆధారంగా మరిన్ని పరిశ్రమలను ఆకర్షించేలా సమష్టిగా కృషి చేస్తామని, రానున్న కాలంలో మచిలీపట్నం ప్రముఖ పారిశ్రామిక నగరంగా ఎదిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.సమావేశంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, కూటమి నాయకులు పంతం గజేంద్రరావు, పినిశెట్టి వేణు తదితర నాయకులు పాల్గొన్నారు.



# బుడమేరుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

❖ ఎలాంటి వదంతులను నమ్మవద్దు ❖ క్షేత్రస్థాయిలో అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉంది ❖ ప్రజల భద్రతకు అధికార యంత్రాంగం అప్రమత్తం ❖ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

బుడమేరుకు సంబంధించి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. బుడమేరు పరివాహక ప్రాంతంలో పరిస్థితిని క్షేత్రస్థాయిలో అధికారులు నిరం తరం పర్యవేక్షిస్తున్నారని, నీటి ప్రవాహం, నీటిమట్టం తదితర పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలి స్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు సామాజిక మాధ్యమాలు, ఇతర మార్గాల్లోని నిర్ధారణ లేని సమాచారాన్ని నమ్మవద్దని, అధికారికంగా అందించే సమాచారాన్ని మాత్ర మే పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఇరిగేషన్‌తో పాటు సమన్వయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారని, పరిస్థితుల్లో ఏవైనా మా ర్పులు చోటుచేసుకున్నట్లయితే ప్రజలకు వెంటనే సమాచారం అందించేలా యంత్రాంగం సిద్ధంగా ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. గత వరదలు తర్వాత గండ్ల పూడ్చివేత, కట్ట బలోపేతం, వెలగలేరు రెగ్యులేటర్ ఆధునీకరణ వంటి పలు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అందువల్ల ఎలాంటి ఇబ్బందీ లేదని స్పష్టం చేస్తూ ప్రజలు ఏదైనా అధికారిక సమాచారం, సహాయసహకారాలకు కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రం (9154970454)లో సంప్రదించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# డోంట్ మిస్ ఎ బీట్'తో గుండె ఆరోగ్యంపై ప్రజల్లో చైతన్యం

**29న కర్నూలులో ప్రపంచ హృదయ దినోత్సవ వేడుకలు**
**ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్**

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి:

ప్రపంచ హార్ట్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 29 వ తేదీన కర్నూలులోని ఎ-క్యాంప్‌లో ఉన్న కర్నూల్ హెల్త్ క్లబ్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారిక ప్రచార పోస్టర్‌ను గురువారం విజయవాడలోని చీఫ్ సెక్రటరీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కర్నూల్ హార్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జి. సాయి ప్రసాద్, కర్నూల్ హార్ట్ ఫౌండేషన్ కార్యదర్శి, ప్రముఖ కార్డియాలజిస్ట్, డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్, MD, DM, యూనివర్సిటీ రిజిస్ట్రార్ టి. సాయి సుధీర్ ల తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కర్నూల్ హార్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జి. సాయి ప్రసాద్ మాట్లాడుతూ... మారుతున్న ఆధునిక జీవనశైలి, పెరుగుతున్న పని ఒత్తిడి తదితర కారణాలతో గుండె సంబంధిత సమస్యలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ప్రపంచ హృదయ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ ఏడాది "డోంట్ మిస్ ఎ బీట్" (Don't Miss a Beat) అనే నినాదంతో గుండె ఆరోగ్యంపై ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. గుండె పనితీరుపై అవగాహన కలిగి ఉండటంతో పాటు, గుండెపోటుకు సంబంధించిన ముందస్తు హెచ్చరిక సంకేతాలను గుర్తించడం ఎంతో ముఖ్యమని సూచించారు.క్రమం తప్పకుండా శారీరక వ్యాయా మం చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం, వైద్యుల సూచనల మేరకు నిర్ణీత సమయాల్లో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు.

ముఖ్యంగా యువత గుండె ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఆరోగ్యకరమైన ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ప్రొటీన్లు సమపాళ్లలో తీసుకుంటూ, ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి. దీనితో పాటు రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ శారీరకంగా చురుకుగా ఉండటం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. సమతుల్య ప్లేట్‌లో కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలు, ప్రొటీన్ ఆహారాలు, మరియు కొద్దిగా ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండేలా చూసుకోవాలి.రోజుకు 8-10 కప్పుల నీరు తాగుతూ, ప్రాసెస్ చేసిన ఆహారాలను తగ్గించి, తగినంత నిద్ర మరియు శారీరక శ్రమను అలవర్చుకోవాలి.కర్నూల్ హార్ట్ ఫౌండేషన్ 2002 సెప్టెంబర్ లో కర్నూలులో స్థాపించబడింది. అప్పటి కర్నూల్ జిల్లా కలెక్టర్ జి. సాయి ప్రసాద్ వ్యవస్థాపక అధ్యక్షులుగా, వ్యవస్థాపక కార్యదర్శిగా డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ లను ఉన్నారు.

గుండె జబ్బుల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 2003 నుంచి ప్రతి ఏడాది ప్రపంచ హృదయ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.నివారణాత్మక కార్డియాలజీ, ముందస్తు గుర్తింపు, ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రజలకు అవగాహన కల్పించడం ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం.ఈ నెల 29వ తేదీ మంగళవారం సాయంత్రం 6.00 గంటలకు కర్నూలు ఎ-క్యాంప్‌లోని కర్నూల్ హెల్త్ క్లబ్‌లో ప్రపంచ హృదయ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కర్నూల్ హార్ట్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. అవగాహన కార్యక్రమంలో ప్రజలు, వైద్య ప్రముఖులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.





# కాకినాడలో గ్రీన్ అమ్మోనియా తయారీ, ఎగుమతి కేంద్రం ఏర్పాటు చేయండి

## యారా పబ్లిక్ ఎఫైర్స్ హెడ్ వైశాలి చోప్రాతో మంత్రి నారా లోకేష్ భేటీ

న్యూఢిల్లీ: ప్రముఖ క్రాప్ న్యూట్రిషన్, ఫెర్టిలైజర్స్, అమ్మోనియా తయారీ సంస్థ యారా ఇంటర్నేషనల్ ఎఎస్ఎ పబ్లిక్ ఎఫైర్స్ & కమ్యూనికేషన్స్ హెడ్ వైశాలి చోప్రాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... కాకినాడలో గ్రీన్-అమ్మోనియా మ్యానుఫ్యాక్చరింగ్, ఎక్స్ పోర్ట్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, అక్కడ ఒక ప్రత్యేక ఎరువుల మిశ్రమం, సూక్ష్మపోషకాల ప్లాంట్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించారు. ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంతో పంట-పోషణ సాంకేతికత, డిజిటల్ వ్యవసాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వైశాలి చోప్రా స్పందిస్తూ... యారా ఇండియా (గురుగ్రామ్) పంట పోషణ, వ్యవసాయ శాస్త్రం, డిజిటల్ వ్యవసాయ రంగాల్లో సేవలందిస్తోంది. 17 రాష్ట్రాలలో 1,500 అవుట్‌లెట్‌ల ద్వారా 5.5 మిలియన్ల మంది రైతులకు డిజిటల్‌గా చేరువైందని తెలిపారు. యుపిలోని బాబ్రాలా కాంప్లెక్స్ ద్వారా 1.6 మిలియన్ టన్నుల యూరియా, 0.66 మిలియన్ టన్నుల అమ్మోనియా ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పారు. బయోలాజికల్ క్రాప్ సొల్యూషన్ కోసం కైరాన్ బయోప్రైమ్‌తో భాగస్వామ్యం వహిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చిస్తామని తెలిపారు.

# అక్టోబర్ 1 మధ్యాహ్నం నుంచే ఇంటింటికీ పింఛన్ల పంపిణీ



- రూ.2,692.34 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- బ్యాంకుల సెలవులు, సమ్మె ఉన్నా పింఛనుదారులకు ఇబ్బంది కలగనివ్వం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

రాష్ట్రంలో 61.80 లక్షల మంది పింఛనుదారులకు అక్టోబర్ 1న పింఛన్లు అందజేసేందుకు ప్రభుత్వం రూ.2,692.34 కోట్ల విడుదల చేసిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విడుదల చేసే మొత్తం నిధుల్లో రూ.2,675.63 కోట్లను సంబంధిత స్వర్ణ గ్రామం / స్వర్ణ వార్డు పింఛను బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని.. రూ.16.65 కోట్లను పింఛనుదారుల బ్యాంకు ఖాతాల్లో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (DBT) ద్వారా నేరుగా జమ చేస్తారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, SNA SPARSH విధానం ద్వారా ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాల్లో నేరుగా DBT ద్వారా పింఛన్లను జమ చేసే ప్రక్రియను విజయనగరం జిల్లా గజపతినగరం మండలంలో పైలట్ ప్రాతిపదికన అమలు చేస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

ఇందుకోసం ఈ మండ లంలోని NSAP పింఛనుదారుల ఖాతాల్లో రూ.0.06 కోట్లు నేరుగా జమ కానున్నట్టు మంత్రి కొండపల్లి తెలిపారు.సెప్టెంబర్ 26వ తేదీ శనివారం బ్యాంకు సెలవు కావడం, అలాగే సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె ఉన్న నేపథ్యంలో పింఛనుదారులకు ఎలాంటి అవస్థలు కలగకుండా ప్రభుత్వం ముందస్తుగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు మంత్రి తెలిపారు. ఈ మేరకు అక్టోబర్ 1వ తేదీ ఉదయమే పింఛన్ల పంపిణీకి అవసరమైన నగదును విత్‌డ్రా చేసుకునేలా బ్యాంకులను అందుబాటులో ఉంచాలని SLBC (రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి)కి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. స్వర్ణ గ్రామం / స్వర్ణ వార్డు సిబ్బంది అక్టోబర్ 1వ తేదీ ఉదయం బ్యాంకుల నుండి నగదును విత్‌డ్రా చేసి.. అదే రోజు మధ్యాహ్నం నుంచే నేరుగా ఫించన్‌దారుల ఇళ్లవద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తారని మంత్రి కొండపల్లి స్పష్టం చేశారు. బ్యాంకు సెలవులు, సమ్మె కారణాల వల్ల పింఛన్ల పంపిణీ తేదీ, విధానంలో జరిగిన ఈ మార్పులను పింఛనుదారులందరూ గమనించి, పంపిణీ సిబ్బందికి మరియు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు.

# నూతన టెర్మినల్ పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



ప్రజాభూమి ప్రతినిధి,గన్నవరం:

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ నూతన టెర్మినల్ పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం విస్త ర ణలో భాగంగా నిర్మాణంలో ఉన్న న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ పనులను జిల్లా కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా టెర్మినల్ భవన నిర్మాణంతో పాటు వివిధ విభాగాల్లో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. నిర్ణీత లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.విమానాశ్రయ విస్తరణతో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఎదురయ్యే సమస్యలను సంబంధిత శాఖల సమన్వయంతో వెంటనే పరిష్కరించి పనులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట గన్నవరం విమానాశ్రయ జనరల్ మేనేజర్ రామాచారి, డైరెక్టర్ లక్ష్మికాంత్ రెడ్డి, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, గన్నవరం మండలం తహసీల్దార్ శివయ్య, ఇంజనీరింగ్ తదితర అధికారులు ఉన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను ప్రోత్సాహించాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

జాభూమి ప్రతినిధి, అనంతపురం



అనంతపురం జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా అన్ని శాఖల వారు ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదే శించారు. గురువారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 72వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగు మతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులు అందజేసేలా చూడాలన్నారు. జిల్లాలో పారిశ్రా మిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి పార్కులలో అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో పెట్టుబడి రాయితీ కింద 11 యూనిట్లకుగాను 77 లక్షల 77 వేల 807 రూపాయలు సబ్సిడీ మంజూరుకు, వడ్డీ రాయితీ కింద నాలుగు యూనిట్లకు 2 లక్షల 58 వేల 584 రూపాయలు మరియు విద్యుత్ శక్తి రాయితీ కింద 6 యూనిట్లకు 2 లక్షల 31 వేల 226 రూపాయల ఆమోదం తెలిపారు. ఈఓడిబి కింద వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం ఏప్రిల్ నుండి 47 దరఖాస్తులు అందగా, సింగల్ డెస్క్ విధానం ద్వారా 24 పరిశ్రమల కు అనుమతులు మంజూరు చేయగా, 1 దరఖాస్తులు తిరస్కరించగా, పెండింగ్ లో వున్న కాలుష్య నియంత్రణ మండలి మరియు ఎపిఐఐసి, గ్రౌండ్ వాటర్, అహుడా పరిధిలోని 22 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రెన్యూర్ కింద ఈనెల 29వ తేదీన నగరంలోని అలెగ్జాండర్ హోటల్ లో వర్క్ షాప్ నిర్వహించాలని, ఈ వర్క్ షాప్ లో డిఆర్డిఏ, మెప్మా, ఏపీఐఐసి, ఎల్డిఎం, డిస్టిక్ హార్టికల్చర్ ఆఫీసర్, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్, డిసిఐఎఫ్, ఏపీపీసీబీ, తదితర శాఖల అధికారులు పాల్గొనాలన్నారు. పిఎం విశ్వకర్మ పథకము కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే శిక్షణ ఇప్పించాలని జిల్లా శిక్షణ, నైపుణ్యాభివృద్ధి అధికారిని, లబ్ధిదారులకు ఆర్థిక సాయం చేయాలని ఎల్డిఎంను ఆదేశించారు. జిల్లాలోని సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఉత్పాదకతను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాంప్ కార్యక్రమములో భాగంగా నిర్వహించాల్సిన ఉద్యమ్, ఈఎసిపి, విడిపి, జెడ్ తదితర కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాస యాదవ్, ఏపీఐఏసి డిజెడ్ఎం, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ, ఇంచార్జి హార్టికల్చర్ జిల్లా అధికారి ధనుంజయ్, ఎల్డిఎం మారుతి శ్రీనివాసులు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, డీఆర్డీఏ పిడి శైలజ, మైన్స్ ఏడి ఆదినారాయణ, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, నెడ్ క్యాప్ మేనేజర్ కిరణ్, ఏపీఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ హమీద్ అన్సారి, కమర్షియల్ ట్యాక్స్ ఏసిటీవో కృష్ణారెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

ప్రజాభూమి
జనరల్ 13
శుక్రవారం 25 సెప్టెంబరు 2026

# ఆర్డీవో కార్యాలయం రామచంద్రపురంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.



ప్రస్తుత తుఫాను భారీ వర్షాల పరిస్థితుల నేపథ్యంలో రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజల భద్రతకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని,పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అత్యవసర సేవల కోసం రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో 24వ తేది నుంచి 28.వ తేది వరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్: 08857-245166 అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని వర్షాలు తగ్గే వరకు సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని కోరారు. వాగులు, కాలువలు, చెరువులు, నదులు, కాజ్‌వేలు మరియు నీటి ప్రవాహ ప్రాంతాల వద్దకు వెళ్లవద్దని ,నీటి ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించకూడదని హెచ్చరించారు.వరద నీటిలో వాహనాలతో ప్రయాణించవద్దని రహదారిపై నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలను నీటిలోకి తీసుకెళ్లడం ప్రమాదకరమని పేర్కొన్నారు పూరి గుడిసెలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్ళు లేదా ప్రమాదకరమైన నిర్మాణాల్లో నివసిస్తున్న ప్రజలు వర్షాలు తగ్గే వరకు సురక్షిస్తున్న ప్రజలు వర్షాలు తగ్గే వరకు సురక్షితమైన ప్రాంతాలకు తరలివెళ్ళాలని సూచించారు.పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు అనారోగ్యంతో ఉన్నవారిని ప్రత్యేకంగా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలు, నీటితో నిండిన విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని ,తెగిపోయిన విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని సూచించారు.భారీ గాలులు, వర్షాల సమయంలో చెట్ల కింద, పాత భవనాలు మరియు శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల వద్ద ఉండకూడదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108/112 వంటి అత్యవసర సేవలను సంప్రదించడంతో పాటు, రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కంట్రోల్ రూమ్ 08857-245166 కు సమాచారం అందించాలని పేర్కొన్నారు అధికారిక శాఖలు విడుదల చేసే సమాచారం, హెచ్చరికలను మాత్రమే విశ్వసించాలని, సోషల్ మీడియాలో వచ్చే నిర్ధారణ లేని వార్తలను నమ్మవద్దని, ప్రచారం చేయవద్దన్నారు. ఇంట్లో అత్యవసర మందులు, తాగునీరు, టార్చ్‌లైట్, మొబైల్ ఫోన్/పవర్ బ్యాంక్, అవసరమైన పత్రాలు, పిల్లలు, వృద్ధులకు అవసరమైన వస్తువులను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.భారీ వర్షాల సమయంలో అనవసర ప్రయాణాలను నివారించి, అధికారులు సూచించిన మార్గాలను మాత్రమే ఉపయోగించాలని కోరారు అధికారులు తరలింపు సూచనలు జారీ చేసినప్పుడు ప్రజలు వాటిని నిర్లక్ష్యం చేయకుండా సహకరించాలన్నారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ మున్సిపల్, ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, విద్యుత్, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులు సమన్వయంతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఆర్డీవో సరళవతి పేర్కొన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలు పాటిస్తూ, అత్యవసర సమాచారం కోసం రామచంద్రపురం కంట్రోల్ రూమ్ నంబర్ 08857-245166ను,తహశిల్దారు కార్యాలయం, రామచంద్రపురం - 9849903904 తహశిల్దారు కార్యాలయం, కే.గంగవరం - 8008803197మునిసిపల్ కమీషనర్, రామచంద్రపురం - 9849905772 వారిని సంప్రదించవలసిందిగా ఆమె డివిజన్ ప్రజలను కోరారు.

## నేడు ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 19వ విడత సామాజిక తనిఖీలో భాగంగా నిర్వహించిన తనిఖీల నివేదికను ప్రజావేదిక ద్వారా వెల్లడించనున్నట్లు ఏపీఓ రమాదేవి తెలిపారు.ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 22 వరకు మండలంలోని ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీ నివేదికను సెప్టెంబర్ 25న ఉదయం తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, వీబీజీ రామ్‌జీ సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని ఏపీఓ రమాదేవి కోరారు. సమావేశంలో సామాజిక తనిఖీ ద్వారా గుర్తించిన అంశాలు, ఉపాధి హామీ పనుల అమలుకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియజేయనున్నట్లు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పుట్టినరోజు వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

గోపాలపురం మాజీ ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తలారి వెంకట్రావు పుట్టినరోజు వేడుకలను వైకాపా నాయకులు, అభిమానులు అత్యంత ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుండి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆక్టివిటీ సెక్రెటరీ వంబోలు పోసి బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇర్లపాటి కిరణ్, బీసీ నాయకులు ఎడ్ల నాగబాబు, కొక్కిరాల కిషోర్, దూడల వీరభద్రరావు తదితర వైకాపా నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న కొవ్వాడ కాలువ

- రాకపోకలు నిలిపివేత.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- డిప్యూటీ ఎంపీడీవో, తహసీల్దార్ సూచన

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



తుఫాను ప్రభావంతో మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో కొవ్వాడ కాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాళ్లపూడి మండల డిప్యూటీ ఎంపీడీవో అమ్మిరాజు, తహసీల్దార్ లక్ష్మి లావణ్య సూచించారు.భారీగా నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో పోచవరం-రాగోలపల్లి, అన్నదేవరపేట-వెంకటాయపాలెం, అన్నదేవరపేట--వేగేశ్వరపురం మధ్య రహదారులపై రాకపోకలు నిలిచిపోయాయి. కాలువలో నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప ప్రజలు ఆయా మార్గాల్లో ప్రయాణించవద్దని అధికారులు సూచించారు. ముఖ్యంగా వాహనదారులు, గ్రామీణులు అప్రమత్తంగా ఉండాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువను దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. అలాగే గోదావరి నది ప్రవాహం ఉధృతంగా ఉన్న నేపథ్యంలో నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ లక్ష్మి లావణ్య సూచించారు. వీఆర్వోలు ఆయా గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని తెలిపారు. రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రజల అత్యవసర సహాయం కోసం తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. అవసరమైన వారు 7993636666 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఎండిఓ ఆఫీస్ సూపరింటెంట్ నిర్మల, కార్యదర్శి శ్రీనివాస్, విఆర్ఓ నాగేశ్వరావు ఆయా గ్రామాల కార్యదర్శి వీఆర్వోలు గ్రామాల్లో పర్యటిస్తున్నారు.

## మలకపల్లిలో ఘనంగా మెడ్ ప్లస్ మెడికల్ షాప్ ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా, అతి తక్కువ ధరల్లో నాణ్యమైన మందులను అందించాలనే సంకల్పంతో తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్ ప్లస్ మెడికల్ షాప్‌ను గురువారం అత్యంత ఘనంగా ప్రారంభించారు.ముఖ్య అతిథులు కుంటముక్కల కేశవ నారాయణ, మద్దిపాటి రామారావు, జొన్నకూటి పోసిరాజు, గెడ్డం సూర్య నారాయణలు జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ఈ నూతన షాప్‌ను లాంఛనంగా ప్రారంభించారు. బెలూన్లు, పూలతో అలంకరించిన ఈ షాప్ కార్పొరేట్ హాస్పిటల్ ఫార్మసీని తలపించేలా రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రముఖులు, స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

**50% నుండి 80% వరకు భారీ డిస్కౌంట్:** ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... నేరుగా ఫ్యాక్టరీ నుండే మందులను కొనుగోలు చేయడం వల్ల వివిధ రకాల బ్రాండెడ్ మందులపై 50% నుండి 80% వరకు ప్రత్యేక డిస్కౌంట్ అందిస్తున్నామని వెల్లడించారు. జలుబు, దగ్గు, జ్వరం వంటి సాధారణ రుగ్మతల నుండి షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధుల మందులు, అలాగే చిన్న పిల్లల సిరప్‌లు, టానిక్‌లు, పౌడర్లు అన్ని రకాల ఆరోగ్య ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.అత్యవసర సమయాల్లో లేదా రాత్రి వేళల్లో జ్వరం వచ్చినా, ఆరోగ్య సమస్యలు తలెత్తినా మందుల కోసం కొవ్వూరు లేదా రాజమండ్రి వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇప్పుడు మలకపల్లిలోనే మందులు అందుబాటులోకి రావడం పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో మేలు చేస్తుందన్నారు. మందులు అంటే కేవలం వ్యాపారం మాత్రమే కాదని, ప్రాణాలు నిలిపే సేవ అని కొనియాడారు.

గ్రామంలో నాణ్యమైన వైద్య సేవలు, సరసమైన ధరల్లో మందులు అందుబాటులోకి తెచ్చినందుకు మెడ్ ప్లస్ యాజమాన్యానికి మలకపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు, హర్షం వ్యక్తం చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కొత్తపేట డివిజన్‌లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు

- 26-28 తేదీల్లో గోదావరికి వరదల అవకాశం.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఆర్డీవో జీవీవీ సత్యనారాయణ.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



తీవ్ర వాయుగుండం ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు కొత్తపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయంతో పాటు డివిజన్ పరిధిలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో జీవీవీ సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో గోదావరి నదికి వరదలు వచ్చే అవకాశం ఉన్నందున, నది పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అవసరం లేని ప్రయాణాలు మానుకోవడంతో పాటు, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. భారీ వర్షాల వల్ల ఎలాంటి సమస్యలు ఎదురైనా సంబంధిత కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేసి వెంటనే సమాచారం అందించాలని ఆర్డీవో తెలిపారు. కంట్రోల్ రూమ్ నంబర్లు - రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, కొత్తపేట 08855-244299, అయినవిల్లి తహసీల్దార్ కార్యాలయం 8328177907, ఆలమూరు తహసీల్దార్ కార్యాలయం 8639507819, అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయం 9849903890, ఆత్రేయపురం తహసీల్దార్ కార్యాలయం 08855-297166, కొత్తపేట తహసీల్దార్ కార్యాలయం 9059461848, పి. గన్నవరం తహసీల్దార్ కార్యాలయం 9849903896, రావులపాలెం తహసీల్దార్ కార్యాలయం 7207128776. వరద ముప్పు ఉన్న ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అధికారులను సంప్రదించాలని ఆర్డీవో మరోసారి విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో వరద నియంత్రణ చర్యలు చేపట్టాలి.

- ఇరిగేషన్ ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్.
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.

ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి



రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో జలవనరుల శాఖ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాలు, వరద పరిస్థితులపై సమీక్షించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, కడా కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వాతావరణ శాఖ నుంచి అందే ముందస్తు సమాచారాన్ని ఎప్పటికప్పుడు తీసుకుంటూ, దానికి అనుగుణంగా వరద నియంత్రణ చర్యలు చేపట్టాలని మంత్రి నిమ్మల సూచించారు. రిజర్వాయర్లు, నదులు, వాగుల్లోకి వచ్చే నీటి ప్రవాహాలను నిరంతరం అంచనా వేస్తూ, పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మున్నేరు నదికి వచ్చే ఇన్‌ఫ్లో, బుడమేరు వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరానికి అనుగుణంగా పట్టిసీమ పంపులను ఆపరేట్ చేయాలని మంత్రి నిమ్మల సూచించారు. ఏలేరు రిజర్వాయర్ క్యాచ్‌మెంట్ ప్రాంతంలో నమోదయ్యే వర్షపాతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా పురుషోత్తపట్నం పంపులను ఆపరేట్ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. వంశధార, నాగావళి, బహుదా, మహేంద్రతనయ నదుల ప్రవాహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. ఆయా నదుల పరివాహక ప్రాంతాల్లో వరద పరిస్థితులపై ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని సూచించారు.ఇరిగేషన్ అధికారులు నిరంతరం వార్ రూమ్‌లో పరిస్థితిని పర్యవేక్షిస్తూ, అవసరమైన సూచనలు క్షేత్రస్థాయి సిబ్బందికి వెంటనే అందించాలని మంత్రి ఆదేశించారు. ఉన్నతాధికారులు సైతం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు.

## జాతీయ రహదారి పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే బండారు

భూసేకరణ, డ్రైనేజీ, సర్వీస్ రోడ్లపై అధికారులతో సమీక్ష.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశం.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

జాతీయ రహదారిపై కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధికారులను ఆదేశించారు. రహదారి నిర్మాణ పనుల పురోగతి, భూసేకరణ, డ్రైనేజీ, సర్వీస్ రోడ్లు తదితర అంశాలపై గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారులతో విస్తృతంగా చర్చించారు. సమావేశంలో జాతీయ రహదారి ప్రాజెక్టు డైరెక్టర్ బి. కృష్ణమూర్తి, కొత్తపేట ఆర్డీఓ జి.వి.వి. సత్యనారాయణతో పాటు జాతీయ రహదారి, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు. రహదారి నిర్మాణం, విస్తరణ పనుల ప్రస్తుత స్థితిగతులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకుని, భూసేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, సర్వీస్ రోడ్ల నిర్మాణం, కల్వర్టులు, జంక్షన్ల అభివృద్ధిపై అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల కారణంగా స్థానిక ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. రాకపోకలకు అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జాతీయ రహదారి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందేలా పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

## నులిపురుగుల నివారణకు 16,495 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు

జాతీయ డీ-వార్మింగ్ డే విజయవంతానికి అధికారుల సమీక్ష.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

జాతీయ డీ-వార్మింగ్ డే సందర్భంగా సెప్టెంబర్ 25న నిర్వహించనున్న నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు గోపాలపురం, ఊబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్సి) వైద్యులతో రావులపాలెం మండల ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 0 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు ఇతర గుర్తించిన కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం అనంతరం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. గోపాలపురం పీహెచ్సి పరిధిలో 3,599 మంది, ఊబలంక పీహెచ్సి పరిధిలో 12,896 మంది, మొత్తం 16,495 మంది పిల్లలను ఈ కార్యక్రమానికి గుర్తించినట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి చిన్నారికి మాత్రలు అందేలా పాఠశాలల వారీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, గోపాలపురం, ఊబలంక పీహెచ్సి వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగులు అక్రమ తొలగింపుపై నల్ల బ్యాడ్జీతో నిరసన.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం




ఆంధ్రప్రదేశ్లో భవ్య యాజమాన్యం 104 ఉద్యోగులను అక్రమంగా తొలగించడాన్ని నిరశిస్తూ రాష్ట్ర కమిటీ , సిఐటియు పిలుపు మేరకు సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగిందని ఒక ప్రకటన లో పేర్కొన్నారు.అక్టోబర్ 12 వరకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేసి అక్టోబర్ 12 తర్వాత సమ్మెకు వెళ్లడం జరుగుతోంది నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిరసనలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గంలో 104 వాహనాల దగ్గర కూడా పనిచేస్తున్న సిబ్బంది అందరూ కూడా నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరవడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉద్యోగులందరూ కూడా నల్ల బ్యాడ్జిలతో విధులకు హాజరయ్యారు.తొలగించిన సిబ్బందిని అందరిని తిరిగి విధులలోకి తీసుకోవాలని,డి. ఈ. ఓ లు అందరి కి 18500 జీతం ఇవ్వాలి. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అన్ని రకాల మందులు సమకూర్చాలి సిబ్బందిని పెంచాలి సమస్యల పరిష్కారం కాకపోతే ఉద్యమం మరింత ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది శ్రీను, చంద్రశేఖర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి

ప్రజాభూమి ప్రతినిధి–ప్రత్తిపాడు



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అభినందనలు తెలిపారు.అంగూరి లక్ష్మీ శివకుమారి పార్టీ కోసం మరిం తగా పనిచేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఉన్నత స్థాయికి చేరుకోవాలని గిరిబాబు ఆకాంక్షించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆమె కృషి చేయాలని కోరారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందనేందుకు అంగూరి లక్ష్మీ శివకుమారి నియామకం ఒక ఉదాహరణగా నిలుస్తుందని గిరిబాబు పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు ఆమెను ఆదర్శంగా తీసుకుని ప్రజల్లో మరింతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని గిరిబాబు పిలుపునిచ్చారు.

# నీట్ పీజీలో మెరిసిన గ్రామీణ ప్రతిభ

## -జాతీయ స్థాయిలో 361వ ర్యాంక్ సాధించిన ఈశ్వర్‌రెడ్డి
## -వేమారెడ్డిపల్లి యువ వైద్యుడి ఘనత



ప్రజాభూమి, హిందూపురం టౌన్ వేమారెడ్డిపల్లికి చెందిన యువ వైద్యుడు డాక్టర్ మలక ఈశ్వర్‌రెడ్డి జాతీయ స్థాయిలో సత్తాచాటారు. గురువారం విడుదలైన నీట్ పీజీ ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో 361వ ర్యాంక్ సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక వైద్య ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ర్యాంక్ సాధించడంతో వేమారెడ్డిపల్లి గ్రామంలో హర్షం వ్యక్తమైంది. మలక చిదంబరెడ్డి, సునందమ్మ దంపతుల కుమారుడైన ఈశ్వర్‌రెడ్డి వైద్య విద్యలోనూ ప్రతిభ కనబరిచి పీజీ ప్రవేశ పరీక్షలోనూ తన సత్తాను నిరూపించుకున్నారు. దేశవ్యాప్తంగా వైద్య విద్యార్థులు పోటీపడే నీట్ పీజీ పరీక్షలో 361వ ర్యాంక్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు జాతీయ స్థాయి పరీక్షలో మంచి ర్యాంక్ సాధించడం పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. నీట్ పీజీలో సాధించిన ర్యాంక్‌తో ప్రముఖ వైద్య కళాశాలలో పీజీ జనరల్ మెడిసిన్ అభ్యసించే అవకాశం ఈశ్వర్‌రెడ్డికి లభించనుంది. వైద్య రంగంలో ఉన్నత విద్యను అభ్యసించి మరింత నైపుణ్యం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఆయనకు ఈ విజయం కీలక మైలురాయిగా నిలిచింది. ఈ సందర్భంగా డాక్టర్ ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వం, కుటుంబ సభ్యుల సహకారం, నిరంతర కృషి కారణమని తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో శ్రమిస్తే పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయి వైద్యుడిగా ఎదిగి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని తెలిపారు. జాతీయ స్థాయిలో 361వ ర్యాంక్ సాధించి వేమారెడ్డిపల్లి గ్రామానికి, తన కుటుంబానికి మంచి పేరు తీసుకువచ్చిన డాక్టర్ మలక ఈశ్వర్‌రెడ్డిని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రముఖులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు. వైద్య రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

# అద్దె బకాయిలపై కొరడా

## -ప్రతినెలా అద్దె చెల్లించాలి-మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



ప్రజాభూమి, హిందూపురం టౌన్ పురపాలక సంఘానికి చెందిన వాణిజ్య భవనాలను అద్దెకు తీసుకుని బకాయిలు చెల్లించకుండా ఉంటే ఇక ఉపేక్షించేది లేదని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్పష్టం చేశారు. పురపాలక ఆదాయాన్ని పెంచడంతో పాటు బకాయిల వసూళ్లపై దృష్టి సారించిన ఆయన గురువారం ఇందిరా కాంప్లెక్స్‌లో అద్దె బకాయిల వసూళ్లపై అసిస్టెంట్ కమిషనర్ క్రాంతి కుమార్ తో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కాంప్లెక్స్‌లోని 26 వాణిజ్య భవనాలను పరిశీలించి అద్దెలు చెల్లించని అద్దెదారులతో మాట్లాడారు. ప్రతి నెలా నిర్ణీత సమయానికి అద్దెలు చెల్లించాలని, బకాయిలు పేరుకుపోయేలా చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందిరా కాంప్లెక్స్‌లోని 14వ నంబరు గదికి సంబంధించి సుమారు రూ.4 లక్షల వరకు అద్దె బకాయి ఉన్నట్లు క్రాంతికుమార్ తెలిపారు. మరికొంతమంది రెండు నెలలుగా అద్దెలు చెల్లించకుండా ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. పురపాలక సంఘానికి చెందిన వాణిజ్య భవనాలను అద్దెకు తీసుకున్న ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా అద్దెలు చెల్లించాలని సూచించారు. అద్దె రూపంలో పురపాలక సంఘానికి వచ్చే ఆదాయం పట్టణ అభివృద్ధికి వినియోగపడుతుందని, అద్దెదారులు సకాలంలో చెల్లింపులు చేస్తే పట్టణంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు దోహదపడుతుందని అన్నారు. ఇకపై ప్రతి నెలా అద్దె చెల్లింపులను పర్యవేక్షిస్తామని, బకాయిలు చెల్లించని వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి విజయభారతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు షావలి, అశోక్, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వే పేరుతో అధికారుల ఇష్టారాజ్యం..!



ప్రజాభూమి నార్పల

రీ సర్వే పేరుతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారంటూ దుగుమర్రి గ్రామానికి చెందిన రైతు సంజీవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దుగుమర్రి పొలంలో సర్వే నంబర్ 6లో తనకు ఉన్న నాలుగు ఎకరాల భూమిలో 30 సెంట్ల భూమిని తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కుదించి పాస్‌బుక్ జారీ చేశారని ఆరోపించారు. తన ఆధీనంలో ఉన్న భూమిని తనకు తెలియకుండా రికార్డుల్లో కుదించడం అన్యాయమని పేర్కొంటూ రైతు సంజీవరెడ్డి తహసీల్దార్ కార్యాలయం ఎదుట కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. తన భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, వాస్తవ విస్తీర్ణాన్ని నిర్ధారించి న్యాయం చేయాలని అధికారులను కోరారు. రీ సర్వే ప్రక్రియలో తమకు సమాచారం ఇవ్వకుండానే భూముల విస్తీర్ణంలో మార్పులు చేస్తున్నారంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూముల పెంపు, కుదింపు వంటి అంశాల్లో పారదర్శకత పాటించాలని కోరుతున్నారు. రీ సర్వే రికార్డులు, పాత భూ రికార్డులు, ప్రస్తుత పాస్‌బుక్‌లను క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను వెలికితీసి, రైతులకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు రైతు తెలిపారు.

# రహదారిపై భారీ రావిచెట్టు

## సిబ్బంది సమన్వయంతో తొలగింపు.. తప్పిన రాకపోకల ఇబ్బందులు



ప్రజా భూమి ప్రతినిధి అడ్డతీగల మండలంలోని తుంగమడుగుల గ్రామ సమీపంలో వై.రామవరం వెళ్లే ప్రధాన రహదారిపై భారీ రావిచెట్టు కూలింది. దీంతో రహదారిపై కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాల నేపథ్యంలో చెట్టు నేలకొరిగి రహదారికి అడ్డంగా పడటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సమాచారం అందుకున్న అడ్డతీగల సీఐ గజేంద్రకుమార్, ఎస్సై వినోద్, దుచ్చర్తి ఎస్సై పార్థసారథి పోలీసు సిబ్బందితో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని పరిశీలించి రహదారిపై రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. రెవెన్యూ సిబ్బంది, తుంగమడుగుల సచివాలయ సిబ్బంది, ఆర్‌అండ్‌బీ అధికారులు, సిబ్బంది కూడా సంఘటనా స్థలానికి చేరుకుని తొలగింపు చర్యల్లో పాల్గొన్నారు.భారీ వృక్షాన్ని సిబ్బంది సమన్వయంతో తొలగించి రహదారిని పూర్తిగా క్లియర్ చేశారు. అనంతరం వాహనాల రాకపోకలు యథావిధిగా కొనసాగాయి. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రహదారుల వెంట ఉన్న చెట్లు, కొమ్మలు కూలే అవకాశం ఉన్నందున వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రమాదకర పరిస్థితులు కనిపించినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# తుఫాను గాలుల మధ్య భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం

## వర్షాన్ని లెక్కచేయకుండా నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న భక్తులు



ప్రజా భూమి రాజవొమ్మంగి: ఒకవైపు తుఫాను ప్రభావంతో భారీ ఈదురుగాలులు, వర్షం కురుస్తున్నా.. మరోవైపు రాజవొమ్మంగిలో వినాయక నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం పోలీస్‌స్టేషన్ వద్ద ప్రతిష్ఠించిన వినాయక విగ్రహంతో పాటు రవీంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహాలను భక్తులు భారీ జనసందోహం మధ్య నిమజ్జనానికి తరలించారు. మేళతాళాలు, డీజేల నడుమ యువత కేరింతలు కొడుతూ, భక్తి గీతాలకు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. భారీ వర్షం కురుస్తున్నప్పటికీ పిల్లలు, యువత, పెద్దలు అనే తేడా లేకుండా భక్తులు వర్షంలోనే గణనాథుడి విగ్రహాల వెంట నడుస్తూ భక్తి భావాన్ని చాటుకున్నారు.తుఫాను ప్రభావంతో వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పటికీ భక్తుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. వర్షంలో తడుస్తూనే గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ భక్తులు నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో రాజవొమ్మంగిలో పండుగ వాతావరణం నెలకొంది. నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసుల పర్యవేక్షణలో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది.తుఫాను గాలులు, భారీ వర్షాలు ఒకవైపు.. గణనాథుడిపై భక్తుల అపారమైన విశ్వాసం మరోవైపు.. అన్నట్లుగా రాజవొమ్మంగిలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిర్వహించిన వినాయక నిమజ్జన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# యువతలో చైతన్యం కల్పించడమే లక్ష్యం

## -హెచ్ఐవిపై అవగాహనకు 26న మారథాన్ రెడ్ రన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

యువతలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడంతో పాటు అపోహలను తొలగించి ప్రజారోగ్యంపై చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా హిందూపురంలో ఈ నెల 26న రెడ్ రన్ మారథాన్ నిర్వహించనున్నట్లు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గురువారం ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని కళాశాలల్లో చదువుతున్న 17 నుంచి 25 సంవత్సరాల వయసు గల విద్యార్థులు ఈ మారథాన్‌లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. పాల్గొనదలచిన విద్యార్థులు ఈ నెల 26న శనివారం ఉదయం 5.30 గంటలకు హిందూపురంలోని ఎంజీఎం మైదానానికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ కళాశాల ప్రిన్సిపాల్ జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు. రెడ్ రన్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా రూ.10 వేలు, రూ.7 వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు డాక్టర్ అనుపమ జేమ్స్ వెల్లడించారు. అయితే విజేతలు ఈ నెల 29న రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొన్న అనంతరం నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాప్తి నివారణలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. శాస్త్రీయ అవగాహనతో అపోహలను దూరం చేసి సమాజంలో చైతన్యం పెంచేందుకు నిర్వహిస్తున్న ఈ రెడ్ రన్‌లో జిల్లాలోని కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థులను కార్యక్రమంలో పాల్గొనేలా కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు ప్రోత్సహించాలని ఆమె కోరారు.

# విద్యార్థులకు వ్యాస, చిత్రలేఖన పోటీలు




ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ--స్వచ్ఛతే మన సంపద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిం చనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున, అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికు మార్ గురువారం తెలిపారు. స్వచ్ఛతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు వ్యర్థాల నిర్వహణ, చెత్తను సంపదగా మార్చే విధానాలపై చైతన్యం కల్పించేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యాసరచన, చిత్రలేఖనం, వేస్ట్ టు వెల్త్ అనే మూడు విభాగాల్లో పోటీలు ఉంటాయని వెల్లడించారు. వ్యాసరచనలో స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను వ్యక్తీకరించాల్సి ఉంటుందని తెలిపారు. చిత్రలేఖనంలో స్వచ్ఛతకు సంబంధించిన అంశాలను చిత్రాల రూపంలో ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. వేస్ట్ టు వెల్త్ విభాగంలో వ్యర్థ పదార్థాల నుంచి ఉపయోగకరమైన వస్తువులను తయారు చేసి ప్రదర్శించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. స్వచ్ఛత పట్ల విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే అవగాహన పెంపొందించడం ద్వారా పరిశుభ్రమైన పట్టణ నిర్మాణానికి బాటలు వేయవచ్చని కమిషనర్ మల్లికార్జున, అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్ పేర్కొన్నారు.

# కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కర్మయోగి కార్యక్రమం పై అవగాహన సదస్సు

## - డి ఎం హెచ్ ఓ డాక్టర్ పి యుగంధర్






ప్రజా భూమి,కడప సిటీ : గురువారం కడప జిల్లా వై ద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. యు గంధర్ ఆధ్వర్యంలోకర్మయోగికార్యక్రమంపైనఅవగాహన సదస్సు నిర్వహించారు.ప్ర భుత్వ ఉద్యోగుల జ్ఞానం,నై పుణ్యాలు,సామర్థ్యాలు, పరిపాలనా దక్షత, ప్రజాసేవా నైపుణ్యాలను పెంపొందించ దంకర్మయోగి కార్యక్రమం ప్ర ధాన ఉద్దేశ్యమని, కర్మయో గి జిల్లా నోడల్ అధికారి ఐ గాట్ డాక్టర్ హీరేందర్ తెలి పారు.ఇగోట్ కర్మయోగి ద్వా రా ప్రభుత్వ ఉద్యోగులు త మ విధులకు సంబంధించిన వివిధ అంశాలపై నిరంతరం శిక్షణ పొందడంతో పాటు, ప్రభుత్వ కార్యక్రమాలు, పరిపాలనా విధానాలు, నాయ కత్వనైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానంపై తమ అవగాహనను పెంచుకోవచ్చని తెలిప రు.ప్రతి వైద్యాధికారి ప్రతి వారం కనీసం ఒక శిక్షణా కో ర్సును పూర్తి చేయాలని సూ చించారు.నిరంతర శిక్షణ ద్వారా వైద్యాధికారుల సా మర్థ్యాలు మరింత మెరుగు పడి,ప్రభుత్వ ఆరోగ్య కార్య క్రమాల అమలు, ప్ర జలకు అందించే సేవల నాణ్యత పె రుగుతుందని తెలిపారు. అ నంతరం రేపు 25-09-2026 వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల ని వారణ దినోత్సవం పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.యుగంధర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని 2744 అంగన్వాడి సెంటర్ల లో,2832ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,కాలేజీలలో 531354 మంది బాల, బా లికలను గుర్తించడం జరిగిన ది.1నుంచి19 సంవత్సరాల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్ర ల్లో మాత్రల లభ్యతను నిర్ధా రించి,ఆరోగ్య సిబ్బంది, ఉప ధ్యాయులు, అంగన్‌వాడీ కా ర్యకర్తల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించాలని సూచిం చారు.జాతీయ అంధత్వ ని యంత్రణ కార్యక్రమ సంయు క్త సంచాలకులు డాక్టర్ సునీల్ కుమార్ నాయక్,ప్రతి స్కూల్ నందు పిల్లలకు హ్యాండ్ వాషింగ్ గురించి, వ్యక్తి గత శుభ్రత,పరిసరాల పరి శుభ్రత గురించి తెలియజే వలెనని ఈ కార్యక్రమును వి జయవంతం చేయవలెనని వైద్యాధికారులకు తెలియజే శారు.ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రామ్ అధి కారి డాక్టర్ మహమ్మద్ తా హా, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అరె పుల్లా,డెమో భారతి,డిప్యూటీ హెచ్ ఈవో కుమారి, ఇతర కార్యక్రమ అధికారులు పా ల్గొన్నారు.

# భక్తుల భద్రతకు పకడ్బందీ చర్యలు

## -: ఈవో వి.కె. శీనా నాయక్



ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి: బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో విస్తారంగా, విజయవాడ నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తుల భద్రత, సౌకర్యాలపై దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ గురువారం ఉదయం ఆలయ అధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షం కారణంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన సహాయక, రక్షణ చర్యలపై అన్ని విభాగాల అధికారులకు ఈవో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భక్తులు నడిచి వచ్చే రోడ్డు, మెట్ల మార్గం, క్యూలైన్ల పరిసరాలలో ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఇంజినీరింగ్, పారిశుధ్య విభాగాలు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి. వర్షపు నీటితో పాటు రాళ్లు, మట్టి కొట్టుకురాకుండా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

వర్షం వల్ల క్యూలైన్లు, నడక మార్గాల్లో భక్తులు జారి పడే ప్రమాదం ఉన్నందున రబ్బరు మ్యాట్లు, కార్పెట్లు ఏర్పాటు చేయాలి. ప్రమాదకర ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని కాపలా ఉంచాలి.వర్షంలో వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులు, చంటి బిడ్డల తల్లులు ఇబ్బంది పడకుండా మహా మండపం వరకు, మళ్ళీ క్రిందకు చేరవేసేందుకు బ్యాటరీ వాహనాలను పూర్తిస్థాయిలో నడపాలి. అలాగే లిఫ్ట్ సౌకర్యాలు నిరంతరం పనిచేసేలా సాంకేతిక సిబ్బందిని అందుబాటులో ఉంచాలి. చలి వాతావరణం, వర్షాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులకు కడుపునిండా వేడివేడి ఆహార పదార్థాలను అన్నప్రసాద భవనంలో అందించాలి. తాగునీటి విభాగాల్లోనూ వేడినీటి సదుపాయం కల్పించాలి.వర్షపు నీరు తాకే అవకాశం ఉన్న వైరింగ్, విద్యుత్ స్తంభాలు, లైటింగ్ బోర్డుల వద్ద ఎలక్ట్రికల్ విభాగం ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి. ఎక్కడా విద్యుత్ ప్రమాదాలు, షార్ట్ సర్క్యూట్లు జరగకుండా నిరంతర నిఘా ఉంచాలి. ప్రథమ చికిత్స కేంద్రంలో అవసరమైన అన్ని రకాల అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి.వర్షం తీవ్రత తగ్గేవరకు అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన పాయింట్లలో అందుబాటులో ఉంటూ భక్తులకు ఎప్పటికప్పుడు సేవలందించాలని ఈవో ఆదేశించారు.ఈ అత్యవసర సమావేశంలో స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎల్. రమ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు పి. చంద్రశేఖర్, ఎన్. రమేష్ బాబు, డాక్టర్ కె. గంగాధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు రవీంద్రనాథ్ ఠాగూర్, అశోక్ కుమార్, సూర్యనారాయణ మరియు పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.

# ముున్సిపల్ పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించండి

## -డిఈఓకు విన్నవించిన ఏపిఎంటిఎఫ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం పురపాలక సంఘంలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించి పురపాలక సంఘంలోని తెలుగు, ఉర్దూ ఎదుర్కొంటున్న సబ్జెక్ట్ టీచర్ల కొరతను నివారించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీకృష్ణప్ప కు ఏపీఎంటిఎఫ్ నాయకులు విన్నవించారు. ఈ సందర్భంగా సంబంధిత నాయకులు మాట్లాడుతూ, అకాడమిక్ ఇన్స్ట్రక్టర్స్ నియామకానికి గడువు పెంచి, అర్హులైన అభ్యర్థులు లభించని పక్షాన విద్యార్హతల నిబంధనలు సడలించి ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలన్నారు. విద్యాశాఖ ఉన్నాతాదికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని డిఈఓ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎంటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దగిరి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు జనార్దన్, సుధాకర్, రమేష్, హమంత్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తుల రక్షణే ప్రథమ ప్రాధాన్యం



ప్రజాభూమి ప్రతినిధి,ఇంద్రకీలాద్రి: కోస్తా తీరంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో విజయవాడ నగరంలో కురుస్తున్న అకాల భారీ వర్షాల తీవ్రతను పురస్కరించుకుని, ఇంద్రకీలాద్రిపై భక్తుల భద్రత మరియు ముందస్తు రక్షణ చర్యలను పర్యవేక్షించేందుకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ గురువారం సాయంత్రం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి విస్తృతంగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో శీనా నాయక్ శ్రీ అమ్మవారి ప్రధాన ఆలయ ప్రాంగణం నుండి తనిఖీని ప్రారంభించి చిన్న రాజగోపురం, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం, నటరాజ స్వామి ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఘాట్ రోడ్డు మీదుగా కాలి నడకన ఓం టర్నింగ్ వద్ద కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న సున్నితమైన ప్రాంతాలను, రక్షణగా నిర్మించిన రిటైనింగ్ వాల్ పటిష్టతను మరియు ఘాట్ రోడ్డు దిగువ భాగం వరకు నడక మార్గాలను క్షుణ్ణంగా పరిశీలన చేశారు.వర్షాల కారణంగా కొండపై నుండి మట్టి, రాళ్లు లేదా కొండచరియలు జారిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలలో రిటైనింగ్ వాల్ పటిష్టతను నిరంతరం పర్యవేక్షించాలి. గతంలో కొండచరియలు జారిన ప్రాంతాలు, ఓం టర్నింగ్ వద్ద ఏర్పాటు చేసిన ఇనుప రక్షణ వలలు రక్షణ గోడల వద్ద ఇంజినీరింగ్ సిబ్బంది ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఎక్కడా రాళ్లు లేదా వర్షపు నీరు రోడ్డుపైకి రాకుండా తక్షణ సహాయక చర్యలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ఘాట్ రోడ్డులో ప్రస్తుతం జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిని సమీక్షించిన ఈవో, వర్షపు నీరు ఎక్కడా రోడ్డుపై నిల్వ ఉండకుండా వేగంగా డ్రైనేజీ ద్వారా కిందకు వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కనకదుర్గ నగర్ ప్రాంతాన్ని సందర్శించి, కొండపై నుండి వరదలా వచ్చే వర్షపు నీరు ఎక్కడా చేరకుండా ఏర్పాటు చేసిన డ్రైనేజీ అవుట్‌లెట్లను పరిశీలించారు. పారిశుధ్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పూడికతీత చర్యలు చేపట్టాలని సూచించారు.నూతనంగా నిర్మించిన అన్నదాన భవనాన్ని సందర్శించిన అనంతరం ఈవో కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మహా మండపం 6వ అంతస్తులో కొనసాగుతున్న దేవస్థాన ప్రధాన స్టోర్స్ విభాగాన్ని పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా కొత్త అన్నదాన భవనం సెల్లార్‌లోని విశాలమైన ప్రాంగణానికి తక్షణమే తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని వర్షాల వల్ల కొండపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తుల రాకపోకలకు ఆటంకం కలగకుండా ఇంజినీరింగ్, శానిటేషన్ నిరంతరం సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఈవో శీనా నాయక్ స్పష్టం చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎల్. రమ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.